# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 2, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- III నంబరు -- 1

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 12

**FRIDAY, THE 2nd MARCH, 2012**

**13 L.A. IX SESSION, VOL— III No. - 1**

**12 - Phalgun, 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(9వ సమావేశం : పదమూడవ రోజు)

శుక్రవారం, మార్చి 2, 2012

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు -వాగ్రూప సమాధానములు (అనుబంధం-1)

3. సభా కార్యక్రమము

ప్రశ్న నెం.81(5123) కొనసాగింపు

------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## శుక్రవారం, మార్చి 2వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR.SPEAKER: I am in receipt of Adjournment Motions.

The First Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others regarding the need to stop opencast mining by Singareni Collieries Company is disallowed.

The Second Adjournment Motion given notice of by Sri E. Lakshmi Narayana garu regarding the alleged diversion of SC, ST Sub Plan Funds is disallowed;

(ఈ సందర్భంలో 'ఎరువుల సబ్సిడీకి కోత' అనే న్యూస్ పేపర్ ప్లకార్డును సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు.)

May I advise you – Julakanti Rangareddy garu, your Adjournment Motion is not within the purview of this Assembly. It is within the purview of the Union Government. Hence, I have not even listed it. I also advise all the Hon'ble Members not to talk about Adjournment Motions before the Media even before they are announced in the House.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః రూ.10,000 కోట్లు కోత పెట్టారు సార్.

MR.SPEAKER: We have important Questions. All the Members are looking forward to the Questions. Let us move on to the Question Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు

### ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ లో సామాజిక ఆడిట్

ప్రశ్న నెం. 81(5123)

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డి (వనపర్తి), శ్రీ సి.హెచ్.ప్రభాకర్ (దెందులూరు), శ్రీమతి సత్యవతి రాథోడ్ (డోర్నకల్), శ్రీ కె.వెంకట ప్రసాద్ (కదిరి), శ్రీ జి.నాగేష్ (బోథ్)– గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ)	జాతీయ ఉపాధి హామీ పథకంలో సామాజిక ఆడిట్లను నిర్వహించడం కోసం ఏవైనా మార్గదర్శక సూత్రాలు ఉన్నాయా, అయితే, వాటి వివరాలు ఏమిటి?

ఆ)	ఇప్పటి వరకు నిర్వహించిన సామాజిక ఆడిట్ల సంఖ్య ఎంత? ఇంకా నిర్వహించవలసిన సంఖ్య ఎంత?

ఇ)	దుర్వినియోగమైన నిధుల జిల్లా వారిగా వివరాలు ఏమిటి?

ఈ)	ఇప్పటి వరకు తిరిగి రాబట్టిన మొత్తం దీనికి బాధ్యులైన వ్యక్తుల పై తీసుకొన్న చర్య ఏమిటి?

**గ్రామీణాభివృద్ధి, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ శాఖ మంత్రి (శ్రీ డొక్కా మాణిక్యవరప్రసాదరావు):**

అ)	ఆవునండీ. 09.03.2010 తేది గల పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి (ఆర్.డి. II) శాఖ జిఓఎంఎస్ నెం.98 లో సామాజిక ఆడిట్లను నిర్వహించడం కోసం మార్గదర్శక సూత్రాలను జారీ చేయడమైనది.

ఆ)	అన్ని గ్రామాల్లో ఆరు నెలలకొకసారి సామాజిక ఆడిట్‌లను నిర్వహించాల్సి ఉంటుంది. మూడు సార్లు అన్ని గ్రామాలకు వర్తింపజేస్తూ 3,897 సామాజిక ఆడిట్లను నిర్వహించడమైనది.

ఇ&ఈ) దుర్వినియోగమైన నిధుల జిల్లా వారీ వివరాలు, తిరిగి రాబట్టిన మొత్తం, బాధ్యులైన వ్యక్తుల పై తీసుకున్న చర్యకు సంబంధించిన వివరాలను సభా సమక్షంలో ఉంచడమైనది.

**STATEMENT OF SOCIAL AUDIT FOLLOW UP ACTION (ABSTRACT AS ON 31.01.2012)**
**IN CLAUSE (C & D) OF LAQ.NO.5123(St)**

| S.No | Name of the District | Amount covered by deviations | Amount determined as Misappropriation (Rs) | Amount dropped (Rs) | Amount under finalisation (Rs) | Amount Recovered (Rs) |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | Adilabad | 68284268 | 8285702 | 575678 | 59422888 | 6695305 |
| 2 | Anantapur | 83327425 | 21985175 | 124763 | 61217487 | 8653816 |
| 3 | Chittoor | 52595944 | 9875638 | 15799246 | 26921060 | 3357833 |
| 4 | East Godavari | 51096429 | 24414122 | 2670994 | 24011313 | 4823155 |
| 5 | Guntur | 60273369 | 39794355 | 1098108 | 19380906 | 8358411 |
| 6 | Karimnagar | 60476910 | 47041326 | 9445517 | 3990067 | 17675029 |
| 7 | Khammam | 20179425 | 12568069 | 3868227 | 3743129 | 5384580 |
| 8 | Krishna | 4106209 | 2440462 | 1622516 | 43231 | 1403839 |
| 9 | Kurnool | 58990865 | 37647519 | 490384 | 20852962 | 11994049 |
| 10 | Mahabubnagar | 158711581 | 71611579 | 11301263 | 75798739 | 25007665 |
| 11 | Medak | 48142259 | 13326783 | 20137147 | 14678329 | 5307760 |
| 12 | Nalgonda | 63077131 | 45656342 | 10507857 | 6912932 | 9816113 |
| 13 | Nellore | 23960802 | 10271309 | 1496926 | 12192567 | 3753910 |
| 14 | Nizamabad | 81804198 | 6307113 | 1146003 | 74351082 | 6163972 |
| 15 | Prakasam | 40289952 | 9369622 | 2495726 | 28424604 | 3499825 |
| 16 | Ranga Reddy | 46449580 | 4031605 | 1669559 | 40748416 | 2020650 |
| 17 | Srikakulam | 26149396 | 6162746 | 2175208 | 17811442 | 3485069 |
| 18 | Visakhapatnam | 16481374 | 14499316 | 76605 | 1905453 | 9018296 |
| 19 | Vizianagaram | 33887433 | 13709666 | 14874449 | 5303318 | 2949192 |
| 20 | Warangal | 141974768 | 47248534 | 4953609 | 89772625 | 19791389 |
| 21 | West Godavari | 9931775 | 8516199 | 551242 | 864334 | 4244776 |
| 22 | Y.S.R | 56287131 | 27421401 | 1754444 | 27111286 | 14872972 |
|  | **Total** | **1206478224** | **482184583** | **108835471** | **615458170** | **178277606** |

## Statement showing the details of action taken on the persons responsible Clause (d) of LAQ No.5123 (St)

| S.NO | CADRE | No. of Cases | Suspended | Removed | Punishment Imposed | Acquitted | Total disposed | FIR Filed | Balance |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **Fixed** | | | | | | | | | |
| 1 | Field Assistants | 14377 | 390 | 3023 | 2836 | 2320 | 8179 | 71 | 6198 |
| 2 | Technical Assistants | 4091 | 230 | 368 | 998 | 709 | 2075 | 19 | 2016 |
| 3 | Engineering Consultants | 312 | 10 | 13 | 89 | 43 | 145 | 0 | 167 |
| 4 | Computer Operators | 1774 | 29 | 73 | 473 | 315 | 861 | 5 | 913 |
| 5 | Addl. Program Officers | 413 | 18 | 26 | 68 | 95 | 189 | 6 | 224 |
| | **SUB TOTAL** | **20967** | **677** | **3503** | **4464** | **3482** | **11449** | **101** | **9518** |
| 6 | Others | 27620 | 700 | 8687 | 435 | 799 | 9921 | 61 | 17699 |
| | **TOTAL** | **48587** | **1377** | **12190** | **4899** | **4281** | **21370** | **162** | **27217** |

## Abstract of Round wise Social Audit Status as on 31st Jan'12

| Sl. No | Zone | District | No.of EGS Mandals in the District | 1st Round Social Audits | 2nd Round Social Audits | 3rd Round Social Audits | 4th Round Social Audits | 5th Round Social Audits | Total No.of Social Audits | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | | Srikakulam | 38 | 38 | 38 | 38 | 20 | 0 | 134 | |
| 2 | I | Vijayanagaram | 34 | 34 | 34 | 34 | 34 | 15 | 151 | |
| 3 | | Vishakapatnam | 39 | 39 | 39 | 39 | 12 | 0 | 129 | |
| 4 | | East Godavari | 58 | 58 | 58 | 58 | 26 | 0 | 200 | |
| 5 | II | West Godavari | 46 | 46 | 46 | 46 | 23 | 0 | 161 | |
| 6 | | Krishna | 49 | 49 | 49 | 48 | 10 | 0 | 156 | |
| 7 | | Guntur | 57 | 57 | 57 | 56 | 6 | 0 | 176 | |
| 8 | III | Prakasham | 56 | 56 | 56 | 44 | 0 | 0 | 156 | |
| 9 | | PS. Nellore | 46 | 46 | 46 | 46 | 10 | 0 | 148 | |
| 10 | | Chittoor | 65 | 65 | 65 | 65 | 65 | 4 | 264 | |
| 11 | IV | **Kadapa** | **50** | **50** | **50** | 50 | 50 | **48** | 248 | |
| 12 | | Kurnool | 53 | 53 | 53 | 53 | 45 | 0 | 204 | |
| 13 | | Ananthapur | 63 | 63 | 63 | 63 | 59 | 0 | 248 | |
| 14 | | Adilabad | 52 | 52 | 52 | 51 | 13 | 0 | 168 | |
| 15 | V | Karimnagar | 57 | 57 | 57 | 57 | 11 | 0 | 182 | |
| 16 | | Khammam | 46 | 46 | 46 | 46 | 40 | 0 | 178 | |
| 17 | | Warangal | 50 | 50 | 50 | 50 | 50 | 6 | 206 | |
| 18 | | Mahabubnagar | 64 | 64 | 62 | 58 | 7 | 0 | 191 | |
| 19 | | Medak | 45 | 45 | 45 | 43 | 24 | 0 | 157 | |
| 20 | VI | Nalgonda | 59 | 59 | 59 | 59 | 41 | 0 | 218 | |
| 21 | | *Nizamabad* | *36* | 36 | 36 | 36 | 34 | 3 | 145 | |
| 22 | | Ranga Reddy | 21 | 21 | 21 | 21 | 14 | 0 | 77 | |
| **Total** | | | **1084** | **1084** | **1082** | **1061** | **594** | **76** | **3897** | |

శ్రీ డొక్కా మాణిక్యవరప్రసాదరావు : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు సంవత్సరాల నుంచి నేటి వరకు సుమారు రూ.18,448 కోట్లను ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం ద్వారా ఖర్చు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా 5.27 కోట్ల మందికి వేజ్ ఎంప్లాయిమెంట్ కల్పించడం జరిగింది. అంటే సుమారు 2.97 కోట్ల కుటుంబాలకు పని కల్పించడం జరిగింది. తద్వారా సుమారు 5.27 కోట్ల మంది జనాభాకు వేజస్ అందడం వలన కేంద్ర ప్రభుత్వం, యుపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు ఏదైతే ఈ కార్యక్రమం ద్వారా ఆశించారో ఆ విధంగా ఈ కార్యక్రమం చాలా మందికి ఉపయోగకరంగా ఉంది. అలాగే, జిల్లాల వారీ సోషల్ ఆడిట్‌ను నిర్వహించడం ద్వారా రూ.120 కోట్లు ప్రక్కదారి పట్టాయని మా దృష్టికొచ్చింది. అందులో మిస్-అప్రాప్రియేషన్ క్రింద సుమారు రూ.48 కోట్లను గుర్తించడం జరిగింది. ఆ మొత్తంలో దాదాపు రూ.17 కోట్లను రికవరీ కూడా చేయడం జరిగింది. ఇంకా రికవరీ చేయాల్సిందిగా రూ.60 కోట్ల వరకు ఉంది. ఆ మొత్తాన్ని రికవరీ చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నాం. ఆ రికవరీకి సంబంధించి మొన్ననే ఒక క్రొత్త చట్టాన్ని కూడా తీసుకురావడం జరిగింది. ఆ చట్టం ద్వారా నేరస్తులను పట్టుకొని, శిక్షించి కోర్టుకు అప్పగించి రికవరీ చేయడం జరుగుతుందని మనవిచేస్తూ, ఆ రూ.60 కోట్లను వెనక్కు తీసుకువచ్చే విషయంలో ఈ ప్రభుత్వం చాలా నిజాయితీతో ఉందని మనవి చేస్తున్నాను. అందుకే ధైర్యంగా మొన్న క్రొత్త చట్టాన్ని తీసుకొచ్చి సభ ద్వారా ఆమోదం తీసుకున్నామని తెలియజేస్తున్నాం.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఈ చట్టాన్ని పార్లమెంటు పాస్ చేసినప్పుడు అందులో మాట్లాడే అవకాశం నాకు వచ్చింది. చట్టం పాస్ చేసినప్పుడు ఎక్స్‌పెక్టేషన్స్ చాలా హైగా ఉన్నాయి, అన్‌ఫార్చునేట్లీ క్రింద ఫీల్డ్ లెవల్లో పరిస్థితి బిన్నంగా ఉంది. I can’t blame the Present Minister. సిస్టం కొల్యాప్స్ అయిపోయింది. యాక్చువల్‌గా ఈ ఉపాధి హామీ చట్టంలో ఇచ్చినన్ని సర్క్యులర్స్‌గానీ, ఆర్డర్స్‌గానీ గైడ్‌లైన్స్ గానీ, కొన్ని వందలు వేలు ఇస్తున్నారు. ఉదయం ఒకటి, మధ్యాహ్నం ఒకటి, మరలా ఓవర్‌ల్యాపింగ్ ఉందని సాయంత్రం మరొకటి ఈ విధంగా రకరకాల ఆర్డర్స్‌తో క్రింది స్థాయిలో కన్‌ఫ్యూజన్ ఉంది. ఆ విధంగా జారీ చేసిన సర్క్యులర్లు, ఆర్డర్లను ఒకసారి టేబుల్ చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే, What is the role of NGOs? దీనిలో ఎన్‌జీఓలకు కూడా డబ్బులిస్తున్నారు. నేరుగా ఇక్కడ నుండి మంజూరు చేస్తున్నారు. ఎన్‌జీఓలకు మంజురు చేయడం వల్ల, డూప్లికేషన్, ఓవర్‌ల్యాపింగ్ ఉంటుంది, వాళ్లు సోషల్ ఆడిట్ పరిధిలో ఉండటంలేదు, అకౌంటుబులిటీ కూడా ఉండటం లేదు. వారు మండల మీటింగులకు గానీ ఏ జిల్లా మీటింగులకు గానీ రారు. నేను ఎన్‌జీఓలకు వ్యతిరేకం కాదు. అదే సమయంలో, మనకు అకౌంటుబులిటీ లేనప్పుడు, ఇంత పెద్ద మొత్తాన్ని వారి చేతుల్లో పెడుతున్నాం, where is the accountability? ప్రొసీజర్ ఏముందని అడుగుతున్నాను. అదే విధంగా, రెగ్యులర్ సోషల్ ఆడిట్ జరగాలని యాక్ట్‌లో స్పష్టంగా రాసుంది. మీరిచ్చిన డేటా ప్రకారం కొన్ని జిల్లాల్లో నాలుగో

విడత, అయిదవ విడత జీరో ఉంది. అంటే సోషల్ ఆడిట్ కూడా రెగ్యులర్‌గా జరగకుండా, ఇర్రెగులర్‌గా ఉందని, అకేషనల్‌గా, ఎప్పుడైనా ఒకసారి కంటితుడుపుగా మాత్రమే జరుగుతుందని వారిచ్చిన సమాధానం చెబుతున్నది. ఇది ఎలా ఉందంటే రూ.120 కోట్లు అవకతవకలు ఉన్నట్లు తేలింది, రూ.17 కోట్లను వసూలు చేశాము.. పంచ పాండవులు మంచం కోళ్లు నాలుగని చూపబోయి మూడు.. చివరికి ఒక్కటని తేలిందట. ఆ విధంగా, ట్రాపింగులు, పెండింగులని రకరకాలుగా చూపించి చివరికి రూ.120 కోట్లది రూ.17 కోట్లకు వచ్చింది.

ఈ సందర్భంగా నేను మంత్రి గారిని అడుగుతున్నాను. మీరు సోషల్ ఆడిట్‌కి పంపించే బృందంలో ఎవరైనా క్వాలిఫైడ్ ఉంటున్నారా? ఈ మండలం వ్యక్తిని తీసుకుపోయి ఆ మండలంలో సోషల్ ఆడిట్ చేయిస్తున్నారు, ఆ మండలానికి ఇంకో మండలం వాళ్ల ద్వారా చేయిస్తున్నారు. ఇంతకు ముందు నేను ఒక సోషల్ ఆడిట్ సెంటర్‌కి వెళ్లాను. అక్కడ ఎలా ఉందంటే, మీ దగ్గరకు వచ్చినప్పుడు మా వాళ్లు సహకరిస్తారు, మా దగ్గరకు వచ్చినప్పుడు మీ వాళ్లు సహకరించాలి. దాని తర్వాత మార్పు చేసి, లోకల్‌గా ఉండే వారిని పెట్టారు, వీళ్లందరూ ఎవరు? అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు. అక్కడ పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇలా అందరూ అవుట్ సోర్సింగు ఉద్యోగులే పని చేస్తున్నారు. ఒక్క ఎంపీడీవో మినహా ఎవరు కూడా పర్మినెంట్ ఉద్యోగులు లేరు. ఇలాంటప్పుడు మీకు రికవరీ ఏ విధంగా వస్తుంది? వీళ్ల మీద ఆర్.ఆర్ యాక్ట్ రాస్తారు. There is a lacuna. మనకు చట్టంలో చాలా స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. ఈ పథకం నుంచి ఖర్చు పెట్టి మీరు అన్ని స్థాయిల్లో కూడా ప్రభుత్వ ఉద్యోగులను తీసుకోవచ్చు. ఒక వెయ్యి కోట్ల పనులుంటే చీఫ్ ఇంజనీర్ మొదలుకొని రకరకాల ఇంజనీర్లు ఉంటారు. రూ.18000 కోట్లను ఖర్చు పెడుతూ, దీనిని మీరెవరి చేతుల్లో పెట్టారు? అవుట్‌సోర్సింగు వారి చేతుల్లో పెడుతున్నారు. అక్కడ కూడా ఫీల్డ్ అసిస్టెంట్‌ని ఉదయం తీసేస్తే, సాయంత్రానికి ఒక లీడర్ ఫోన్ చేస్తే వాళ్ల తమ్ముడ్నో అన్ననో మీరు మరలా అపాయింట్ చేస్తున్నారు. దాని వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది, సరైన ఫలితాలు రావడం లేదు. ఈ పథకం క్రొత్తదేమీ కాదు, ఇంతకు ముందు రామచంద్రయ్య గారు అప్పట్లో పార్లమెంటులో ఉన్నారు, ఎన్.ఆర్.ఇ.పీ గానీ, ఇ.ఏ.ఎస్ గానీ, ఆర్.ఎల్.ఇ.జి.పీ గానీ ఎఫ్.ఎఫ్.డబ్లు వంటి అన్ని స్కీములను కలిపి ఉపాధి హామీ చట్టం వచ్చింది, తేడా ఏమంటే, వంద రోజుల పని దినాలను కల్పించడం. కాబట్టి, ట్రాన్స్‌ఫరెన్సీ లోపించింది, యాక్ట్ ప్రకారం పీరియాడికల్‌గా జరపాల్సిన సోషల్ ఆడిట్లు జరగడం లేదు.

ఉ. 9.10

ఎన్.జి.ఓల రోల్స్‌ను క్లారిఫై చెయ్యండి. రికవరీలో ఎందుకు జాప్యం జరుగుతున్నది. మీరిచ్చిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్స్‌లో కూడా ఎంత మంది మీద చర్యలు తీసుకున్నారు. 48,587 కేసులు నమోదైతే సస్పెండ్ చేసింది 1315. దాంట్లో ఎఫ్.ఐ.ఆర్‌లు ఇచ్చినవి మాత్రం 162. మీరు ఐడెంటిఫై చేసిన కేసులు

48,587 అయితే ఎఫ్.ఐ.ఆర్ వరకు వెళ్లింది మాత్రం 162 అంటే చాలా చాలా మిస్ మ్యాచింగ్ ఉన్నది. ఇందులో కనీసం పది శాతం అమౌంట్ కూడా రికవరీ కాలేదు. ఇందులో క్యాలస్ యాటిట్యూడ్ కనిపిస్తున్నది. హ్యూజ్ అమౌంట్ ఇందులో ఇన్వాల్వ్ అయి ఉంది. పేదల కోసం ఉద్దేశించిన పథకం రకరకాలుగా దారి మళ్లిందన్నది నా అభియోగం. దీనికి సంబంధించి మంత్రి గారు సమాధానం చెప్పిన తర్వాత ఇంకేమైనా అడ్జస్ట్‌మెంట్స్ ఉంటే మళ్లీ సప్లిమెంటరీలో అడుగుతాను.

MR.SPEAKER: Yes, Venkata Veeriah Garu I want only straight questions now.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు చెప్పినట్లుగా ప్రభుత్వం ఉదయం ఒక ఆర్డరిస్తే సాయంత్రానికి ఒక ఆర్డర్ ఇస్తున్నది. కమీషనర్, రూరల్ డెవలప్‌మెంట్ గారిచ్చిన ఆర్డర్‌ను మీ ద్వారా మంత్రి గార్కి పంపుతున్నాను. సత్తుపల్లి నియోజక వర్గం ఫల్నాడు మండలం గొర్లగూడెం అనే గ్రామంలో సుమారు యాభై, అరవై లక్షల రూపాయల అవినీతి జరిగిందని చెప్పాం. దురదృష్టకరమేమిటంటే ఇదొక పునరావాస కేంద్రంగా మారిపోవడం వల్ల ఇతర డిపార్ట్‌మెంట్ల నుంచి డెప్యూటేషన్ మీద ఇక్కడికొచ్చి ఇక్కడ ఎంజాయ్ చేయడం తప్ప అవకతవకలు జరిగే విషయంలో సరైన పర్యవేక్షణ లేదు. మేం ఫోన్ చేసినా కూడా వారు లిఫ్ట్ చేసే పరిస్థితిలో లేరు. స్వయంగా ఒక ఆఫీసర్ గారు విజిలెన్స్ వారి మీటింగ్‌లో పెడితే ఫలానా పార్టీ ఎమ్మెల్యే కంప్లైంట్ పెట్టారు గాని ఆయన మంచిగానే చేశాడని ఒక అధికారి చెప్పే ధైర్యం వచ్చిందంటే ఎందుకని ఈ రకంగా జరుగుతున్నది. మా పల్నాడు మండలంలో రూరల్ డెవలప్‌మెంట్ కమీషనర్ గారి పేరు మీద తేది.24-08-2011న ఒక ఆర్డర్ ఇచ్చారు. అందులో కె.దామోదర్, టెక్నికల్ ఆసిస్టెంట్ పేరు మీద రూ.87,869/- ఉన్నందున removal from service అని ఆర్డర్‌నిచ్చారు. అదే విధంగా సి.హెచ్.సురేశ్, ఎ.పి.డిని కూడా removal from service అని ఆర్డర్‌నిచ్చారు. నారాయణమ్మ, ఎం.పి.డి.ఒ మీద కూడా యాక్షన్ తీసుకోమన్నారు. ఎం.శ్రీనివాసరావు, ఎ.ఇ, ఎన్.ఎస్.పి మీద కూడా యాక్షన్ తీసుకోమన్నారు. తేది. 27-08-2001న యాక్షన్ డ్రాప్ చేసి రికవరీ చెయ్యమన్నారు. ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందన్నది దీనిని బట్టి అర్థం చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: మీరు సంబంధిత కాపీని పంపించండి.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య: పంపిస్తున్నాను సార్. వీరి మీద మంత్రి గారు తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఇది సోనియా గాంధీ గారు పెట్టారని చెబుతున్నారు. కానీ ఆ పేద ప్రజల డబ్బును కొద్ది మంది బలవంతంగా కాంట్రాక్టుల పరంగా కాజేసే విధానం మంచిది కాదు.

స్మశాన వాటిక కూడా ఆయన ఆధీనంలో పెట్టుకున్నారు, అది ఇంతవరకు కూడా ఆ గ్రామానికి అప్పగించలేదు. ఇన్ని అభియోగాలున్న ఆయనను మంచిగానే చేశాడని ఒక అధికారి అంటే ఏం చెప్పాలి. ప్రభుత్వ డబ్బులు ఖర్చు పెట్టి ఏర్పాటు చేసిన స్మశాన వాటికను ప్రజలకివ్వకుండా ఆయన స్వంత భూమికోసం వాడుకునే ఈ సిస్టమ్ ఎందుకు జరుగుతున్నది. దీనికి సంబంధించి నేను ఆధారాలతో సహా పంపుతున్నాను గనుక మంత్రి గారు వెంటనే యాక్షన్ తీ సుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. రాములు(అచ్చంపేట)ః థ్యాంక్యూ సార్. ఈ పథకంలో జరుగుతున్న అవకతవకలను స్ట్రీమ్‌లైన్ చెయ్యాలని మంత్రి గారు ఈ మధ్యన కొంత కసరత్తు చేయడం జరిగింది. అవినీతి జరిగినచోట ఫిర్యాదులొచ్చినప్పుడు వాటి గురించి ప్రత్యేకమైన కోర్టులను స్థాపించాలి. దీనిని స్ట్రీమ్‌లైన్ చెయ్యాలనే మంత్రి గారి సంకల్పం బాగుంది. దీంట్లో జరుగుతున్న అవకతవకలను అరికట్టడంలో బాధ్యతారహితంగా ఉన్నటువంటి అధికారులకు పెత్తనాన్ని ఇచ్చారు. మండలంలో ఎం.పి.డి.ఓ ప్రాజెక్టు ఆఫీసర్. ఎం.పి.డి.ఓ కింద ఎ.పి.ఓ ఉంటాడు. ఎ.పి.ఓ కింద టెక్నికల్ అసిస్టెంట్స్ ఉంటారు. వీళ్లందరు కూడా టెంపరరీగా పని చేసే ఉద్యోగులు గనుక వీళ్లకు ఎలాంటి బాధ్యత లేదు. ఎవరినైతే ఫీల్డ్ అసిస్టెంట్స్‌గా నియమిస్తున్నారో ఆ ఫీల్డ్ అసిస్టెంట్లు ఇ.జి.ఎస్ కింద ఉపాధి హామీ పథకం కింద పనిచేసే లేబర్‌కొచ్చే జీతం కూడా వాళ్లకు రావడం లేదు. లేబర్‌కు రోజుకు రూ.200 /- ఇస్తే ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఇచ్చే జీతం నెలకు కేవలం రూ. 3000/-. కాబట్టి అతని జీతాన్ని పెంచితే ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా పద్ధతి ప్రకారం పనిచేసే అవకాశముంటుంది.

అదే విధంగా సోషల్ ఆడిట్‌లు సక్రమంగా చెయ్యడం లేదు. సోషల్ ఆడిట్ ఆరు నెలలకొకసారి కాకుండా ప్రతి మూడు నెలలకొకసారి చెయ్యాలి. నా నియోజక వర్గంలో 'డ్వామా' పి.డి గారు ఎం.పి.టిఓ గార్కి అచ్చంపేట మండలంలో రూ.3,77,329/-ల అక్రమాలు జరిగాయని, వాటిని రికవరీ చెయ్యమని 2008 సంవత్సరంలో ఆర్డర్ ఇస్తే కేవలం రూ. 90,000/- ల రికవరీ చేశారు. మిగతా డబ్బు ఇప్పటివరకూ రికవరీ చెయ్యలేదు. ఎందుకు సంబంధిత ఎం.పి.డి.ఓల మీద చర్యలు తీసుకోలేదని ఈ సందర్భంగా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః రాములు గారూ మీరు వివరాలు పంపించండి.

శ్రీ పి. రాములుః సోషల్ ఆడిట్ చెయ్యకుండా పైరవీకారులు, నాయకులు వాళ్లను బెదిస్తున్నారు. బల్మూరు మండలంలో కొన్ని అక్రమాలు జరిగాయి. దయచేసి మంత్రి గారు దీనిని ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని సరిదిద్దాల్సిన బాధ్యత ఉన్నది. పేద ప్రజలకు కేటాయించిన నిధులు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నదని మీ ద్వారా మంత్రి గార్కి తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Yes, Keshav Garu.

శ్రీ పయ్యావుల కేశవ్(ఉరవకొండ)ః అధ్యక్షా, గ్రామీణ పేద వారికి పెట్టిన ఈ పథకంలో భారత దేశంలో one of the most corrupt states జాబితా తీసుకుంటే ఆంధ్ర ప్రదేశ్ ఉన్నది. ఆల్ ఇండియా లెవల్‌లో ఒక ప్రముఖ పాత్రికేయుడు ఎస్.ఎస్.బల్లా రాసిన ఇన్‌వెస్టిగేటివ్ రిపోర్ట్, దీనిని మీ ద్వారా ప్రభుత్వానికి కూడా పంపిస్తాను. ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతి వంద రూపాయలలో రూ.31/- మాత్రమే పేదవాడికి పోతున్నది, మిగిలిన రూ.71/- నాన్ పూర్‌కు పోతున్నదనేది చాలా డీటైల్డ్ ఎక్సర్‌సైజ్. 2- జి స్కాం తర్వాత ఇదొక పేదవాడి పేరుతో జరుగుతున్న భయంకరమైన దోపిడీ అనేది ఒక ఆర్థిక శాస్త్రవేత్తగా ఉండే వ్యక్తి రాసినటువంటిది. గ్రామీణ ప్రాంతాలలో దాదాపుగా మా అనుభవాలు కూడా అదే పరిస్థితులలో ఉన్నాయి. కింది స్థాయికి వెడితేనేమో సోషల్ ఆడిట్ అంటున్నారు, సంతోషం. మరి రాష్ట్ర స్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వం చేసే తప్పులను ఎవరు ఆడిట్ చెయ్యాలి? ఈ శాసనసభ చెయ్యాలి కానీ ఈ శాసనసభకు మంత్రి గారు జవాబుదారీగా లేరు.

MR.SPEAKER; Including all of us.

శ్రీ పయ్యావుల కేశవ్ః సార్, వారికి అర్థం కావడం లేదు. ఎందుకంటే NREGP గురించి బహుశా మంత్రి గారికి తెలిసుండదు. ఇది పేదవాడి పేరుతో జరుగుతున్న భయంకరమైన దోపిడి.

MR.SPEAKER; Yes, address the Chair and complete the question.

శ్రీ పయ్యావుల కేశవ్ః 2009-10 సంవత్సరంలో రూ.1600/- కోట్లను రోడ్ వర్క్స్ కొరకు ఈ ప్రభుత్వం కేటాయించింది. వాటిలో మీరు సోషల్ ఆడిట్ చేయించారా? రూ.1600/- కోట్లకు సోషల్ ఆడిట్ చేస్తే వాటి మీద మీకొచ్చిన నివేదికలేవి? రాష్ట్రంలో దోపిడీ ఏ స్థాయిలో జరుగుతుందంటే ఆంబూడ్స్‌మెన్‌ను రెండు సంవత్సరాలు పెడతామని గత సమావేశాలలో చెప్పి వారిని వెయ్యడానికే ఆరు మాసాల నుంచి సంవత్సర కాలం సమయం తీసుకొని ఆయన సంవత్సర కాలం ఫీల్డ్‌లోకి వెళ్లగానే ఆయనిచ్చిన నివేదికల మీద యాక్షన్ తీసుకోకుండా ఆ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ఈ ప్రభుత్వం ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తారు, నీరసింపజేస్తారు, నిర్వీర్యం చేస్తారు, చివరకు రద్దు చేస్తారు. మళ్లీ ఇప్పుడు కొత్త పేరుతో మొబైల్ కోర్టులు పెడతామంటున్నారు. ఆశయాలు గొప్పగా చూపిస్తారు, పని తీరుకొచ్చే సరికి మాత్రం ఏమీ జరగకుండా చూస్తారు. ఎందుకంటే పై నుంచి కింది వరకు ఈ దోపిడీలో పూర్తిగా ఇన్‌వాల్వ్ అయినటువంటిది ఈ కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు. I have to go on record sir. If they want they can defend. But I want to go on record. ఇందులో పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీ భాగస్వామిగా ఉన్నది. మీకు లేటెస్ట్ ఎగ్జాంపుల్ చెబుతున్నాను. 1917 RD

No.2 A1 2012 dt.2.2.2012 రోజున ప్రభుత్వం ఇష్యూ చేసిన మెమోలో ఏమున్నదంటే పేద వారికి కింది స్థాయిలో పనులు గ్రామ సభల ద్వారా జరగాలి. ఈ ప్రభుత్వానికి చేతగాక ఎన్నికలు పెట్టుకోలేదు. స్పెషల్ ఆఫీసర్లతో సంపతకాలు పెట్టిస్తున్నది. గ్రామ సభలు రాష్ట్రంలో ఎక్కడైనా జరిగాయా అని మంత్రి గారిని నేరుగా ప్రశ్నిస్తున్నాను. ఈ మెమో కన్నా ముందు ఏమిచ్చారంటే కూలీలు మాత్రమే పని చెయ్యాలి, శ్రమ శక్తి సంఘాలకు వర్క్ ఇవ్వాలని చెప్పారు. కానీ అర్థరాత్రి ఇక్కడి నుంచి SMSలిచ్చి ఆపేసి తర్వాత ఈ మెమో ఇచ్చారు. ఈ మెమోలో ఏముందంటే MPDC, ZPDC ఎక్స్‌లందరికీ వర్క్స్ ఇవ్వాలని చెప్పారు. కూలీ వాళ్లు చెయ్యాల్సిన పనులను రాజకీయ నాయకులకు, రాజకీయ పార్టీ నాయకులకు ఏమవసరముంటుంది. కాబట్టి ఖచ్చితంగా కూలీలకు రావలసిన పమలను కూలీల చేతనే చేయించండి. ఈ మెమోను తక్షణమే రద్దు చేస్తారా లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

ఉ. 9.20

పనుల మంజూరు, గ్రామ సభలు జరిగాయా అని మూడు ప్రశ్నలు అడిగాం. ఒక డిబేట్ ఈ సభలో ఈ అంశం మీద జరగాల్సినటువంటి అవసరం ఉంది. ఎందుకంటే, రూ. 29,000 కోట్ల రూపాయలకు సంబంధించినది ఇది. ఒక నిమిషంలో మాట్లాడి పూర్తి చేయాల్సినటువంటి అంశం కాదిది.

MR.SPEAKER: O.K. See Keshav garu, if you have too many supplementaries, the Minister also can not answer. Yes. Dayakar Rao garu, please limit your supplementary. Only one supplementary.

(మాట్లాడే అవకాశం అందరికీ ఇవ్వాలని ప్రతిపక్షపార్టీ సభ్యుడు,శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు తన స్థానం నుంచి గౌరవ సభాపతిని కోరారు)

అందరికీ అవకాశం ఇస్తున్నాను. ఆయన ఆరవ సభ్యుడు, మాట్లాడింది. I am giving you an opportunity.

శ్రీ ఇ.దయాకర్ రావు (పాలకుర్తి): అధ్యక్షా, ఈ రోజు NREGS ఫండ్స్ గురించి మీ ద్వారా, నేను మంత్రి గారిని అడుగుతున్నాను. సార్, NREGS ఫండ్స్ విషయంలో రూ.109 కోట్లు అవకతవకలు జరిగాయని, రూ.17 కోట్లు రికవరీ అయిందని వారు చెబుతున్నారు. సోషల్ ఆడిట్ గురించి చాలా మంది మిత్రులంతా చెప్పారు. కానీ సోషల్ ఆడిట్ అంతా కూడా చాలా బోగస్. దయచేసి మీరు అర్థం చేసుకోండి. దీంట్లో చాలా కుంభకోణాలున్నాయి. మంత్రి గారు మొన్న మొన్నే బాధ్యతలు స్వీకరించారు కాబట్టి మంత్రి గారికి ఇందులో సంబంధం ఉందని నేను అంటులేను. కానీ, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ ఎం.పి.టి.సి.లు, కాంగ్రెస్ పార్టీ లీడర్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్‌ను ముందుర పెట్టుకుని మొత్తం అవినీతి మయం చేశారు. సోషల్ ఆడిట్‌లో అవి బయటపడినాయి కూడా.

తరువాత మేనేజ్ చేసి దాన్ని కప్పిపుచ్చే పని చేశారు. ఇది పేద ప్రజల సొమ్ము. ఆ పథకం గురించి మీరు గొప్పలు చెప్పుకుంటున్నారు. వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది. అవినీతి పెద్దయెత్తున జరిగింది. కాంగ్రెస్ పార్టీ లీడర్లే దీనిలో ఇన్వాల్వ్ అయి అవకతవకలు చేశారు. మీరు చర్యలు తీసుకోవాల్సివస్తే ఎవరి మీద తీసుకుంటారు? ఫీల్డ్ అసిస్టెంట్స్ మీద చర్య తీసుకుంటారు. ఫీల్డ్ అసిస్టెంట్స్ మీద చర్య తీసుకుంటే, ఇమ్మీడియట్‌గా మళ్లీ మీ ప్రభుత్వం నుండే వత్తిడి తీసుకుని వచ్చి స్టేలు తీసుకువచ్చినటువంటి సందర్భాలున్నాయి. అందుకు ఉదాహరణగా నా నియోజకవర్గంలోనే అలాంటివి 25 స్టేలు తీసుకువచ్చినటువంటి ఫీల్డ్ అసిస్టెంట్స్ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం మంచి సూచనలు ఆ పథకంలో చేసింది. ఆ కోవలో మేట్ సిస్టమ్‌ను పెట్టమన్నారు. ప్రతి పది మందికి కలిసి ఒక మేట్‌ను ఏర్పాటు చేసుకోమని చెప్పారు. అంటే ఆ పది మంది కూలీలల్లోనే ఒక ఎడ్యుకేటెడ్‌ను మేట్‌గా, ఒక మెంబర్‌ను ఎన్నుకోమన్నారు. ఆ మేట్‌కు ఒక్కో కూలీ ఒక రూపాయి చొప్పున ఆ మేట్‌కు ఇవ్వాలి. ఆయనకు కూలీ పని డబ్బుతో పాటు పది రూపాయలు అదనంగా వస్తుంది. ఆ విధంగా మేట్ సిస్టాన్ని రాష్ట్రంలో మీరు ఎక్కడ కూడా ఇంప్లిమెంట్ చేయడం లేదు. నేను గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా చెప్పాను. మేట్ సిస్టాన్ని ఇంప్లిమెంట్ చేయండి, ఆ పథకం సక్సెస్ అవుతుందని నేను చెప్పాను ఆ మేట్ సిస్టమ్ ద్వారా శిక్షణా శిబిరాల వంటివి ఎక్కడా జరపడం లేదు. మీ ఏ.పి.ఓ.లు, టెక్నికల్ అసిస్టెంట్స్‌వి అంతా కూడా టెంపర్‌వరి జాబ్‌లు. మొత్తం అందరినీ కూడా తీసివేయడం, సస్పెండ్ చేయడం ద్వారా మళ్లీ వాళ్లు కోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చుకుని, ఉద్యోగంలో కొనసాగుతున్నారు. స్టేలు తెచ్చుకున్న వాళ్ల మీద మీరు ఎందుకు చర్య తీసుకోవడం లేదు? మీ ఆఫీసర్లే అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగాయి. దయచేని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఒకటే. మేం ఇంత చేస్తున్నాం, అంత చేస్తున్నామనే గొప్పలు చెప్పుకోకుండా, పేదల సొమ్మంతా కూడా సద్వినియోగం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని మీరు గొప్పలు చెబుతారు. కానీ, దేశంలోనే మన రాష్ట్రం అవినీతిలో మాత్రమే మొదటి స్థానంలో ఉందని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. పేపర్లల్లో మీరు అభివృద్ధిని చూపించడం లేదు. మీ ఆడిట్ అంతా కూడా బోగస్. దయచేసి ఆ విషయాలను పర్యవేక్షించడానికి ప్రతి జిల్లాలో ఒక నిఘా విభాగం (Vigilance Cell) ను ఏర్పాటు చేయండి. తద్వారా అవినీతిని పకడ్బందీగా అరికట్టండి. అందులో ఒక సీనియర్ ఐ.ఏ.యస్. ఆఫీసర్‌ను జిల్లాకు ఒకరి చొప్పున నియమించే ఏర్పాటు చేయండి.

ఆ అంశంలో ఇవాళ మా సభ్యులు, పయ్యావుల కేశవ్ గారు మాట్లాడారు. ప్రభుత్వమే ఒక సర్క్యులర్‌ను ఇష్యూ చేసింది. దాని ద్వారా మీ పార్టీ కార్యకర్తలకే పనులు అప్పగించాలాండి? అందులో ఒక ప్రక్క కూలీ వాళ్లకు ఇవ్వాలనే నిబంధన క్లియర్‌గా ఉంది. దాన్ని తుంగలో తొక్కి, మీ పార్టీ కార్యకర్తలకు ఇవ్వాలని, మీ జిల్లా మంత్రులు, జిల్లాకు సంబంధించిన మీ ఎమ్మెల్యేలు ఫోర్స్ చేయడం

మూలాన మీరు ఇండైరెక్టుగా మీ పార్టీ కార్యకర్తలకు ఇవ్వడం జరుగుతోంది. అది కూలీ వాళ్లకు ఏ విధంగా పోతుంది. దయచేసి ఆలోచించండి.

అధ్యక్షా, ఇది ఒక మంచి పథకం. అందులో సందేహం లేదు. దీన్ని నేను వ్యతిరేకించడం లేదు. కానీ, అందులో జరుగుతున్న అవినీతిని మీరు బయటకు తీసుకురండి. మొన్నే మూడు రోజుల క్రిందట ఒక సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే, వరంగల్ జిల్లాలోని దేవరుప్పల మండలంలోని, మాదాపురం గ్రామంలో కూలీ పని చేస్తుండగా ఒక ఎస్టీ మహిళ, యాదమ్మ అనే అమ్మాయి మీద ఒక ఇటుక పెళ్ల పడి స్పాట్‌లోనే చనిపోవడం జరిగింది. ఆమెకు రూ. 35,000/- లు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని మీరు చెబుతున్నారు. ఏ విధంగా ఆ సొమ్ము సరిపోతుంది. ఆపద్బంధు పథకం క్రింద ఏమైనా సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలంటే, వీలుపడదని అంటున్నారు. మేం గతంలో ఆ ఆపద్బంధు పథకం క్రింద ఆ విధంగా ఎవరైన చనిపోతే, లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని చేయడం జరిగింది. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పథకాన్ని రూ. 50,000/- లకు కుదించారు. అంటే, ఎవరైనా స్పాట్‌లో ప్రమాదం జరిగి చనిపోయిన వారి విషయంలో కూడా వెంటనే సహాయం చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. దయచేసి, నేను ఒకటే ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరేది. మీరు, ఆ పథకంలో పని దినాలను సంవత్సరానికి వంద రోజుల నుంచి రెండు వందల రోజులకు పెంచారు. ఆ విషయం కేవలం పేపర్లల్లోనే ఉన్నాయి తప్ప, ప్రాపర్‌గా ఇంప్లిమెంట్ జరగడం లేదు. కాబట్టి మేట్ సిస్టాన్ని ఇంప్లిమెంట్ చేయండి. దాన్ని పకడ్బందిగా అమలుపరచండి. అవినీతిని అరికట్టండి. మీ కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులందరినీ కూడా ఆ పథకానికి దూరంగా ఉంచి, డైరెక్టుగా పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులతోగానీ, లేకపోతే, ఫీల్డ్ ఆఫీసర్స్‌తో గానీ, లేదా స్పెషల్ ఆఫీసర్లతో గానీ పనుల పర్యవేక్షణ గానీ, కూలీ డబ్బులు చెల్లించే ఏర్పాటు గానీ చేయాలని నా విజ్ఞప్తి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, NREGS పథకం క్రింద గ్రామీణ ప్రాంతాల్లో , మండలాల్లో, మూడు గ్రామాలకే ఎస్సీ,ఎస్టీ ఏరియాల్లో సిమెంట్ రోడ్డు వేయాలనే ఉద్దేశంతో రూ.1,500 కోట్లు కేటాయించారు. అదే విధంగా మరో రూ. 650 కోట్లు మండలాల్లో లింక్ రోడ్లకు, కనెక్టివిటీ రోడ్లకు గాను ఇచ్చారు. కాగ్ ఈ మధ్య చాలా స్పష్టంగా చెప్పింది. మెటీరియల్ కాంపోనెంట్ తదితర వాటిల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయి కాబట్టి పనులను టెండర్ పద్ధతిలో అప్పగించమనే విధంగా సూచనలు చేస్తే, ఆ సూచనలకు విరుద్ధంగా అర్థరాత్రి పూట, అపరాత్రి పూట జి.వో.ల మీద జి.వో.లు ఇచ్చి, విలేజ్ సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లకు పనులు అప్పగించే అధికారాన్నిచ్చారు. ఆ విధంగా ఒక్కో విలేజ్ సెక్రటరీకి మూడు, నాలుగు గ్రామాలుంటాయి. ఆ విషయంలో విలేజ్ సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు వారి ఇష్టారాజ్యంగా కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌ల ఇళ్లల్లో కూర్చొని (Rs.1,500 + 650 Crores) మొత్తం రూ. 2,150 కోట్లు పంచిపెట్టారు. ఇవాళ పది, ఇరవై లక్షల రూపాయలకు

గ్రామాల్లో ఒక్కో పనిని అమ్మేస్తున్నారు. మొన్నే మీరు ఆ విషయంలో ఒక చట్టాన్ని చేశారు. ఇవాళ ఈ ప్రభుత్వం " నేరం - శిక్ష " అనే విధంగా వ్యవహారిస్తోంది. అంటే ఒకవైపు నేరం చేయమని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కాంగ్రెస్ లీడర్లకు ఆ పథకం క్రింద పనులను పంచిపెట్టారు. మొన్న మనం సభలో చట్టం చేశాం. ఎవరైతే ఆ పథకంలో అవినీతికి పాల్పడతారో, వారిని శిక్షించడానికి గాను చట్టాన్ని చేయడం జరిగింది. అంటే ఒక వైపు నేరం చేయమంటున్నారు, మరో ప్రక్క శిక్షలను తయారు చేస్తున్నారు. అసలు నేరం చేసే అవకాశం ఎందుకు మనం ఇవ్వాలి. ఈ రూ. 1,500 కోట్లు ఎస్సీ, ఎస్టీ ఏరియాల్లో సి.సి.రోడ్లు వేసే నిమిత్తం, మరో రూ. 650 కోట్లు మండలాల్లో లింక్ రోడ్లకు గానూ నిధుల్ని ఇస్తే, అవన్నీ కూడా, ఏదైతే టెండర్ విధనంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదల సౌకర్యార్థం చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమం ఉంటే, ఆ విధంగా జరగకపోవడమనేది శోచనీయం. కాబట్టి, నామినేషన్ పద్ధతిన అప్పగించిన పనులను రద్దు చేయండి. కాగ్ సూచిన విధంగా మెటీరియల్ కాంపోనెంట్ తదితర విషయాలపై అవకతవకలు జరగకుండా చూడాలి. అన్ని విషయాలపై మంత్రి గారు స్పష్టంగా సభకు సమాధానం చెప్పాలి.

అధ్యక్షా, కృష్ణాజిల్లాలో, 16 మండలాల్లో 50,000 మందికి ఎవరైతే ఉపాధి హామీ పథకం క్రింద పనులు చేశారో, ఆ పని చేసిన దినాలకు గాను వారికి, ఆన్‌లైన్‌లో వివరాలు లేవని, సాఫ్ట్‌వేర్ ప్రాబ్లమ్ అని చెబుతూ, గత నెల రోజులుగా పేమెంట్ చేయడం లేదు. ఇవాళ కూలీలంతా కూడా రోడ్లెక్కి దర్నాలు చేసే పరిస్థితి వచ్చింది. 16 మండలాల్లో 50,000 పని దినాలకు గాను కూలీలకు రావాల్సిన డబ్బును ప్రభుత్వం చెల్లించలేదు. సర్వర్ ప్రాబులమ్ అని అక్కడి అధికారులు చెబుతున్నారు. కాబట్టి, ఆ విషయంలో కూడా మంత్రి గారు సమాధానం చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, 65 యేళ్ల స్వాతంత్ర్యంలో పేద వాళ్ల ప్రయోజనాల కోసం వచ్చినటువంటి, అత్యంత ప్రాముఖ్యత కల్గినటువంటిది ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం. ఇది ఎవరి దయాదాక్షిణ్యం వల్లనో రాలేదు. సుదీర్ఘ అనుభవాల ద్వారా, వామపక్షాలు ఆనాడు ప్రతిపాదన చేయడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఆ పథకాన్ని ఆమోదించి, అమలుపరుస్తున్నటువంటిది ఈ పథకం. మన రాష్ట్రంలో ఈ పథకానికి గాను కోటాను కోట్ల రూపాయలు మంజూరు అవుతున్న మాట వాస్తవం. కానీ, అదే స్థాయిలో అవినీతి కూడా బారీ స్థాయిలో పెరిగిపోయిందని ఈ నివేదికనే స్పష్టం చేస్తున్నది. ఇవాళ మీ తనిఖీ కమిటీలు, సోషల్ ఆడిట్‌లు గానీ, తప్పు పట్టేటివి ఎవర్ని పడుతున్నాయంటే, మేటీలను, అదే రకంగా ఫీల్డ్ వర్కర్లను, పోస్ట్‌మెన్‌లను తప్పుపడుతున్నాయి. నేనంటున్నాను, తిమింగిలాలను విడిచిపెట్టి, చిన్న చేపలను పట్టుకునేటటువంటి సామెతలాగా ఆ కమిటీలున్నాయి. కానీ, కేసులు నమోదు అయిన వాళ్ల మీద ప్రభుత్వం ఎందుకు ఛార్జ్ షీట్‌ను వేయడం లేదనే విషయాన్ని నేను ఈ సందర్భంగా ప్రభుత్వానికి చెబుతున్నాను. రికవరీ చేయడానికి ఎందుకు అంత పట్టింపు లేదనే విషయాన్ని నేను చెబుతున్నాను.

అధ్యక్షా, ఈ పథకాన్ని సక్రమంగా రాష్ట్రంలో అమలుజరపాలంటే, జిల్లా స్థాయిలో ఇంకో బాధ్యత లేకుండా, ఇన్ని కోట్ల రూపాయలతో పథకాన్ని ఇంప్లిమెంట్ చేస్తున్న సందర్భంలో, ఆ విషయంలో ఒక ఐ.ఏ.యస్.ను నియమించి ఆ పనిని పురమాయించవలసినటువంటి అవసరం ఉంది. అదే విధంగా అవినీతి, అక్రమాలకు పాల్పడినటువంటి వారిపైన చర్యలు తీసుకోవలసి ఉంది. ఇవాళ గ్రామాల్లో కనెక్టివిటీ రోడ్ల కొరకు గాను, సి.సి.రోడ్ల నిర్మాణం కోసం గానీ పెద్ద యెత్తున నిధులు మంజూరైనాయి. కానీ, స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లోకి పనుల పర్యవేక్షణకు వెళ్లకుండానే, గ్రామాల్లో గ్రామ సభలు జరపకుండానే, అక్కడుండే అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై పని తెలియనటువంటి ఏజెన్సీలకు, పనిచేయనటువంటి కాంట్రాక్టర్లకు పనులు చేసే నిమిత్తం, వారికి పనులను అప్పగించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించినటువంటి గ్రామాల్లో వాడల్లో కూడా వారి ప్రయోజనాలకు విరుద్ధంగా పనులను చేసే నిమిత్తం నియామకాలు జరిగినాయి. ప్రస్తతం ఆ గ్రామాల్లో పనులు నిలిచిపోయినాయి.

ఉ.9.30

అధ్యక్షా, గ్రామాలలో, వాడలలో కూడా ఎస్.సి, ఎస్.టి ప్రయోజనాలకు విరుద్ధంగా నియామకాలు జరిగాయి. ప్రస్తుతం పనులు నిలిచిపోయాయి. దానికి మార్గదర్శకాలను రూపొందించి వెంటనే ఇంప్లిమెంట్ చేసి, మధ్య దళారి వ్యవస్థ లేకుండా దీనిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు రెస్క్యూకి రావలసిన అవసరం ఉంది.

శ్రీ ఇ. లక్ష్మి నారాయణ (నిజామాబాదు-అర్బన్): అధ్యక్షా, సోషల్ ఆడిట్ విషయంలో ఏవైతే బయటకు వచ్చాయో, కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉంది. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పనులలో అవినీతి తారాస్థాయికి చేరింది. ఈ గణాంకాలు వేరుగా ఉన్నాయి. తేడా ఎక్కువగా ఉంది. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకానికి సంబంధించి నిజామాబాద్ జిల్లాకి గత సంవత్సరం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండగా, ఈ సంవత్సరం మరీ చిట్టచివరకి వెళ్లింది. ప్రథమ స్థానంలో ఉన్నందుకు కారణం ఏమిటి, ఈ సంవత్సరం చిట్టచివరి స్థానానికి వెళ్లడానికి కారణం ఏమిటి? ఈ విషయంలో మంత్రి గారు సమీక్షించి, గతంలో వచ్చిన స్థానాన్ని నిలబెట్టడం కోసం ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను. కనీస వేతనం రు. 120/- రావలసిన స్థితిలో, కేవలం 60-70 రూపాయలకు పరిమితమైన స్థితిని అధిగమించడం కోసం ఏ విధమైన చర్యలను చేపడుతున్నారని మంత్రి గారిని అడుగుతున్నాను. ఎండాకాలంలో తాగునీటి వసతి లేకపోతే చాలా కష్టం. టెంట్ సౌకర్యాలను కల్పిస్తామని ఇందులో సూచించడం జరిగింది. దానిని వాస్తవంగా అమలు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, ఉపాధి హామీ పథకం గురించి, ఎంతో ప్రయోజనాన్ని ఆశించి కేంద్రప్రభుత్వం తీసుకురావడం జరిగింది. దేశంలో అనేక ప్రాంతాలలో కరవుకాటకాలు వచ్చినప్పుడు పనులు దొరకక చాలా మంది పేద వాళ్లు వలసలు వెళ్తున్నారు, ఆకలి చావులకు గురవుతున్నారు. అటువంటి పరిస్థితి రాకుండా ఆకలిచావులను నివారించడానికి, వలసలను నివారించడానికి పేద వాళ్లకు, కూలీలకు పని కల్పించాలనే ఉద్దేశ్యంతో చాలా పకడ్బందీగా కేంద్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని తయారు చేసి తీసుకురావడం జరిగింది. ఈ చట్టంలో ఏ విధమైన లొసుగులు ఉన్నాయి, పేద ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందని ఆలోచించకుండా, ఆ నిధులను ఏ రకంగా ప్రభుత్వ పరంగా మనం ఖర్చు పెట్టగలుగుతామనే పద్ధతులలో ఎక్కువగా సీరియస్‌గా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తోంది. మా జిల్లాలో సోషల్ ఆడిట్ అప్పుడు స్వయంగా పాల్గొన్నాను. లక్షల రూపాయల అవినీతి బయటపడడం జరిగింది. కొన్ని ప్రాంతాలలో అసలు పనులు చేయకుండానే, కూలీలు పనులకు వెళ్లకుండానే, జాబ్ కార్డులు తీసుకున్న వాళ్లకి తెలియకుండానే, ఫలానా వాళ్లు పనులు చేసినట్లు రికార్డ్ చేసి, కోట్ల రూపాయలను కొంతమంది దళారులు, అధికారులు కలిసి తినేయడం జరిగింది. ఈ ఉపాధి హామీ పథకం ఉపాధి అవినీతి పథకంగా తయారుచేసే పరిస్థితిని తీసుకురావడం జరిగింది. కేవలం లేబర్ ప్రాణాలను నిలబెట్టడానికి, వలసలు పోకుండా ఉండడానికి తీసుకొచ్చిన పథకం. ఇది మధ్య దాళారులకు, నాయకులకు, అధికారులకు ఒక బంగారు బాతులాగ తయారయ్యింది. సోషల్ ఆడిట్‌కి సంబంధించి పకడ్బందీగా నిజాయితీ కలిగినటువంటి ఆఫీసర్లతో ఆడిట్ చేయించాలి. రెండవది, గ్రామ స్థాయిలో జరగాలి. మండల స్థాయిలో ఒకే రోజు అన్ని గ్రామాల వాళ్లను అక్కడికి పిలిచి, బహిరంగారగా, రెండు, మూడు వేల మంది మధ్యలో సోషల్ ఆడిట్ చేస్తున్నారు. ఒకొక్క గ్రామానికి వెళ్లి అందరినీ పిలిచి, ఈ పనులు మీ గ్రామాలలో జరుగుతున్నాయా లేదా, పనులు ఎట్లా జరుగుతున్నాయి, ఏమిటి అని చూస్తే చాలా విషయాలు బయటకి వస్తాయి. గ్రామ స్థాయిలో సోషల్ ఆడిట్ జరిగే విధంగా మీరు ప్రయత్నం చేస్తారా లేదా? నామినేషన్ పద్ధతిలో వర్క్స్ ఇచ్చే సిస్టమ్ ఈ చట్టానికి విరుద్ధం. ఈ చట్టం ఏ ఉద్దేశ్యంతో వచ్చిందో, ఆ ఉద్దేశ్యానికి పూర్తిగా విరుద్ధమైన పాలసీని అనుసరిస్తున్నారు. దానిని రద్దు చేయాలి. లేబర్‌కి ఉపయోగపడే పనులు కాబట్టి కూలీల ద్వారానే ఈ పనులు చేయించాలి. దీనికి ఎక్కువ నిధులు ఈ పథకం పేరుతో వస్తున్నాయి కాబట్టి ఈ నిధులను సక్రమంగా పేద వాళ్లకు ఉపయోగపడే విధంగా ఉపయోగిస్తే వారికి న్యాయం జరుగుతుంది.

అధ్యక్షా, నేను మూడు, నాలుగు ప్రశ్నలు వేస్తున్నాను. నామినేషన్ పద్ధతిని రద్దు చేయడానికి చర్యలు తీసుకుంటారా? గ్రామ స్థాయిలో సోషల్ ఆడిట్‌కి కావలసిన పద్ధతిని అవలంబిస్తారా? అవినీతి విషయంలో కేవలం పదిహేను శాతం డబ్బును మాత్రమే రకవరీ చేశారు. మిగిలినవి ఎప్పటిలోగా రికవరీ చేస్తారు, వాళ్ల మీద ఏ రకమైన చర్యలు తీసుకుంటారు? ఫీల్డ్ అసిస్టెంట్స్ విషయంలో, వారి ఆర్థిక పరిస్థితి గురించి, వారి జీతభత్యాల గురించి ఆలోచిస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ యాక్ట్ కింద వచ్చే నిధులు, మన రాష్ట్రానికి, గ్రామీణ ప్రాంతాలకు వరంగా మారింది. ఏడాదికి 7 నుంచి రూ.8000 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఫిజికల్లీ వేరియబుల్ అసెట్స్ మనకు ఉండడం లేదు. సోషల్ ఆడిట్‌లో డబ్బులు వాళ్లకు వెళ్లాయా, డబ్బు వృధా అయ్యిందా, డబ్బు దోచేస్తున్నారా అని చూస్తున్నారు. అసెట్స్ ఏమి వచ్చాయి, ఎంత ఖర్చు పెట్టాము, గ్రామ ప్రాంతాలలో ఎలాంటి వనరులు ఏర్పాడ్డాయి అనే విషయంలో సమగ్రమైన పర్యవేక్షణ లేదు. సోషల్ ఆడిట్‌లో భాగంగా, పర్యవేక్షణలో భాగంగా ఎలాంటి వనరులు గ్రామ ప్రాంతాలలో ఏర్పడ్డాయని సమీక్ష చేసి తెలియజేస్తారా? ఏడాదికి రూ.8000 కోట్లు ఖర్చు పెడుతున్నారు. నాలుగేళ్లు అయిన తరువాత, ఈ స్కీమ్ ముగిసిన తరువాత డబ్బు అంతా వృధా అయిపోతుంది. ఎమ్మిగనూరు నుండి మంత్రాలయం వెళ్లే ప్రాంతంలో, రోడ్డు పక్కన మొక్కలు వేస్తున్నారు. మొక్కలన్నీ ఎండిపోయి ఉన్నాయి. ఊరికే కాగితం మీద పని కనిపిస్తోంది. ఆ గ్రామానికి పనికి వచ్చింది లేదు. గ్రామాలకు వనరులు చేకూరకపోయినట్లయితే, ఇన్ని కోట్ల రూపాయలను, వనరులు లేనప్పుడు మనం ఉపయోగించుకుంటున్నప్పుడు దాని వల్ల ఫలితం లేకపోతే దీర్ఘకాలికంగా చాలా నష్టం చేసిన వారమవుతాము. మెట్ట ప్రాంతాలలో, దుర్భిక్షానికి గురయ్యే ప్రాంతాలలో నీటి వనరుల పరిరక్షణ కోసం, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలి. వాటర్‌షెడ్ పథకాల కోసం దీనిని వినియోగించుకోవడం ప్రధాన లక్ష్యం. నాకు అర్థం అయినంతవరకూ ఈ రాష్ట్రంలో పెద్దగా ఆ ప్రయత్నం జరగలేదు. సగం డబ్బును ఊరికే ప్రతి నియోజకవర్గానికి పందేరం చేయడం కాకుండా, రాష్ట్రంలో మూడు పంటలు పండే ప్రాంతంలో ఒకే రకంగా, పంటలు పండని ప్రాంతాలలో ఒకే రకంగా, వనరులున్న ప్రాంతాలలో ఒకే రకంగా, వ్యవసాయం బాగా ఉండి, వ్యవసాయ ఉపాధి ఉన్న ప్రాంతాలలో, ఉపాధి లేని ప్రాంతాలలో కూడా ఒకే రకంగా జరుగుతుంది. నియోజకవర్గాల వారీగా చూస్తే, ఈక్వల్‌గా కేటాయించారు. Temptation ని నేను అర్థం చేసుకోగలను. పథకం ఉద్దేశ్యం ఏమిటంటే, వెనుకబడిన ప్రాంతాలలో , పేద ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికన కొంత మంచి జరగాలని. ఉపాధి తక్కువగా ఉన్న చోట్ల వారికి ఏర్పాట్లు చేయాలని, దానిని గమనించి, ప్రత్యేకంగా వెనుకబడిన ప్రాంతాలలో, దుర్భిక్షానికి గురైన ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికన, దుర్భిక్ష నివారణ కోసం దీంట్లో సగం నిధులను కేటాయించేందుకు ముందుకు వస్తారా అని అడుగుతున్నాను. పార్టీలన్న తరువాత కార్యకర్తలను కాపాడుకోవాలని వారు చెబుతున్నారు. నేను అర్థం చేసుకోగలను. ఆ పేరుతో నామినేషన్లు ఇచ్చేస్తే ఒక మంచి పథకం పరువుపోతుంది. రాష్ట్రానికి వచ్చే ఫలితం పోతుంది. ఈ పనులకు నామినేషన్లు రద్దు చేసి, స్థానికంగా ఉండే వ్యవసాయ కార్మికులకు, ఎవరైతే పనులు కోరుతున్నారో, వారికి, వారి బృందాలకు ఇస్తే బాగుంటుంది. కావాలంటే వారిని సంఘాలుగా ఏర్పాటు చేసుకోమనండి. వారిని బృందాలుగా రిజిస్టర్ చేసుకోమనండి. వారికి ఇచ్చే ఏర్పాట్లు చేస్తారా? వారిని శ్రమ శక్తి సంఘాలు అంటారు. నాల్గవది, ఇంత పెద్ద పథకం గురించి చర్చ జరుగుతుంది. ఎలాగో మీరు స్టాండింగ్ కమిటీల గురించి

ఆలోచిస్తున్నారు. బహుశ : దీనితో ప్రారంభించినట్లయితే , విస్తృత ప్రాతిపదిక మీద, సభలో అన్ని పక్షాల నుండి సభ్యత్వం తీసుకోవాలి. ప్రతి నియోజకవర్గంలో పట్టణాలు, నగరాలను మినహాయిస్తే, అందరికీ దీంట్లో ఎంతో కొంత బాధ్యత ఉంది కాబట్టి, ఆశక్తి ఉంది కాబట్టి దీంతో శాశ్వత ప్రాతిపదికన ఒక సంఘాన్ని ప్రారంభిస్తే బాగుంటుంది. దయచేసి మీరు కూడా ఆలోచించండని కోరుతున్నాను.

ఉ.9.40

శ్రీ డి.మాణిక్యవరప్రసాద రావు : అధ్యక్షా, చాలా మంది సభ్యులు వారి వారికోణంలో ప్రశ్నించడం జరిగింది. కొన్ని మంచి సూచనలు ఉన్నాయి, కొన్ని అపవాదులు ఉన్నాయి. ఎన్.జి.ఓ.లకు పనులు ఇస్తున్నట్లు చంద్రశేఖరరెడ్డి గారు మాట్లాడారు. నాకు తెలిసి ఎన్.జి.ఓ.లకు పనులు ఇచ్చింది లేదు. మేము ఎక్కడా పనులు అప్పగించడం లేదు. మా పని విధానాన్ని మెరుగుపరచుకోడానికి మాత్రమే వారి సేవలను వినియోగించు కొంటున్నాము. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎక్కువైనందువల్ల పర్యవేక్షణలో సమస్యలు ఉన్నాయని చెప్పారు. ఈ విషయమై కూడా మేము తీవ్రంగా ఆలోచిస్తాం. మీరన్న మాట వాస్తవం. మండల స్థాయిలో ఒక ఎమ్.ఆర్.డి.ఓ.ల వ్యవస్థను నియమిస్తే ఎట్లా ఉంటుందా అని ఒక ఫైల్ నడుస్తోంది. ప్రత్యేకంగా ఎన్.ఆర్.జి.ఎస్. పథకానికి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఉపయోగించే పథకాలకు అలాంటి పర్మనెంట్ ఉద్యోగుల సెటప్ ఒకటి ఉంటే, దాని పర్యవేక్షణ బాధ్యతలు బాగుంటుందనే ఒక విధానాన్ని కూడా మేము ఆలోచిస్తున్నామని సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ పథకం యొక్క ఉద్దేశ్యం పేద వారికి పని కల్పించడం. పని కల్పించినప్పుడు వారికి వేతనాలు రావాలి. ఆ విధానంలో కొన్ని అసెట్స్ క్రియేట్ అవుతాయి. 60% లేబర్, 40% మెటీరియల్ కాంపోనెంట్ అనేది దీంట్లో ప్రాధమిక సూత్రం. వేజస్ ఎంతగా వెళితే దాని వల్ల మెటీరియల్ కాంపోనెంట్ అంత వస్తుంది. మన వారు వేజస్ గురించి ఆలోచిస్తున్నారా? లేక మెటీరియల్ గురించి ఆలోచిస్తున్నారా? అనేది ఒక ఆలోచన. ఈ ఆరు సంవత్సరాల్లో వేజస్ క్రింద రూ.13000 కోట్లు 1.20 కోట్ల జాబ్‌కార్డ్స్ హోల్డర్స్‌కి పంపిణీ చేయడం జరిగింది. సుమారు రూ.3000 కోట్లతో మెటీరియల్ కాంపోనెంట్ క్రింద రోడ్లు, ఇతర నిర్మాణాలు చేయడం జరిగింది. కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, డ్యూరబుల్ ఎసెట్స్ క్రియేట్ కావడం లేదని అంటున్నారు. దానికి గాను ప్రయత్నం చేస్తున్నాం. ఇంకా చేయాల్సి ఉంది. ఈ ఎన్.ఆర్.ఇ.జిఎస్. ద్వారా ఏమీ జరగడం లేదన్న అపవాదు మంచిది కాదు. ఏదో పేపర్‌లో వచ్చిందని, అందరూ కలిసి అదే మాట్లడుతూ ఉంటే, మనం పేద వారికి న్యాయం చేసిన వారమౌతామా? లేక ఆ స్కీమ్‌కి న్యాయం చేసిన వారమౌతామా? లేకపోతే ఇంప్రూవ్ చేయడానికి మనం సలహాలు ఇస్తున్నామా అర్థం చేసుకోవాలి. డ్యూరబుల్ అసెట్స్ ఇంకా ఇంప్రూవ్ చేయాలని అనుకొంటున్నాం. ఎస్.సి. ఎస్.టి. కాలనీలు ఇంకా అశుభ్రంగా ఉన్నాయి. ఆ కాలనీల నిర్మాణాన్ని చేపట్టాం. అదే విధంగా అనేక కార్యక్రమాలను ఈ ఆరు సంవత్సరాల్లో చేశాం. సుమారు 18000 ఎమ్.ఐ. ట్యాంకులను నిర్మాణం చేశాం.

తద్వారా ఈ రోజు ఆహార అభివృద్ధి జరిగిందని అంటున్నారు. ఈ రోజు అనేకమైన చెరువుల్లో నీరు ఉంటోంది. ఈ రోజు ఆహారాభివృద్ధి చాలా వరకు ఇంప్రూవ్ అయిందని ముఖ్యమంత్రి గారు, వ్యవసాయ శాఖ మంత్రి చెపుతున్నారు. ఆహారాభివృద్ధి పెరిగింది. ఇది పెరగడంలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పాత్ర ఎంతైనా ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. పేద వారికి సంబంధించి, ల్యాండ్ డెవలప్‌మెంట్ కార్యక్రమం సుమారు తొమ్మిది లక్షలు చేశాం. ఎర్త్‌రన్ బండింగ్ దాదాపు 15 లక్షల ఎకరాలు చేశాం. ఫీడర్ ఛానల్స్ దాదాపు 136 లక్షల కి.మీలు చేశాం. హార్టీకల్చర్ 5.2 లక్షల ఎకరాలు చేశాం. మినీ పెర్కొలేషన్ ట్యాంకులు, పెర్కొలేషన్ ట్యాంకులు, ఫారమ్ పాండ్స్, బండింగ్స్, రోడ్లు, రెస్టొరేషన్ ఆఫ్ డీపెనింగ్ వెల్స్, డీ సిల్టింగ్ ఆఫ్ కెనాల్స్ ఇవన్నీ చేశాం. ఇంకా చేయాలి, ఇంకా చేస్తే బాగుంటుందనే సూచనతో నేను అంగీకరిస్తున్నాను. ఆ సూచనలను తప్పక తీసుకోవడం జరుగుతుంది. వెంకట వీరయ్య గారు మాట్లాడుతూ, తలారి గ్రామంలో జరిగిన అవకతవకల గురించి మా దృష్టికి తెచ్చారు. దీని విషయంలో మా శాఖ వారు ఎంక్వైరీ చేయడం జరిగింది. కొంత మందిని తొలగించారు. సభ్యులు పేపర్స్ పంపించారు, ఇంకా ఎమైనా ఉంటే, వీరయ్య గారు ఇచ్చిన కంప్లైంట్‌ని సీరియస్‌గా తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రాములుగారు, మరికొంత మంది సభ్యులు మాట్లాడుతూ, ఫీల్డ్ అసిస్టెంట్స్ రిక్రూట్‌మెంట్ విషయంలోనూ, జీతాలుపెంచే విషయం చెప్పారు. ఆ విషయంలో నెగోసియేషన్స్ జరుగుతున్నాయి. సుమారు 21 వేల గ్రామ పంచాయితీల్లో ఈ పనులు జరుగుతున్నాయి. 1.20 కోట్ల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నప్పుడు పని విధానాన్ని యింప్రూవ్ చేయడం కోసం, ఫీల్డ్ అసిస్టెంట్స్‌తో మాకు చాలా అవసరం ఉంది. వారి విషయంలో మేము ఆలోచిస్తున్నాం. ఆ కార్యక్రమం జరుగుతోందని తెలియజేస్తున్నాం. సోషల్ ఆడిట్ ద్వారా రికవరీల గురించి కూడా కొంత మంది సభ్యులు చెప్పారు. రికవరీలు జరుగుతున్నాయి. ఇంకా ఇంప్రూవ్ చేయడానికి కొత్త చట్టాన్ని తీసుకు వచ్చాము. దానిని కూడా చేస్తాము.

కేశవ్ గారు మాట్లాడుతూ, భల్లా గారి వ్యాసాన్ని కోట్ చేశారు. ఆయన ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పథకంలో దోపిడీ జరుగుతోందని ఒక వ్యాసం వ్రాశారు. ఈ దేశంలో రెండు వాదనలు ఉన్నాయి. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పథకం ఉండాలని సోనియా గాంధీ గారి నాయకత్వంలో ఒక ఆలోచన ఉంది. సి.పి.ఐ. మల్లేష్ గారు కూడా చెప్పారు. వారి పాత్ర కూడా ఉంది. రెండవది, దీన్ని వ్యతిరేకించే మరో వర్గం ఉంది. వీరేమంటారంటే 'పేదల కండ బలం పడిపోతోంది, పేదలు దీన్ని దుర్వినియోగం చేస్తున్నారు. పేదలకు ఒళ్లు బలిసిపోయింది. పేదలు మాట వినడం లేదు' అనే ఒక వాదన ఉంది.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ భల్లా వ్యాసంలో ఏ ఆలోచనలు ఉన్నాయో నేను తెలియజేస్తాను. భల్లా లాంటి కొంత మంది వ్యక్తులు – యు.పి.ఏ ప్రభుత్వంలో, శ్రీమతి సోనియాగాంధీ, కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో పేద వారికి జరుగుతున్న మంచి పనులను వ్యతిరేకించే ఒక వర్గం ఉంది. వారు ఈ కార్యక్రమాన్ని నీరుగార్చడం కోసం, ఈ కార్యక్రమం వద్దు, ఈ కార్యక్రమంలో అవకతవకలు జరుగుతున్నాయి, ఈ కార్యక్రమం ద్వారా పేద వారు బాగుపడిపోతున్నారు, అని వ్యతిరేకించే వర్గం ఒకటి ఉంది. కేశవ్ గారికి ఆ తేడా తెలుసో, తెలియదో ఆ విషయం నాకు తెలియదు. కానీ, వారు అనవసరంగా ఈ భల్లా లాంటి వారిని కోట్ చేస్తున్నారు. భల్లా లాంటి వ్యక్తులు పేద వర్గాల వారికి వ్యతిరేకం. వీరి గురించి ఒక ఆలోచన చేయమని కోరుతున్నాను.

దయాకరరావు గారు మేట్ సిస్టమ్‌ని ఇంప్రూవ్ చేయమని చెప్పారు. దాన్ని చాలా వరకు ఇంప్రూవ్ చేస్తున్నాం. అది మంచి సిస్టమ్. ఇంతకు ముందు కేశవ్ గారు మాట్లాడుతూ, చాలా విషయాల్లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉందని చెప్పారు. నేను చెపుతున్నాను 'సుప్రీం కోర్టు దగ్గర నుండి, యుపిఎ ఛైర్ పర్సన్ దగ్గర నుండి, నేషనల్ అడ్వైజరీ కమిటీ దగ్గర నుండి, అన్ని రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్‌ని ఆదర్శంగా తీసుకొంటున్నారు' ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ఈ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పథకమే ఈ దేశానికి ఆదర్శమని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కూడా తెలియజేశారని చెపుతున్నాను.

ఉ.9.50

ఇంకా ఆయన మాట్లాడుతూ బిల్లుల చెల్లింపు ఆలస్యమయ్యిందన్నారు. ఆ విషయాన్ని కూడా పరిశీలిస్తాం. తప్పకుండా ఈ రోజే మాట్లాడుతాం. బిల్లుల చెల్లింపులో ఆలస్యమైతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆల్‌రెడీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి వున్నాం. వాళ్ళ జీతాల నుండి రికవరీ చేసుకోవాలని కూడా చెప్పివున్నాం. దాని విషయమై ఉమామహేశ్వర రావు గారు చెప్పినటువంటి విషయాలపై వెంటనే చర్యలు తీసుకుంటాం. లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఇంతకుముందు ఉపాధి కల్పనలో మొదటి స్థానంలో వుంది, ఇప్పుడు లేదని చెబుతున్నారు. బహుశా నిజామాబాద్ జిల్లాలో ఈ సంవత్సరం కొంచెం వర్షాలు వచ్చి, పంటలు పండి వుంటాయి. అది డిమాండ్ బేస్డ్. డిమాండ్‌గా లేబర్ వచ్చి మాకు పని కావాలంటే పని కల్పిస్తాం. నిజామాబాద్ జిల్లాకు సంబంధించి మాకున్న అనాలిసిస్ ప్రకారం, స్టాటిస్టిక్స్ ప్రకారం కొంచెం వర్షాలు వచ్చాయి. పంటలు బాగున్నాయి. కొద్దిగా లేబర్‌కు డిమాండు తగ్గి వుండొచ్చు. దాన్ని కూడా వెరిఫై చేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, జూలకంటి రంగారెడ్డి గారు మాట్లాడుతూ అవినీతి గురించి చాలా విషయాలు చెప్పారు. దాని గురించి చాలా చర్యలు తీసుకుంటున్నాం. క్వాలిటీ కంట్రోల్ గురించి చర్యలు తీసుకుంటున్నాం. గ్రామ సభల ద్వారానే పనులు జరుగుతున్నాయి. మీకు ఎక్కడైనా అనుమానాలుంటే సంబంధిత కలెక్టర్లకు,

మాక్కూడా కంప్లెయింట్‌లు ఇవ్వండి. మేం కూడా వెరిఫై చేస్తాం. తద్వారా ఈ సభకు తెలియజేసేదేమంటే ఈ కార్యక్రమం పేద వర్గాలకు పని కల్పించే కార్యక్రమం. గతంలో జరిగిన పనులకు విరుద్ధంగా.. గతంలో మీకందరికీ తెలుసు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం అనేక పనులు జరిగాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకం, లేకపోతే పనికి ఆహార పథకం వంటి అనేక పనులు జరిగాయి. ఆ విషయాలను గురించి నేను ప్రస్తావించను. ఎందుకంటే ఆ పనులన్నింటికీ మించిన ఇంప్రూవ్‌మెంట్ ఇది. గతంలో జరిగిన అవకతవకలు మీకందరికీ తెలుసు. ఎక్కడెక్కడ ఏం జరిగిందో, కోర్టులు ఏం కామెంట్ చేశాయో సభలో మనకందరికీ తెలుసు. మీ ద్వారా తెలియజేసేదేమంటే పనికి ఆహార పథకం లాగా దుర్వినియోగం కాకుండా ఈ కార్యక్రమాన్ని మరింత శక్తివంతంగా ముందుకు తీసుకువెళ్లాలి. ఈ కార్యక్రమం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వంటి చిన్న  చిన్న వర్గాలకి ఉపయోగం జరగాలి. చిన్న చిన్న రైతులకు ఉపయోగం జరగాలి.

అలాగే, జయప్రకాశ్ నారాయణ్ గారు మాట్లాడుతూ మెట్ట ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోమన్నారు. తప్పకుండా చర్యలు తీసుకుంటాం. అనంతపురం జిల్లా వెళ్లండి, మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్లండి. అక్కడ చాలా కార్యక్రమాలు చేస్తున్నాం. ఇంకా చేయాలని ఆలోచిస్తున్నాం. ఇంకా ట్యాంకుల గురించి ఆలోచన చేస్తున్నాం. ఎం.ఐ. ట్యాంకుల కోసం ప్రత్యేక కార్యక్రమం తీసుకున్నాం. తమరి ద్వారా తెలియజేసేదేమంటే ఈ కార్యక్రమాన్ని చాలా శక్తివంతంగా ....

(తెలుగుదేశం సభ్యులు శ్రీ ఎం. లింగారెడ్డి గారిచే సభకు అంతరాయం)

MR.SPEAKER: Let him complete. Please sit down. అదేంటండీ? లింగారెడ్డి గారూ.... సిట్ డౌన్ ....

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావుః లింగారెడ్డి గారూ... వినండి.

MR.SPEAKER: Please sit down.  First, listen and let the Minister complete his speech.. Please sit down.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావుః అధ్యక్షా, జయప్రకాశ్ నారాయణ్ గారు మాట్లాడుతూ మెట్ట ప్రాంతాలపట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించమన్నారు. దాని విషయమై మేము ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటికే అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో దానికి సంబంధించి అనేకమైన కార్యక్రమాలు చేశాం. అనంతపురం జిల్లాకు నేను వెళ్లాను. చాలా ఇంప్రూవ్ మెంట్ వుంది. ఇంకా చేయాల్సిన అవసరముంది. మీ సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుంటాం. మొన్న కూడా కేంద్ర ప్రభుత్వం మాకు ఆదేశాలిచ్చింది. వెనుకబడిన మెట్ట వ్యవసాయాన్ని ఎలా అభివృద్ధి చేయాలో

సూచనలిచ్చారు. ఆ కార్యక్రమాన్ని కూడా అమలుపరుస్తాం. తమరి ద్వారా తెలియజేసేదేమంటే ఈ కార్యక్రమం పేద వర్గాలకు సంబంధించినది. దీన్ని ఇంకా బెటర్‌గా ఎలా ఇంప్లిమెంట్ చేయాలో మీరు సలహాలివ్వండి. మీ సూచనలు కూడా మేం పరిగణనలోకి తీసుకుంటాము. ఈ కార్యక్రమం ద్వారా ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో రోడ్లు వేస్తున్నాము, సిసి రోడ్లు వేస్తున్నాము. ఆ కార్యక్రమం కూడా దేశంలో మొట్ట మొదటిసారిగా కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వమే తీసుకుంది. కిరణ్ కుమార్ రెడ్డి గారు ఎస్సీ, ఎస్టీల పక్షపాతి అని నిరూపించుకున్నందుకు తమరి ద్వారా వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభంతా కూడా వారికి ధన్యవాదాలు తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ కార్యక్రమాల్లో అవినీతి అనేది మేం ఎలాంటి పరిస్థితుల్లో సహించము. మేం ఒప్పుకోం. మాకు గాని, కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వానికి గాని కమిట్‌మెంట్ వుండబట్టే రెండు రోజుల క్రితం కొత్త చట్టం తీసుకుని వచ్చాము. ఆ చట్టం ద్వారా స్పెషల్ మొబైల్ కోర్టులు పెడుతున్నాము. ఆ చట్టం ద్వారా అవినీతిపరులను శిక్షిస్తున్నాము. అవినీతికి వ్యతిరేకంగా మా ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా పనిచేయడానికి సిద్ధంగా వుంది. చాలా శక్తివంతంగా పనిచేస్తోంది. మీరు సూచనలివ్వండి. ఈ కార్యక్రమం 1.20 కోట్ల మంది ప్రజల కోసం, 21,000 గ్రామ పంచాయతీల్లో జరిగే కార్యక్రమం, పేద వర్గాల కోసం పనిచేసే కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉపయోగించుకుని మన రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి చేసుకుందాం. పేదరికాన్ని ఏవిధంగా నిర్మూలిద్దామనే దాని మీద మీ సలహాలు, సూచనలు ఇవ్వండి. వాటిని కూడా తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని తమరి ద్వారా తెలియజేస్తూ మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(తెలుగు దేశం సభ్యులచే అంతరాయం)

MR.SPEAKER: Yes, we will leave it at that.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః సార్, నేను మంత్రి గారికి ఒక సూచన చేస్తున్నాను. పేదలకు ఏదైనా ఒక పథకం వస్తే, ఎవ్వరూ వ్యతిరేకించరు. మంత్రి గారూ, ఆవేశం వద్దండీ. పేదల మీద అపహాస్యంగా మాట్లాడే విధానాన్ని కూడా నేను వ్యతిరేకిస్తున్నాను. మీరు అట్లా ఆవేశపడొద్దండీ. అదే సందర్భంలో...

(అంతరాయం)

సార్, రాష్ట్ర పతి గారు చేసిన ప్రసంగంలో సోషల్ ఆడిట్‌కు సంబంధించి కొన్ని పేరాగ్రాఫ్‌లు చెప్పారు. తరువాత కేంద్రం నుండి రాష్ట్రానికి రెండు లేఖలు వచ్చాయి. సోషల్ ఆడిట్‌కు సంబంధించి

నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక చెప్పమని జూలై 1 వ తేదీన ఒక లేఖ, ఆగష్టు 12 వ తేదీన ఒక లేఖ వచ్చింది. వాటిల్లో కూడా చాలా క్లియర్‌గా సెక్షన్ 17 క్రింద, 18 తోబాటు, 23 ఒకసారి చూస్తే ట్రాన్స్‌పరెన్సీ మరియు అక్కౌంటబిలిటీకి సంబంధించి మీ మీద బాధ్యత వుంది. సెక్షన్ 18 లో ఏం చెబుతున్నారంటే – The State Government shall make available to the District Programme Co-ordinator and Programme Officer with necessary staff and technical support. గవర్నమెంట్‌ని స్టాఫ్‌ని, టెక్నికల్ సపోర్టుని ఇవ్వమంటోంది. మనం గాంధీ భవన్ నుండి ఇస్తే ఎలాగవుతుంది? స్టాఫ్‌ని ఇవ్వాల్సింది గవర్నమెంట్ నుండి ఇవ్వాలి. మీరు టెక్నికల్ స్టాఫ్‌ని ఇవ్వమంటే ఫీల్డ్ అసిస్టెంట్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలని ఇస్తారు. టెక్నికల్ అసిస్టెంట్‌లుగా కాంగ్రెస్ కార్యకర్తలని ఇస్తారు. సెంట్రల్ గవర్నమెంట్ చెప్పింది గాంధీ భవన్ నుండి కాదండీ. సెక్రటేరియట్ నుండి ప్రభుత్వ ఉద్యోగులను ఇవ్వమంది. ఇక్కడే దుర్వినియోగం మొదలయ్యింది. In true spirit, Section-18 ని మీరు ఇంప్లిమెంట్ చేస్తే ఇన్ని అవకతవకలు జరగవు సార్. మంత్రి గారు దీని మీద నిర్దిష్టంగా చెప్పాలి. అనేక ఎగ్జాంపుల్స్ నేను కో ట్ చేయగలను. ఒక వ్యక్తిని తీసేస్తే రెండు రోజులకే అదే కుటుంబంలో ఆయన భార్యనో, అన్ననో, తమ్ముడినో, ఇంకొకర్నో అపాయింట్ చేస్తున్నారు. సార్, ఇది అధికార దుర్వినియోగం కాదా? ఇప్పటికే ఆదర్శ రైతుల పేరు మీద కాంగ్రెస్ కార్యకర్తలను ప్రభుత్వం మేపుతోంది. మళ్లా వీళ్లను కూడా అదే ఫీల్డ్‌లో పెడితే ఇంత మంచి పథకమని మీరే చెబుతున్నారు. మరి దానికి తూట్లు పడుతున్నాయా, లేదా అనేది మీరే చెప్పాలని అడుగుతున్నాను.

సార్, మంత్రి గారు వారి రిప్లైలో జీ.ఓ. 90 గురించి చెప్పారు. నా దగ్గర జీఓ 139 వుంది, తేదీ.19.04.2010. దాంట్లో మీరేం చెప్పారు సార్? ఒక సొసైటీ పెడుతున్నాం. Society for Social Audit, Accountability and Transparency. SSAT. దీనికొక సెర్ప్ కమిటీ. ఈ సెర్ప్ కమిటీలో నలుగురు సభ్యులను వేసుకున్నారు. ఫాలో అప్ దీని మీద ఏం జరిగింది? అరుణారావు, యుగంధర్, మిహిర్ షా, సత్తిబాబు, బోస్ అన్నారు దీనికి ఫాలో అప్ ఏం జరిగింది? నేను అందుకే తమర్ని ప్రారంభంలోనే అడిగాను. ఈ కార్యక్రమంలో వచ్చినన్ని సర్క్యులర్లు గాని, ఆర్డర్స్ గాని, మెమోలు గాని, డైరెక్షన్స్ గాని బహుశా మన స్టేట్‌లో ఏ ఒక్క పథకానికి కూడా వచ్చి వుండవు. దీనికి సంబంధించి జీ.ఓ. 139 మీద మంత్రి గారిని వివరణ చెప్పమని కోరుతున్నాను. అదే సమయంలో మంత్రి గారు రికవరీ గురించి చెప్పారు. ఇది ఎట్లా వుందంటే ఆయన ఇచ్చిన ఆన్సర్లోనే రూ.120 కోట్లు డీవియేషన్ జరిగిందని సోషల్ ఆడిట్ వాళ్లు చెప్పారు. రూ.120 కోట్లు చెబితే మీరు రూ.17 కోట్లకు కన్‌ఫైన్ చేసి, రూ.61 కోట్లు దాదాపు droping for ready చేశారు మీరు. సోషల్ ఆడిట్ ఎందుకు చేస్తున్నాము? కంటి తుడుపుగా ఎందుకు చేస్తున్నాము? మంత్రి గారే రూ.120 కోట్లని చెప్పి, రూ.17 కోట్లు రికవరీ చూపెట్టి, మిగతాదంతా dropping for ready చేసినట్లు మీ ఆన్సర్‌లో వుంది. సార్, ఆఫీసర్లు రాసిస్తారు. కొంచెం మీరు కూడా దీంట్లో మనసుపెట్టి చదవండి. ఏమౌతుందంటే ....

MR. SPEAKER: Please look at the time. It is almost one hour. Please complete.

శ్రీరావుల చంద్రశేఖర్ రెడ్డిః ఇంత ఎక్కువ మొత్తముంది సార్. వాస్తవంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ డబ్బుతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు జరిగుండాలి. అయితే, ఇదే సందర్భంలో ప్రభుత్వ అలక్ష్యం కావొచ్చు, నిర్లక్ష్యం కావొచ్చు, ఉద్దేశపూర్వకంగా కావొచ్చు. అనుకున్న స్థాయిలో క్రింద లెవల్‌లో పనులు జరగడం లేదు. మేం పల్లెటూళ్లకు వెళ్లి చూసొచ్చాము. నేను ప్రాక్టికల్‌గా ఫీల్డ్ లెవల్‌లో చూసాను. దీన్లోకి ఇంకా లోతుగా వెళ్లొద్దు. షెడ్ వుండాలి, ఫస్ట్ ఎయిడ్ వుండాలి, నీళ్లు వుండాలి. కాబట్టి, వాటన్నింటిలోకి వెళ్లి మంత్రిగారిని ఇబ్బందిపెట్టడం భావ్యం కాదు. వదిలేస్తాను. నేను ఈ సందర్భంగా వారిని అడుగుతున్నాను. ఈ రూ.120 కోట్లు అనేదే చాలా చాలా తక్కువ. సోషల్ ఆడిట్ విషయమై సాక్షాత్తూ అనంతపురం జిల్లాలో ప్రధాన మంత్రి గారు ప్రారంభించిన బండపల్లి గ్రామానికి సోషల్ ఆడిట్ టీం పోతే రూంలో వేసి తాళాలు వేసారండీ. కాదని చెప్పమనండి. I am prepared to prove it. అంటే సోషల్ ఆడిట్ ఎంత ఫార్స్‌గా జరుగుతోంది, ఎంత కంటి తుడుపుగా జరుగుతోందనే దానికి ఇది నిదర్శనం. ఒక జిల్లాలోనే... నేను జిల్లా పేరు కో ట్ చేస్తే బాగుండదు గాని, సోషల్ ఆడిట్ అయిపోయినట్లుగా మొత్తం దీన్లో రాసేశారు. మొత్తం వెబ్‌సైట్లో పెట్టాలి.

MR. SPEAKER: Any facts, you please send it across.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః చివరిగా సార్.... సోషల్ ఆడిట్‌కు సంబంధించిన ప్రతి పేపర్‌ను వెబ్‌సైట్లో పెట్టాని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. మీకు లేఖలు వచ్చాయి. ఎన్ని సోషల్ ఆడిట్లు వెబ్‌సైట్లో మీరు అప్‌డేట్ చేశారు? ఇది చేయకపోవడం లోపమే కదా? కేంద్ర ప్రభుత్వ డబ్బులను... నేను ముగిస్తాను సార్... నిన్న గాక మొన్న సార్..

MR.SPEAKER: You should also understand. Please come to the question.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః ప్రశ్న వేసిందే నేను సార్. అందువల్ల నాకు కొంచెం అవకాశం ఇవ్వాలి. గవర్నర్ గారి ప్రసంగంలో మీరు పది పథకాలకు ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులనే వాడుతున్నారు. కేంద్రం నుండి ఎక్కువ నిధులు తేవాలి, ట్యాప్ చేయండి మంచిదే. కానీ వీటన్నింటికీ సోషల్ ఆడిట్ వుండదు. ఈ సోషల్ ఆడిట్ అనేది గ్రామంలో కేవలం కూలీల చేత చేయించిన పనులకు పెట్టి మీరు రకరకాల కార్యక్రమాలకు కూడా ఇదే నిధులను మళ్లించారు. వాటి మీద సోషల్ ఆడిట్ లేదని నేను నిర్దిష్టంగా చెప్పగలను. వాటిని కూడా మీరు సోషల్ ఆడిట్ పరిధిలోకి తీసుకురండి. 10 నుండి 12 రకాల కార్యక్రమాలు మీరు ఎన్‌ఆర్‌ఇజిఎస్‌లో చేస్తున్నారు. గవర్నర్ గారి చేత మీరు చెప్పించారు. బడ్జెట్‌లో కూడా పెట్టారు. వీటికి సోషల్ ఆడిట్ లేదు. ఫార్స్‌గా మార్చకండి. వీటన్నింటినీ నేను రుజువు చేయడానికి సిద్ధంగా వున్నాను. జరిగిపోయిన పనులకు హౌస్ కమిటీ వేయండి. We are prepared to prove it. అదే సందర్భంలో జరుగుతున్న పనులకు కూడా నిర్దిష్టంగా ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టం కూడా మేం చెబుతాము. ఎట్టి

పరిస్థితుల్లో ఇంత పెద్ద ఎత్తున అవకతవకలు జరిగిన ఈ స్కీంలో హౌస్ కమిటీ వుండాల్సిన అవసరముందని నేను డిమాండ్ చేస్తున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER : Any one of you. Kesav Garu...

ఉ.10.00

శ్రీ పి. కేశవ్ః అధక్షా, మంత్రిగారు మాట్లాడుతూ పదే పదే అనంతపూర్, మహబూబ్ నగర్‌కు రమ్మని రెక్వెస్ట్ చేశారు సర్. ఈ సభా వేదిక ద్వారా మంత్రిగారిని ఛాలెంజ్ చేస్తున్నాను. అనంతపురం జిల్లాలో ఏ ఒక్క గ్రామంలో అయినా గ్రామసభలు జరిగాయని చెబితే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రుల పర్యవేక్షణలో జరిగాయి, ప్రజల సమక్షంలో జరగలేదు. మంత్రిగారిని రమ్మని కోరుతున్నాను. భల్లగారు నా బావమరిది అని అన్నారు. నేను స్పెసిఫిక్‌గా మంత్రిగారిని ప్రశ్నలు అడిగాను. గ్రామ స్థాయిలో, జిల్లా స్థాయిలో నాకున్న అనుభవాలను చెప్పాను, బల్లగారు ఈ రకంగా చెప్పాడని, బలిసి పోతున్నాడని అన్నట్టుగా చెప్పారు. ఆయన బాధ వారికి అర్థం కాలేదు. ఆయన మాట్లాడుతూ పేదవాడికి పెట్టింది పేదవాడికి కాకుండా పెద్దల జేబులలోకి పోతుంది, అందువల్ల వేరే వాళ్లు బలుస్తున్నారు, పేదవారికి న్యాయం జరగలేదని వ్రాసిన ఆర్టికల్ మంత్రిగారు అర్థం చేసుకుంటే మంచిది.

2009-10కి సంబంధించి రు.1600 కోట్లు రోడ్డు పనులకు ఇచ్చారు. వాటికి సోషల్ ఆడిట్ జరిగిందా, లేదా? జరిగితే ఏమైంది? మంత్రిగారు దానికి సమాధానం చెప్పలేదు. పనులు ఎగ్జిక్యూట్ చేయడానికి వర్క్ ఎగ్జిక్యూటింగ్ ఏజన్సీని ఏ విధంగా ఐడెంటిఫై చేయాలి? గ్రామ సభలు జరిపారా, లేదా అంటే కలెక్టరుగారికి వెళ్లి చెప్పుకోండని అంటారు. ఇక్కడ పకడ్బందీ చట్టం తెచ్చాము, ఇంప్లిమెంట్ చేస్తామని అంటున్నారు. యస్, తప్పు జరిగితే, చర్యలు తీసుకుంటామనే మాట మంత్రిగారిని చెప్పమనండి. సభ నుండి తప్పించుకుని పారిపోయే విధానాన్ని మంత్రిగారు ఎన్నుకుంటున్నారు. కూలీల పని కూలీలే చేయాలి. ఈ రాజకీయ పార్టీ నాయకులు లేక ఎక్స్ ఎమ్‌పిటిసిలు, జెడ్‌పిటిసిలు చేసే విధానాన్ని , 1917 మెమోను వెంటనే రద్దు చేయాలి. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని ఈ సంవత్సరం నుండి కాకుండా తే.1.4.12 నుండి ఎందుకు పెట్టారు? నాకు ఈ ప్రశ్నలకు సమాధానం కావాలి.

(తెలుగు దేశం సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ సిట్ డౌన్, All of you sit down. Let him talk. You don't want him to talk. Ask your Members to please sit down.

శ్రీ పి. కేశవ్ః ప్రధానంగా పేదవారికి న్యాయం జరగాలనే మాట, బాధ, ఆవేదనను మీరు అర్థం చేసుకోవాలి. అనంతపురం పేరుతో అక్కడ జరిగే డెవలప్‌మెంట్ పేదవారికి రాకుండా పెద్దలు చేసుకునే విధానాన్ని వ్యతిరేకిస్తున్నాము. కూలీల పనులు కూలీలకు ఇవ్వాలని, శ్రమ శక్తి సంఘాలకు ఇవ్వాలని మా డిమాండ్. నామినేషన్సును వెంటనే రద్దు చేయాలి. నామినేషన్సు కోసం ఇచ్చిన 1917 మెమోను రద్దు చేయాలి. గ్రామసభల ద్వారానే ఎంపిక జరగాలి. గతంలో జరిగిన పనుల విచారణకు, ప్రస్తుతం జరుగుతున్న పనుల పర్యవేక్షణకు శాసనసభ ఆధ్వర్యంలో, శాసనసభ కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ జి. గంగ్ర వెంకట రమణారెడ్డిః మీరు చర్చను అనుమతించారు బాగానే ఉంది. ఇందులో ఛాలెంజ్ ఎందుకు? రాజీనామా చేస్తామంటే ఏమిటి? సభ్యులు ఆవేశంగా, వేలు చూపిస్తూ మాట్లాడుతున్నారు. ఊగిపోయి, గొంతు అంత చించుకోవలసిన అవసరమేమిటి? ఇది ప్రశ్ననా, సమాధానమా? చర్చను చర్చలాగా చేయండి. ఇది డిబేటా, షార్ట్ డిస్కషనా అనేది నాకు అర్థం కావడం లేదు.

శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాదరావు ః రావుల చంద్ర శేఖర్ రెడ్డిగారు సోషల్ ఆడిట్‌ను వెబ్‌సైట్‌లో పెట్టాలని అన్నారు. దానిని వెబ్‌సైట్‌లో పెడుతున్నారు. సోషల్ ఆడిట్ సిస్టమ్ ఈ దేశంలో మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలోనే ఇంప్లిమెంట్ చేస్తున్నారు. సోషల్ ఆడిట్‌లో మన రాష్ట్రం ఆదర్శవంతుంగా ఉంది. వారు కోట్ చేసిన అరుణా రాయ్‌గారు, నికిల్‌డే గారు కూడా చెప్పారు. ఎన్‌జిఒలు అందరూ ఆంధ్రప్రదేశ్‌ను అప్రిషియేట్ చేస్తున్నారు. సుప్రీంకోర్టు కూడా అప్రిషియేట్ చేసింది. సెక్షన్-18 గురించి పరిశీలిస్తున్నారు. దాని ప్రకారం శాశ్వత ఉద్యోగులు కావాలనే అభిప్రాయంలో మేము కూడా ఉన్నాము. అది ప్రాసెస్ జరుగుతోంది. దానికి సంబంధించి ఒక మంచి నిర్ణయం తీసుకుంటాము. కేశవ్‌గారు మాట్లాడుతూ గ్రామ సభలు జరగలేదని అన్నారు. కొత్తగా ఎస్‌సి, ఎస్‌టి కాలనీ రోడ్సుకు సంబంధించి గ్రామ పంచాయితీ will allot to the work executing members for execution of works.. వర్క్సు ఐడెంటిఫై చేసేది గ్రామసభ. అందువల్ల ఈ ప్రాసెస్‌లో ఆయన ఎక్కడ డిస్క్రిపెన్సీ ఫీల్ అవుతున్నాడో తెలిపితే సంబంధిత అధికారులతో మాట్లాడుతాను.

రు.1600 కోట్లు రోడ్లకు ఇచ్చారు. దానికి సంబంధించి సోషల్ ఆడిట్ జరిగిందని అన్నారు. దానికి క్వాలిటి కంట్రోల్ రిపోర్టు ఇచ్చింది, ఆ రిపోర్టు మా దగ్గర ఉంది. సోషల్ ఆడిట్ ప్రాసెస్‌లో ఉంది. ఆ

రిపోర్ట్సు మేము పంపిస్తాము. ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో సిసి రోడ్సు, డ్రెయిన్స్ వేయాలనే కార్యక్రమాన్ని కిరణ్ కుమార్ రెడ్డిగారి ప్రభుత్వం తీసుకుంది. ఏ రాష్ట్ర ప్రభుత్వంలో జరగడం లేదు. దానిని ఇంప్లిమెంట్ చేయడానికి, మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్ కోసం జిఒ నెం .42 ఇచ్చాము. ప్రిలిమినరీ వర్క్స్ స్టార్ట్ అయితే మా డిపార్ట్‌మెంట్ ద్వారా సిమెంట్ సప్లై చేస్తున్నాము. మీరు ఆశించిన దానికంటే ట్రాన్స్‌పరెంట్‌గా జరుగుతుంది. మెటీరియల్ సప్లై జరుగుతుంది. టెండర్ ప్రాసెస్ అంతా జరుగుతుంది. ఈ కార్యక్రమాలు మంచిగా జరుగుతున్నాయి. ఇంకా మేము ఏమి చేయాలో మీరు సూచనలు ఇవ్వండి. ఎస్‌సి, ఎస్‌టిలు లోలైన్ ఏరియాలో ఉంటారు, వర్షం వస్తే బురద గుంటలలో ఉంటారు. అనేకమైన దోమలు వస్తున్నాయి, రోగాలు వస్తున్నాయి. ఆ కాలనీలలో శుభ్రమైన వాతావరణం పెంచాలన్నదే ముఖ్యమంత్రిగారి ఉద్దేశ్యము. దానికి సలహాలు సూచనలు ఇవ్వండి. ఎలా ఇంప్లిమెంట్ చేయాలో చెప్పండి. ఇప్పటికే ఆ కార్యక్రమాలన్నీ వేగవంతం చేశాము. ట్రాన్స్‌పరెన్సీలో ఈ ప్రభుత్వం ముందుంటుంది. అవినీతికి వ్యతిరేకంగా ఈ రాష్ట్రప్రభుత్వం పోరాడుతుంది. ఎన్ఆర్ఇజిపి పథకం బాగా ఇంప్లిమెంట్ కావడానికి మీ సలహాలు, సూచనలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెం . 4612

(ఈ దశలో టిడిపి సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు. )

ఉ.10-10

MR. SPEAKER: You come in a different form. It is not fair. మీరు దయచేసి మరొక రూపంలో రండి. ఒక గంట సేపు ఒక ప్రశ్న మీద మాట్లాడడం మంచిది కాదు.

( పోడియం వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు '' పనులను ఆపి వేయాలి, ఆపి వేయాలి, హౌస్ కమిటిని వేయాలి, వేయాలి వేయాలి హౌజ్ కమిటి '' అంటూ నినాదాలు చేయ సాగారు )

సభ్యులు ఎక్కువ మంది ప్రశ్నలు అడిగారు. కాబట్టి అందరిని అకామడేట్ చేశాను. మీ పార్టీ తరపున మరొక రూపంలో రండి. ప్రశ్నోత్తరాల సమయంలో వద్దు.

Please go to your seats. This is not proper. I have accommodated all your questions as far as possible. Everybody has been given an opportunity to speak. You cannot take the entire question hour like this.

( పోడియం వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు నినాదాలు చేయసాగారు )

ఒక ప్రశ్న పైన 1 గంట 5 నిమిషాలు చర్చించుకున్నాము. మీరు కోఆపరేట్ చేయాలి. మిగతా వారు ప్రశ్నలు అడుగుతున్నారు.

( అంతరాయం )

శ్రీ ధర్మాన ప్రసాద రావు (రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి)ః అధ్యక్షా, ఈ రోజు మొదటి ప్రశ్న 1 గంట సేపు చర్చించుకున్నాము. వివరంగా చర్చకు అలౌ చేశారు. క్వశ్చన్ అవర్‌లో ఇంత మంది మాట్లాడే సాంప్రదాయం ఉండదు. ప్రశ్న ప్రాముఖ్యతను బట్టి తమరు అలౌ చేశారు. మంత్రి గారు వివరంగా సమాచారాన్ని ఇచ్చారు. ఇది ఒక చట్టం క్రింద అమలవుతున్న కార్యక్రమం. ఏదయినా ప్రతి పక్ష పార్టీ సభ్యులు, ఇతరులు లేవనెత్తారు. క్లారిఫికేషన్ వచ్చింది. ఇంకా కావాలంటే నిరసన వ్యక్తపరచవచ్చు. సభా సమయాన్ని వృధా చేయడం ధర్మం కాదు. ప్రశ్నలు, వివరాల్లోకి పోను. సభ నడిచే పద్ధతి ఇది కాదు. ప్రతి పక్ష నాయకులు అర్ధం చేసుకోవాలి. ఈ కార్యక్రమం ఈ రాష్ట్రంలో సరిగ్గా అమలు కానట్లయితే చెప్పమనండి. సమయాన్ని వృధా చేయడం వద్దు. సభను పక్కదారి పట్టించడం కాదని తమ ద్వారా వారికి అపీల్ చేస్తున్నాను. చాలా సమచారాన్ని మంత్రి గారు ఇచ్చారు. దానితో వారు సంతృప్తి చెందనట్లయితే మరొక విధంగా వారు అసంతృప్తిని వ్యక్తపరచవచ్చని తమరి ద్వారా ప్రతిపక్ష నాయకులకి విన్నవిస్తున్నాను.

( పోడియం వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు నినాదాలు చేయసాగారు )

MR. SPEAKER: This is not fair. This is not correct. I have given one hour for this question. I have taken lot of supplementaries. Minister has answered all those supplementaries.

You cannot take over the question hour like this Please go back. We are going to the next question

( పోడియం వద్ద ఉన్న సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

You cannot take the entire question hour like this

( అంతరాయం )

You must cooperate. Other members will also ask the questions.

( అంతరాయం )

This is not fair. Please go back to your seats.

(Interruptions)

You are a senior Member. You know very well.

(Interruptions)

I will have to adjourn the House, if you continue the slogans like this.

(Interruptions)

All the questions are deemed to have been answered. **(అనుబంధం -1)**

Question No.86 (4858) has been postponed at the request of the member.

The House is adjourned for 15 minutes.

(At 10-18 a.m. the House was adjourned for 15 minutes.)

మ.12.30

(THE HOUSE RE-ASSEMBLED AT 12-38 P.M. WITH HON'BLE SPEAKER IN THE CHAIR)

## సభా కార్యక్రమము

## ప్రశ్న నెం.81(5123) కొనసాగింపు

MR.SPEAKER: I request the members to please sit down.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, ఇంతకు మునుపు మంత్రి గారు మాట్లాడినపుడు కూడా కూలీలకు న్యాయం జరగాలి, అదే మాదిరిగా పెద్ద కార్యక్రమమని కూడా చెప్పడం జరిగింది. ఇప్పటికే రూ.16,250 కోట్లు ఖర్చు పెట్టాం. సుమారుగా రూ.17 వేల కోట్లు నుంచి రూ.18 వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఉపాధి హామీ చట్టంలోని సెక్షన్ 13బి ప్రకారం పంచాయతీ సభ్యులే పర్యవేక్షించాలి, సెక్షన్ 17 ప్రకారం సామాజిక తనిఖీ కూడా నిర్వహించే అధికారం వారికి ఉంది. సామాజిక తనిఖీ ప్రతి ఆరు నెలలకొకసారి జరగాలి. కొన్ని చోట్ల సంవత్సరమైనా, రెండు సంవత్సరాలైన సోషల్ ఆడిట్ జరగడం లేదు. మీరు ఇచ్చిన లిస్టు ప్రకారం చూస్తే 48,587 కేసులను వెరిఫై చేసి అందులో ఫ్రాడ్ జరిగిందని ఎస్టాబ్లిష్ చేస్తే 27,217 కేసులలో ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు.

మ.12.40

50 శాతం కేసుల్లో ఇంత వరకూ చర్య తీసుకోలేదు. తీసుకున్న చర్యలు కూడా నామమాత్రంగా ఉన్నాయి. 48,587 కేసుల్లో ఫ్రాడ్ జరిగితే మీరు ఎఫ్ఐఆర్ బుక్ చేసిన కేసులు 162. అంటే ఎవరికి భయముంటుంది? ఎవరికీ భయముండే పరిస్థితి లేదు. ఇంత పెద్ద ప్రోగ్రామ్ డైల్యూట్ అయ్యే పరిస్థితి వచ్చింది. లేబర్ కోసం 60 శాతం ఖచ్చితంగా ఖర్చు పెట్టాలని మీరు కూడా చెప్పారు. వెస్ట్ గోదావరి

జిల్లాలో మీరు 70 శాతం మెటీరియల్ కోసం ఖర్చు పెట్టారు. 30 శాతం మాత్రమే లేబర్ కోసం ఖర్చు పెట్టారు. ఈ విధంగా మొత్తం డైల్యూట్ అయ్యే పరిస్థితి వచ్చింది. ఈరోజు రోడ్ల విషయంలో కూడా 10 శాతం మాత్రమే లేబర్‌కి ఖర్చు పెట్టారు. రోడ్లల్లో మెటీరియల్‌కు విపరీతంగా ఖర్చు పెట్టే పరిస్థితికి వచ్చారు. అంటే ఈరోజు మీరు చూస్తే కనీసం ఏవైతే పనులు జరిగాయో ఆ పనుల వల్ల కొంత కూడా ఫలితాలు మనకు కనబడటం లేదు. ఇంతకు ముందే జయప్రకాశ్ నారాయణ్ గారు కూడా చెప్పారు. వాటర్ కన్సర్వేషన్ కోసం ఇంతకు ముందు ఉన్న స్ట్రక్చర్స్‌ని మట్టి తీసి ఉన్నా మళ్లీ నీళ్లు వచ్చేవి, దానివల్ల percolation పెరిగేది. చాలా ఉపయోగాలు ఉండేవి. అవి కూడా జరిగిన దాఖలాలు లేవు. ఈ విధంగా చాలా వరకు ఎక్కడ చూసినా violations చాలా జరిగాయి. గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు 75 : 15 : 10 రేషియోలో ఉండాలంటే అది కూడా ఎక్కడికక్కడ violate అయింది.

పనులను గుర్తించడంలో ఖచ్చితంగా పంచాయతీలు ఉండాలని స్పష్టంగా ఉంది. గ్రామ సభలు పెట్టాలి. ఇప్పుడు పంచాయతీలు లేవు కాబట్టి ఒక స్పెషల్ ఆఫీసర్‌ని పెట్టుకుని స్పెషల్ ఆఫీసర్ సర్టిఫై చేస్తే గ్రామ సభలో చెప్పినట్లు, ఆ స్పెషల్ ఆఫీసర్ చెప్తే సర్పంచి చెప్పినట్లు ఆటోమేటిక్‌గా రాసుకునే పరిస్థితి వచ్చి నామినేషన్లకు వెళ్లే పరిస్థితికి వచ్చారు. ఇంటి దగ్గర కూర్చుని పనులు నిర్ణయిస్తున్నారు. మండల హెడ్ క్వార్టర్స్‌లో కూర్చుని సోషల్ ఆడిట్ చేసే పరిస్థితి వస్తున్నది. ఇది చాలా దారుణం. దీని వల్ల అనుకున్న పర్పస్ ఎక్కడా నెరవేరే పరిస్థితి లేదు. ఎన్ఆర్ఇజిఎస్ పథకం అమలులో చాలా అపోహలు గానీ అపవాదులు గానీ అవినీతి గానీ చాలా పెద్ద యెత్తున జరిగింది. మేమందరం ఒక్కటే అడిగాం. ఈరోజు ఈ ప్రోగ్రామ్‌ని ఇంకా పకడ్బందీగా చేద్దాం అని అడిగాం. మీరు ట్రాన్స్‌పరెన్సీ ఉందన్నారు. మేము ట్రాన్స్‌పరెన్సీ లేదని అంటున్నాం. మీరు గ్రామ సభలు పెట్టాం అంటున్నారు. మేము గ్రామ సభలు పెట్టలేదని అంటున్నాం. మేము నిరూపిస్తామని అంటున్నాం. సర్పంచులు లేరు కాబట్టి ఆయన బదులుగా ఊర్లో ఏమన్నా యాక్టివిటీస్ ఉంటే స్పెషల్ ఆఫీసర్లు చేస్తారు తప్ప ఇంకొకటి కాదు. అందుకే గ్రామ సభలు పెట్టండి, గ్రామ సభల్లో డిసైడ్ చేయండి. కొన్ని చోట్ల గ్రామ సభలు పెట్టారు. ఆ విధంగా గ్రామ సభలు పెట్టిన చోట కరెక్ట్‌గా ప్రజల దగ్గరి నుంచే పనులు వచ్చిన పరిస్థితి ఉంది. మీరు గ్రామ సభలు పెట్టకుండా కొన్ని నామినేషన్లు రూ.5 లక్షలు, రూ.10 లక్షల వరకు మీ కార్యకర్తలకిస్తే క్వాలిటీగా ఎలా జరుగుతుందని నేను అడుగుతున్నాను. మేమే మెటీరియల్ ఇస్తున్నామని మీరొక మాటన్నారు. మీరు ఇచ్చిన మెటీరియల్ అమ్ముకోరని నమ్మకమేముంది? క్వాలిటీ ఆటోమేటిక్‌గా దెబ్బ తింటుంది.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి: సర్, ఒక్క సబ్మిషన్...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను ఇంకా ఆరోపణలు చేయలేదు. ఎందుకంటే ఓవరాల్ ఇంటరెస్ట్ కోసం నేను ఆరోపణలు చేయలేదు. ఎవరు పొలాలకు రోడ్డు వేసుకున్నారు, ఎవరు

ఎందుకు రోడ్డు వేసుకున్నారు, ఎవరు క్వారీలకు రోడ్డు వేసుకున్నారు? ఇవన్నీ నేను చెప్పలేదు. ఇంకా చాలా ఉన్నాయి. నేను చెప్పాలంటే ఎవరెవరు దీంట్లో ఇన్వాల్వ్ అయ్యారో నా దగ్గర సమాచారం ఉంది. అది కూడా చెబుతాను. కానీ నేను ఆ వివరాల్లోకి పోవడం లేదు. ఈరోజు ఓవరాల్‌గా నేను ఆలోచించేది ఎన్ఆర్ఇజిఎస్ ఏదైతే ఉందో ఈ ఉపాధి హామీ పథకం సద్వినియోగం కావాలి. దీంట్లో మళ్లీ ఫ్రాడ్ జరగడానికి వీలు లేదు. కొంత మంది ఎక్కడికక్కడ దోచుకోవడానికి వీలు లేదు అనే ఉద్దేశంతో నేను చెప్పాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

అందుకనే ఎవరేంటో, సిబిఐ ఎవరి మీద ఎంక్వైరీ చేస్తున్నదో మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. మీరు అవన్నీ ఆలోచించకుండా ఏమాత్రం విలువ లేని మాటలు మాట్లాడుకుంటున్నారు.

MR.SPEAKER: Leave it at that.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మీరు(అధికార పక్ష సభ్యులనుద్దేశించి) అడ్డదిడ్డంగా మాట్లాడితే అది గొప్పతనం అవుతుందని అనుకుంటున్నారు గానీ మీ ఇమేజ్ పోగొట్టుకునే పరిస్థితికి వస్తున్నారు. అందుకనే నేను మీద్వారా ప్రభుత్వాన్ని చాలా స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాను. ఉపాధి హామీ పథకం కూలీలకు పని కల్పించాలనే ఉద్దేశంతో కూడుకున్నది కాబట్టి పనులన్నీ కూలీలకే వెళ్లాలి కాబట్టి దీన్ని పకడ్బందీగా ఇంప్లిమెంట్ చేద్దాం. గ్రామ సభలు పెట్టి అక్కడ నుంచి ఏమి చేయాలనేది వాళ్లకే పెట్టి అవన్నీ రికమెండ్ చేయించండి. నామినేషన్లు తీసివేయండి. కమిటీలు వేయండి.

అధ్యక్షా, నేను ఒక మాట అడుగుతున్నాను, ఇవాళ ఎంఎల్ఏలున్నారు గానీ సర్పంచ్‌లు లేరు. అంటే ఈ రాష్ట్రంలో ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ ఎంఎల్ఏలు మాత్రమే. మిగతా ఇంకెవరూ లేరు. ఎంపీటీసీలు లేరు, జెడ్పీటీసీలు లేరు, జిల్లా పరిషత్ లేదు, మునిసిపాలిటీస్ లేవు. ఎంఎల్ఏలు మాత్రమే ఉన్నారు. Take them into confidence. గ్రామ సభలు పెట్టించండి. న్యాయంగా చేయండి. పెట్టిన డబ్బులు సద్వినియోగం చేయండి. జిల్లా లెవల్లో అంబుడ్స్‌మెన్‌ని పెట్టండి. All India ఆఫీసర్‌ని అంబుడ్స్‌మెన్‌గా పెట్టండి. ఆయనకి సర్వాధికారాలు ఇవ్వండి. కంప్లైంట్స్ అన్నీ ఆయనకిస్తాం. వాళ్లు కూడా చేస్తారు. ఏమి జరిగింది, ఏమి యాక్షన్ తీసుకోవాలనే విషయంలో సోషల్ ఆడిట్‌ను కూడా మానిటర్ చేయమనండి. ఇక్కడ కూడా ఒక హౌస్ కమిటీని గానీ ఒక స్టాండింగ్ కమిటీని గాని వేయండి. మీరు కమిటీ వేసిన తరువాత ఇవన్నీ ఏమి జరుగుతున్నాయో వీళ్లు కూడా మానిటర్ చేస్తారు. దీనివల్ల ట్రాన్స్‌పరెన్సీ వస్తుంది. అపవాదు పోతుంది. దానికి మీరు ముందుకు రావాలని కోరుతున్నాను.

ఒక ప్రక్కన మీరు ఆలోచన చేయవలసింది గ్రామ సభలు ఖచ్చితంగా పెట్టడం, గ్రామ సభలు పెట్టకుండా పనులు ఇచ్చి ఉంటే వాటిని క్యాన్సిల్ చేసి గ్రామ సభల్లో పెట్టి పనులు ఇప్పించండి. రెండవది

నామినేషన్లు రద్దు చేయండి. మూడవది అంబుడ్స్‌మన్‌ని నియమించండి. అధికారాలను ఇవ్వండి. నాలుగవది స్టాండింగ్ కమిటీని గానీ, హౌస్ కమిటీని గానీ వేయండి. ఇవన్నీ రెగ్యులర్‌గా మానిటర్ చేసి న్యాయం చేయమని కోరుతున్నాను. ఐదవది వ్యవసాయ పనులని అనుసంధానం చేయమని కోరాం. అవసరమైతే ఈ సభలో ఒక తీర్మానాన్ని పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిద్దాం.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

వ్యవసాయ పనులకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తూ గవర్నమెంటు ఆఫ్ ఇండియా తక్షణమే చర్య తీసుకోవాలని మనం కోరితే కొంత ఉపయోగ పడుతుంది. ఇవన్నీ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్ ః అధ్యక్షా, ఎన్ఆర్ఇజిఎస్ స్కీము అత్యంత ప్రాధాన్యం కలిగినటువంటిది. ఇవాళ మన రాష్ట్రంలో అమలు జరుగుతున్న తీరులో, అమలు జరుపుతున్న పద్ధతిలో ప్రభుత్వం వైఫల్యం చెందిందనే విషయాన్ని చెప్పదలచాం. తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే ఇవాళ పనుల ఎంపికలో బాధ్యత కలిగిన ఎంఎల్ఏల ప్రమేయం లేకుండా కాంట్రాక్టర్లు, ఇంజనీర్లే తయారు చేసుకోవడం జరగుతున్నది. అంతేగాకుండా ఇవేళ స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసి..... స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసిందే కాంట్రాక్ట్ పనులు ఇవ్వడానికి చేసారనే పద్ధతుల్లో అసలు గ్రామ సభలే జరపకుండా ఒక ఇంట్లోనో లేక ఇంకెక్కడో కూర్చుని తనకు అనుయాయులైన వాళ్ల పేర్లు రాసుకుని గ్రామ సభ అయిపోయిందనే వాతావరణాన్ని కల్గించి అగ్రిమెంట్లు చేసే దాకా పోయిన పరిస్థితి, దుస్థితి ఉన్నదంటే ఏమనుకోవాలి? గ్రామాల్లో సర్పంచులు లేరు, ఎంపీటీసీలు లేరు, జెడ్పీటీసీలు లేరు, శాసన సభ సభ్యులు, పార్లమెంటు సభ్యులే ప్రజా ప్రతినిధులుగా ఉన్నారు. రోజూ గ్రామాలతో మన ఎంఎల్ఏలు అందరికీ సంబంధం ఉంది. కానీ నేను మనవి చేసేదేమంటే ఇవాళ వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, సర్పంచుల ద్వారా గ్రామ సభల ద్వారా పనులు చేయనందున ఈ స్పెషల్ ఆఫీసర్లు, కాంట్రాక్టర్లు, ఇంజనీర్లే ఈ పని చేసే పరిస్థితి చేయడం వలన అధికార పక్షం చాలా చోట్ల వివక్షకు పాల్పడింది. నేను కలెక్టర్ గారిని అడిగాను, సార్, ఇక్కడ ప్రధానంగా ప్రజా ప్రతినిధులు ఎవరూ లేరు, ఆ పనులు ఏమి చేస్తున్నారు, ఎట్లా చేస్తున్నారనే విషయం స్పష్టం కావాలి. కానీ అది చేయలేదు. కలెక్టర్ గారు ఈ పనులు ఎలాట్ అయ్యాయని ప్రొసీడింగ్స్ ఇచ్చే ముందే అగ్రిమెంట్లు జరిగిన సంఘటనలు కోకొల్లలు. కలెక్టర్ వర్క్స్ ప్రొసీడింగ్స్ ఇవ్వక ముందే అగ్రిమెంట్లు చేసుకునే పరిస్థితి వచ్చిందంటే ఈ లాబీయింగ్ ఎంత దూరం పోతున్నదో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇది మేము మా కొరకు చెప్పేది కాదు. మీ ప్రభుత్వానికి ఇది చాలా నష్టదాయకంగా ఉంటుందనే మాటను మనవి చేస్తున్నాను.

గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పనికి ఆహార పథకాన్ని మంచి ఉద్దేశంతో ప్రవేశ పెట్టింది. ఉద్దేశం మంచిదైనా కానీ క్రింది స్థాయిలో అవినీతి జరిగినందు వల్ల వాళ్ల ప్రభుత్వం పడగొట్టుకునే పరిస్థితి వచ్చింది. నేను మీకు కూడా చెబుతున్నాను. ఇప్పుడు మీరు ఆరకంగా మీ మనుషుల ద్వారా చేయిస్తే ఇవేళ ప్రజల్లో మీకు చెడు ముద్ర పడుతుందనే మాటను మనవి చేస్తున్నాను. అందువల్ల మీరు కూడా బాధ్యతాయుతంగా ప్రభుత్వాన్ని నడపవలసిన అవసరం ఉన్నది. అందువల్ల మీకు మనవి చేసేదేమంటే హౌస్ కమిటీ గానీ లేదా స్టాండింగ్ కమిటీ గానీ లేదా జిల్లాల్లో ఐఏఎస్ ఆఫీసర్లను అంబుడ్స్‌మెన్‌గా పెట్టి గానీ ఒక పారదర్శకత ఉండవలసిన అవసరం ఉంది. అవినీతి లేని పద్ధతుల్లో పనులు జరుపుకోవలసిన అవసరం ఉన్నది. ఇప్పటికే ఆలస్యమైంది. అందర్నీ కాన్ఫిడెన్సులోకి తీసుకుని ఆ పనులను ప్రారంభం చేయవలసిన అవసరం ఉంది. ప్రధానంగా మంచి ఉద్దేశం ఇవాళ ఎస్సీ, ఎస్టీ వాడలలో భారీయెత్తున నిధులను కేటాయించే అవకాశం వచ్చింది. ఎలంటి టెండర్లు లేకుండానే పని చేసే అవకాశం వచ్చింది. అందర్నీ కాన్ఫిడెన్సులోకి తీసుకుని ఆ పనిని తొందరలో జరిగే విధంగా చూడవలసిన అవసరం ఉన్నది. కానీ నా మనుషులకే ఇవ్వాలనే పద్ధతుల్లో చేస్తే ఇది అనర్ధాలకు దారి తీసే ప్రమాదం ఉంది. ప్రభుత్వం జోక్యం చేసుకుని, ముఖ్యమంత్రి గారు కూడా పునరాలోచించి దీన్ని అమలు జరిపేలా చూడాలని తమరి ద్వారా కోరుతున్నాను.

మ.12.50

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ : అధ్యక్షా, కరువు రాజ్యమేలుతున్న పరిస్థితుల్లో ఉపాధి కూలీలకు 100 రోజుల నుండి 200 రోజులకు పెంచిన ఉద్దేశమేదైతే వుందో, ఆ ఉద్దేశం సంపూర్ణంగా నెరవేరాల్సిన అవసరమున్నది. దీంట్లో రాజకీయ జోక్యాన్ని నివారించాల్సిన అవసరమున్నది. అవినీతికి తావు లేకుండా, ట్రాన్స్‌పరెంట్‌గా ఇచ్చినటువంటి నిధులు ఏవైతే వున్నాయో, ఆ నిధులు ప్రాపర్‌గా ఎగ్జిక్యూట్ అయ్యే పరిస్థితిని నిర్మాణం చేయాల్సిన అవసరమున్నది. సోషల్ ఆడిట్‌లో రూ.120 కోట్లకు పైగా ఏదైతే దృష్టికి రావడం జరిగిందో, ఇది వాస్తవంగా దుర్వినియోగమైన దానికి దగ్గరగా వున్నటువంటిది లేదు. దీని కంటే దుర్వినియోగమైన పరిస్థితి వుంది. ఈ విధమైన పరిస్థితుల్లో తప్పనిసరిగా అక్కడున్నటువంటి అధికారుల మీద గాని, అక్కడున్నటువంటి ఎగ్జిక్యూషన్ చేసే అధికారుల మీద గాని నిరంతరం మానిటరింగ్ జరగవలసిన అవసరముంది. దానికోసం ప్రత్యేకంగా ఒక అధికారిని అక్కడ నియమించవలసిన అవసరముంది. ఎప్పటికప్పుడు సంబంధిత మంత్రిత్వ శాఖలో దీని విషయంలో సీరియస్‌గా రెవ్యూ జరపవలసిన అవసరం వుంది. రెవ్యూ జరపడమే కాదు అవసరమైనటువంటి చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. శాసన సభలో కూడా దీని కోసం ఒక శాసన సభా కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరముందని, ఆ విధమైన చర్యల వల్ల ఈ విషయంలో పారదర్శకత పెరుగుతుంది. ఏ లక్ష్యాన్ని ఉద్దేశించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందో, ఆ లక్ష్యం నెరవేరడానికి అవకాశముంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఇది ముఖ్యమైనటువంటి స్కీము. అందరం కూడా చాలా సీరియస్‌గా, లోతుగా ఆలోచించాల్సిన అవసరముంది. కేంద్ర ప్రభుత్వం నుండి చాలా పెద్ద ఎత్తున డబ్బు వస్తోంది. అయితే, ఏ లక్ష్యం కొరకైతే ఈ స్కీం తీసుకురావడం జరిగిందో, ఆ లక్ష్యానికి విఘాతం కలిగే పద్ధతుల్లో ఏ కూలీలకైతే పనిలేని వాళ్లకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చారో, ఆ లక్ష్యం నెరవేరే పద్ధతుల్లో కాకుండా అనేక అక్రమాలకు, అవినీతికి అవకాశం కల్పించే పద్ధతుల్లో చాలా ప్రాంతాల్లో, చాలా గ్రామాల్లో, చాలా జిల్లాల్లో ఇవి జరుగుతున్నాయి, బయటకు రావడం కూడా జరుగుతున్నాయి. అందుకనే దీన్ని ఎంత పకడ్బందీగా కేంద్ర ప్రభుత్వం ఒక చట్టంగా తీసుకువచ్చారో, మళ్లీ ఈ చట్టాన్ని నీరు గార్చేటటువంటి పద్ధతుల్లో క్రింది స్థాయిలో అమలు కావడం జరుగుతోంది. ఇప్పుడు రూ.1500 కోట్లు సిసి రోడ్ల కొరకు ఎస్టీ తండాల్లో, దళితవాడల్లో, అట్లాగే లింకు రోడ్లకు రూ.650 కోట్లు కేటాయించడం జరిగింది. సార్, ఇప్పుడు గ్రామ పంచాయతీలకు సర్పంచులు లేరు, స్థానిక సంస్థలు లేవు. ఉన్నదల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మినిస్టర్లు, ఇంచార్జ్ మినిస్టర్లు. కానీ ఎక్కడో అధికారులు కూర్చుని, మినిస్టర్ల సలహాలతో అక్కడే వర్క్స్ అన్నీ శాంక్షన్ చేయడం జరుగుతోంది. ఎమ్మెల్యేలు ఎవరైనా సరే, ఏ పార్టీ వాళ్లైనా సరే ప్రజలు ఎన్నుకున్న వాళ్లు కాబట్టి కనీసం ఉన్న ఎమ్మెల్యేలనన్నా కన్సల్ట్ చేసి, మీ నియోజకవర్గాల్లో ఎక్కడ, ఏ గ్రామాల్లో ఎవరికి ఎంత ప్రాధాన్యతనివ్వాలనే విషయంలో కన్సల్ట్ చేసే పరిస్థితి లేదు. నేననుకుంటాను కొంతమంది అధికారపార్టీ ఎమ్మెల్యేలకు కూడా తెలియకుండానే ఆర్డర్స్ వెళుతున్నాయి, పనులు స్టార్ట్ చేస్తున్నారు. కొంతమంది గౌరవ శాసన సభ్యులు మాక్కూడా తెలియదండీ అన్నారు. అంటే శాసన సభ్యులకు కూడా తెలియకుండా అక్కడ పనులు మంజూరు కావడం గాని, నడవడం గాని జరుగుతోంది. పనులు సక్రమమైన పద్ధతుల్లో జరిగితే తప్పు లేదు. శాసన సభ్యులకు తెలవాలని ఏమీ లేదు. కానీ అనేక అవకతవకలు జరుగుతున్నాయి కాబట్టి, ఎక్కడెక్కడైతే వర్క్స్ పెట్టాలో అక్కడ కాకుండా ప్రాధాన్యతా క్రమంలో తీసుకోవడం లేదు కాబట్టి, శాసన సభ్యులను తప్పనిసరిగా కన్సల్ట్ చేసి ఆ అధికారి గాని, కలెక్టర్ గాని, ఇంచార్జ్ మినిస్టర్ గారు గాని ఎవరైనా సరే ఆ పద్ధతుల్లో పెట్టినట్లయితే న్యాయం జరుగుతుంది. కానీ, ఈ విషయంలో ఇప్పటి వరకు ఎంత పెద్ద ఎత్తున ఈ నిధులు వస్తున్నాయో, అంత పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు కూడా జరుగుతున్నాయి. దీని విషయంలో మనమందరం కూడా కన్నేసి ప్రత్యేకంగా ఒక నిఘాలాగా పెట్టి మనందరి పర్యవేక్షణలో ఎక్కడికక్కడ క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు అక్రమాలకు, అవినీతికి అవకాశం లేకుండా చూస్తే తప్ప దీన్ని అరికట్టే పరిస్థితి లేదు. చాలా లోపాలున్నాయి. అందుకొరకే మేం కోరేదేమంటే మనకు ఇంతకంటే ముఖ్యమైనదేమీ లేదు. మన హౌసు దేనిపైన అయినా పర్యవేక్షించడానికి, తరువాత ప్రతి విషయాన్ని కూడా ఆలోచించడానికి తప్పులను గాని ఏదైనా సరిదిద్దేందుకు మనకు అధికారముంది. అందువల్ల హౌస్ కమిటీ అన్నా వేయండి, లేకపోతే స్టాండింగ్ కమిటీ అన్నా వేయండి. స్టాండింగ్ కమిటీ అన్నా వేసినట్లయితే అందరం ఇన్‌వాల్వ్ కావడానికి అవకాశముంటుంది. దీనితోబాటు ఇంకా అనేక పనుల్ని కూడా పర్యవేక్షించడానికి, పరిశీలించడానికి అవకాశముంటుంది.

రెండవదేమంటే, జిల్లా స్థాయిలో ఒక ఐఏఎస్ ఆఫీసర్‌తో ప్రత్యేకంగా... ఎందుకంటే జిల్లాకు రూ.300, 400 కోట్ల నిధులు వస్తున్నాయి. ఇంత డబ్బు ఖర్చు అవుతోంది. కాబట్టి ప్రత్యేకంగా దీనికి జిల్లా స్థాయిలో ఒక యంత్రాంగమనేది అవసరం. దానికి కూడా ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ని నియామకం చేయడం అవసరం. అట్లాగే నామినేషన్ పద్ధతుల్లో ఎక్కడైతే వర్క్స్ ఇస్తున్నారో, దాన్ని బ్రేక్ చేయాల్సిన అవసరముంది. శాసన సభ్యులు ఎవరైనా సరే, ఏ పార్టీ వాళ్లైనా అందర్నీ సంప్రదించి ప్రాధాన్యతా క్రమంలో ఆ వర్క్స్ అన్నీ టేకప్ చేయాల్సిన అవసరముంది. అలాగే గ్రామ స్థాయిలో సమావేశాలు జరగడం లేదు. గ్రామ స్థాయిలో సమావేశాలు జరగకుండా, మండల స్థాయిలో నాలుగైదు వేల మందిని పిలిచి ఒక బహిరంగ సభలాగా పెట్టి రెండు, మూడు గంటల్లో ఆడిటింగ్ కార్యక్రమాన్ని ముగించుకుంటున్నారు. కాబట్టి, గ్రామ స్థాయిలో గ్రామ సభ జరగాలి. ప్రజల ముందే ఆడిటింగ్ చేయాలి. పనులు కూడా ప్రజల ముందు పెట్టి ఆ రకంగా గుర్తించినట్లయితే బాగుంటుంది. ఇప్పటికీ కూడా మేం చాలా గ్రామాల్లో చూస్తున్నాం. 20, 30 రోజుల పాటు పని కల్పించని గ్రామాలున్నాయి. అక్కడ పనులు గుర్తించడంలో, పనులు చేయించడంలో లోపాలున్నాయి. కాబట్టి, పకడ్బందీగా ఒక మంచి కమిటీని ఏర్పాటు చేసుకుని అందరి పర్యవేక్షణలో దీన్ని సమర్థవంతంగా నడిపించినట్లయితే, ఏ ఉద్దేశం, ఏ లక్ష్యం కొరకైతే ఈ పథకం వచ్చిందో, ఆ ఉద్దేశం నెరవేరడానికి అవకాశముంటుంది. కాబట్టి, మేం చెప్పిన ప్రకారంగా మా సూచనలు పరిగణనలోకి తీసుకుని, స్టాండింగ్ కమిటీ లేక హౌస్ కమిటీ వేయండి. తరువాత మిగతా డిమాండ్స్‌కు కూడా అంగీకరించి ఆ రకంగా హౌస్‌లో ప్రకటించాలని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఈ జాతీయ ఉపాధి హామీ చట్టం ఒక అసాధారణమైన ప్రయోగం. మన దేశ చరిత్రలో అసలు ఇలాంటిది జరగలేదు. మొట్టమొదటి సారిగా పేదలందరికీ కూడా కనీసం ఉపాధి లేనప్పుడు ఉపాధి కల్పించాలి, బ్రతుకుదెరువు కోసం చేతుల్లో దండిగా డబ్బుండాలనే ఉద్దేశంతో చట్టబద్ధంగా హక్కు కల్పించాము. ప్రపంచంలోనే ఇలాంటి ఏర్పాటు జరగలేదు. ఇవాళ జాతీయ స్థాయిలో దీని కోసం ప్రతి ఏడాది రూ.40,000 కోట్లు చట్టబద్ధంగా వారు దాన్ని అలోకేట్ చేస్తున్నారు. దీనివల్లనే ఆర్థిక మాంద్యం వచ్చినప్పుడు ప్రపంచమంతా గందరగోళమున్నా కూడా గ్రామాల్లో వున్న పేదల చేతుల్లోకి ఆదాయం వెళ్లడం వల్లనే దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా నిలబడింది. మన రాష్ట్ర ప్రభుత్వాన్ని కొన్ని విషయాల్లో అభినందించాలి. మొట్టమొదటిది దేశ మొత్తంలో అతి ఎక్కువ డబ్బుని ఈ రాష్ట్రంలో ఈ పథకం కోసం వినియోగిస్తున్నాం. రెండవది, ఈ చెల్లింపులన్నీ కూడా పోస్టాఫీసుల ద్వారా చేస్తున్నాం. కంప్యూటరైజ్ చేసి, పోస్టాఫీసులను పూర్తిగా దాన్లో భాగస్వాములను చేసి నాకు తెలిసి దేశం మొత్తం మీద పోస్టాఫీసుల్లో సేవింగ్స్ అక్కౌంట్స్ ద్వారా చెల్లించేది మన రాష్ట్రం మాత్రమే. బహుశా మిగతా రాష్ట్రాలు మనల్ని అనుకరిస్తున్నాయేమో నాకు తెలియదు. అలాగే మంత్రి గారు చెప్పినట్లు సోషల్

ఆడిట్ ఏర్పాటు చేసింది కూడా మన రాష్ట్రమే. నాలుగవది మొన్ననే ఆర్డినెన్స్ ఇచ్చారు, మళ్లీ ఒక చట్టం కూడా చేశాము. ఇవన్నీ కూడా మంచి పరిణామాలు. మరి ఇవాళ ఈ నిధులు దళితులకు, ఆదివాసీలకు వాళ్ల ఆవాసాల్లో సరైన రోడ్డు సౌకర్యం కోసం వినియోగిస్తామంటున్నారు. అది మంచి ఉద్దేశమే. కానీ కొన్ని పొరపాట్లు కూడా ఆలోచించాలి. ఏ పథకమైనా అమలులో కొన్ని సాధక బాధకాలుంటాయి. మొట్టమొదటిది ప్రజాస్వామ్య ధృక్పథంతో చేయాలని చట్టం ఉద్దేశించింది. ఆ చట్ట నిర్మాణంలో నేను కీలక పాత్ర వహించాను. ప్రత్యేకంగా స్థానిక ప్రభుత్వాలకు పాత్ర కల్పించాలి, వారందర్నీ భాగస్వాములను చేయాలని గట్టిగా పోరాడి దాన్ని పెట్టించిన వాడిని నేను.

అధ్యక్షా, ఇవాళ స్థానిక ప్రభుత్వాలు లేవు. మంత్రి గారు పంచాయతీ అంటున్నారు. పంచాయతీ అంటే ఇవాళేమిటి? స్పెషల్ ఆఫీసరు. స్పెషల్ ఆఫీసర్ ఎవరు? పాపం అర్భకుడైనటువంటి ఒక ఉద్యోగి. మనం ఏం చెబితే అవి విని ఎదురుగా భయపడిపోయే ఒక ఉద్యోగి. వణికిపోయే ఒక ఉద్యోగి. కాబట్టి, ఎప్పుడైతే ప్రజాస్వామ్య పర్యవేక్షణ లేదో, పూర్తిగా క్రింది స్థాయిలో అధికారస్వామ్యమైపోతుందో అవకతవకలు, పొరపాట్లు ఖచ్చితంగా జరుగుతాయి. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణకోసం మనం ఆలోచన చేయాలి. చట్టంలో శాసన సభ్యుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఉద్దేశించకపోవచ్చు, కానీ జిల్లా స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో శాసన సభ్యులను సంప్రదించడం అదేమీ తప్పుకాజాలదు.

మ.1.00

రెండవది ఎక్కడ ఈ పనులను మనం చేపట్టాలనే విషయంలో ముఖ్యంగా దళిత ఆవాసాలకి రోడ్ల నిర్మాణంలో ఆర్బిట్రరీగా హైదరాబాద్ నుంచే వస్తున్నట్లు నాకు అనిపిస్తున్నది. దీనిలో ఈ పక్షం గానీ ఆ పక్షంగానీ నాకు తెలిసినంత వరకు శాసన సభ్యుల ప్రమేయం ఏమీ లేదు, శాసన సభ్యులకు ఏమి తెలియదు. మండలంలో ఒకటో రెండో గ్రామాలు చెప్పేస్తున్నారు, హైదరాబాద్ నుంచి వచ్చేస్తున్నాయి అంటున్నారు. అదేమంటే ఎన్ని పని దినాలు జనరేట్ అయ్యాయో దానిని బట్టి అంటున్నారు, ఆ గొడవలు మనకు అర్థం కావు. జనానికి ఉన్న అవసరం ఒక చోట ఉంది, హైదరాబాద్ నుంచి ఆదేశాలు మరో చోటుకు ఉంటున్నాయి. ఈ ఆర్బిట్రరీనెస్ని తీసేసి, రేషనల్గా స్థానిక అవసరాలను బట్టి, అక్కడి దళిత జనాభా ప్రాతిపధికగా, అక్కడ ఉన్న రోడ్ల పరిస్థితిని బట్టి, ఎక్కువ మంది ప్రజానీకానికి ఎక్కడ అన్యాయం జరుగుతుంది? వంటి అంశాలను బట్టి నిర్ణయించే విధంగా స్థానికంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కూర్చోని నిర్ణయం చేయకపోయినట్లైతే ఇది పూర్తిగా రసాభాస అయిపోతుంది.

మూడవది, నేను ఇంతకు ముందే మనవి చేశాను, చాలా మందికి బాధ కలగవచ్చు. ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి, వెనుకబడిన జిల్లాలకు న్యాయం జరగడం లేదు. అనే భావం రాష్ట్రంలో బలంగా ఉన్నప్పుడు, ఇంత పెద్ద పథకం శాశ్వత ప్రాతిపధిక పైన ఇన్ని వేల కోట్ల రూపాయలు వస్తున్నప్పుడు,

ఖచ్చితంగా వెనుకబాటుతనాన్ని ప్రాతిపదికగా తీసుకొని మొట్టమొదట డబ్బును అటు పంపించడానికి మనం కొంత స్వార్థాన్ని త్యాగం చేయాలి. లేకపోతే కాలక్రమేణ దీని cumulative impact రాష్ట్ర రాజధాని మీద, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీద, వెనుకబాటుతనం మీద పడుతుంది. అందుకని, దయచేసి పార్టీలకు అతీతంగా పెద్ద మనస్సు చేసుకుందాం, ఎక్కువ డబ్బుని వెనుకబాటుతనం ఉన్న ప్రాంతాల్లో, వ్యవసాయాభివృద్ధి జరగని ప్రాంతాల్లో, గ్రామీణ బీదరికం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో, నిరుపేదలైన కూలీలకు ఉపాధి దొరకని ప్రాంతాల్లో, ప్రత్యేకంగా కేటాయించకపోయినట్లయితే, అసెట్స్ కోసం మాత్రమే చేసినట్లయితే దీర్ఘకాలంలో సమస్య అవుతుంది.

నాలుగవది, అసెట్స్ సరిగ్గా క్రియేట్ కావడం లేదు. మనం ఎంత చెప్పుకున్నా ఖచ్చితంగా దీని వల్ల రాష్ట్రానికి జరగ వలసిన ప్రయోజనం అనుకున్నంత జరగడం లేదు. కేవలం బీదల చేతిలోకి డబ్బులు ఎక్కువగా వెళ్లుతున్నాయి గానీ అసెట్స్ నిర్మాణం లేదు.

అయిదవది, క్రింది స్థాయి అధికారులకు చాలా పెద్ద ఎత్తున డబ్బులిస్తున్నాం. డెప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌కి రూ.5 లక్షలంటే బహుశా మరే ఇతర శాఖల్లో అంత అధికారం ఉండదు. ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌కి రూ.25 లక్షలు, ఎస్.ఇకి రూ.50 లక్షలు, హైదరాబాద్ నగరపాలక సంస్థ కమీషనర్ చేతిలో ఉన్న అధికారం రూ.20 లక్షలు, అలాంటిది మీరు జిల్లాలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌కి హైదరాబాద్ మున్సిపల్ కమీషనర్ కంటే ఎక్కువ ఇచ్చారు. ఇది చిన్న విషయం కాదు. అంత ఉన్నప్పుడు, దానికి సరైన పర్యవేక్షణ లేకపోతే కచ్చితంగా తప్పులు జరుగుతాయి. మనందరం పరిపాలనలో అంతో ఇంతో అనుభవం ఉన్నవాళ్లమే, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ స్థాయిలో రూ.25 లక్షలు, డెప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌కి స్థాయిలో రూ.5 లక్షలు, ఎస్.ఇకి రూ.50 లక్షలు అంటే చిన్న విషయమేమి కాదు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలంతా కోరుతున్న డిమాండును మేమంతా ఏకగ్రీవంగా చెబుతున్నాం.

మొట్టమొదటది, ఎక్కడైనా పొరపాట్లు జరిగినట్లు నిర్దిష్టంగా శాసన సభ్యులు మీ దృష్టికి తీసుకొచ్చినట్లయితే, దయచేసి రాజకీయాలకు తావు లేకుండా దానిని రెక్టిఫై చేయడానికి సిద్ధపడండి, ప్రభుత్వం నుంచి నిర్దిష్టమైన హామీనివ్వండి, ఆ హామీని చిత్తశుద్ధితో అమలు చేయండి, దాని వల్ల అందరికీ మంచి పేరొస్తుంది. ప్రతి ఏడాది ఒక్కొక్క నియోజక వర్గానికి రూ.30 కోట్లంటే చిన్న విషయమేమి కాదు. 25 ఏళ్ల క్రితం నేను జిల్లా కలెక్టర్‌గా పని చేసినప్పుడు, జిల్లా మొత్తానికి కలిపి రూ.10 కోట్లు వస్తే, ఆకాశం వంక చూసేవాళ్లు పది కోట్లు వచ్చాయని. ఈ రోజున నియోజక వర్గానికి రూ.30 కోట్లు వచ్చే అవకాశం ఉంది.

(అంతరాయం)

అలా కాదండీ, ఉపాధి హామీ చట్టం క్రింద రూ.7,500 కోట్లు ఖర్చు పెడుతున్నాం. 50 నుండి 60 వరకు పట్టణ ప్రాంతాలకు సంబంధించిన నియోజక వర్గాలున్నాయి. అవికాకుండా 240 పైన గ్రామీణ ప్రాంతాల నియోజక వర్గాలు ఉన్నాయి. మనం రూ.7,500 కోట్లు ఖర్చు పెడుతున్నామని చెప్పుకుంటున్నాం, అంటే ఒక్కొక్క నియోజక వర్గానికి ఏడాదికి రూ.30 కోట్ల వరకు సగటున ఖర్చు చేయాలి. అంత పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నప్పుడు, దాని మీద నియంత్రణ సరిగ్గా లేకపోతే, దానికి చెడ్డ పేరు వస్తే, దాని వల్ల రాష్ట్రానికి పూర్తి ప్రయోజనం, శాశ్వత ప్రయోజనం చేకూరక పోయినట్లయితే చరిత్రలో గొప్ప అవకాశాన్ని జారవిడుచుకుంటాం. కాబట్టి, పొరపాట్లు ఏమైనా వచ్చినట్లయితే, ఇంత పెద్ద పథకంలో కచ్చితంగా పొరపాట్లు దొర్లుతాయి. మనం ఎంత మంచివాళ్లమైనా, ఎంత చిత్తశుద్ధి ఉన్నప్పటికీ పొరపాట్లు జరగడం సహజం. దానిని మనం నెగెటీవ్‌గా భావించాల్సిన పని లేదు. ఆ పొరపాట్లను వెంటనే సవరించడం కోసం యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకొని, ఆ బాధ్యతలను ప్రభుత్వం, మంత్రిగారు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రెండవది, ప్రతి జిల్లాకి ఒక ఉన్నతాధికారిని జిల్లా ఆంబుడ్స్‌మెన్‌గా ఏర్పాటు చేయండి. ప్రతి జిల్లాలో ఆంబుడ్స్‌మెన్‌ని నియమించాల్సిందిగా కోరుతూ పరిపాలనా సంస్కరణల సంఘంలో మేము నివేదికలిచ్చాం. ఇప్పుడు గ్రీవెన్స్ రెడ్రెసెల్ చట్టంలో దాని కోసం ఏర్పాట్లు చేస్తున్నాం, పార్లమెంటరీ కమిటీ కోరిన కారణంగా మేమే ఆ చట్టాన్ని రూపొందిస్తున్నాం. ఆ చట్టం కూడా త్వరలో పార్లమెంటులో వస్తుంది. ఆ చట్టం ఎలాగో వస్తుంది గనుక, అంతకంటే ముందు ఆంధ్రప్రదేశ్‌లో కొంచెం ముందుగ చొరవ తీసుకొని జిల్లాకొక ఆంబుడ్స్‌మెన్‌ని, జిల్లాలో ఉన్న సమర్థులైన నీతిమంతులైన సీనియర్ అధికారులను నియమించి, వారికి ప్రధానంగా రూరల్ డెవలప్‌మెంటు, ఉపాధి హామీ పథకం విషయంలో అవకతవకలు లేకుండా ఎక్కడైనా కంప్లెయింట్స్ ఉంటే వెంటనే పరిష్కరించుకునే విధంగా ఏర్పాటు చేయండి.

మూడవది, సభాపతిగా మీరు రాష్ట్ర ప్రభుత్వం కూడా సభా సంఘాలను, స్థాయి సంఘాలను శాశ్వత ప్రాతిపదికన సబ్జెక్ట్ కమిటీలను ఏర్పాటు చేయాలనే కోరికతో ఉన్నారు కాబట్టి, ప్రభుత్వంతో సంప్రదించి దానిని వేగిరపరచి, ప్రభుత్వం కూడా సిద్ధపడి, ఎంత వీలైతే అంత వేగంగా, దీనికి ప్రాధాన్యతనిచ్చి, ఈ సభా సంఘం పార్టీల ప్రమేయంతో కాకుండా, నిజంగా ఈ పథకం సద్వినియోగం కావడానికి ఏమి చేయాలనే విషయంలో నిరంతరం ఆలోచించే అవకాశం ఉంటుంది. దాని వల్ల ఈ ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా రాష్ట్రంలో నిర్వహించుకోగలుగుతాం. ఈ మూడు డిమాండ్ల విషయంలో ప్రభుత్వం ముందుకు వస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ బండారు సత్యానందరావు (కొత్తపేట)ః అధ్యక్షా, జాతీయ ఉపాధి హామీ పథకం చాలా గొప్ప పథకం. అటువంటి మంచి కార్యక్రమాన్ని అందరూ బాగా వినియోగించుకొని, రాష్ట్ర ప్రజానీకానికి గ్రామాలకు ఇంకా ఉపయోగ పడే విధంగా ఆ పథకాన్ని నడిపించుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉంది. ఈ పథకం పకడ్బందీగా అమలయ్యేలా మనం చూడాలి. పథకంలో ఏవైనా చిన్న చిన్న లోపాలుంటే వాటిని తప్పు పట్టడం కాకుండా, ఆ లోపాలను ఏ విధంగా సవరించుకోవాలి, నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా, ఈ పథకాన్ని పకడ్బంగా అమలు చేయడం కోసం నిబంధనలు ఏమైనా మార్చుకోవాలా అనే విషయాలను, ప్రభుత్వ పరంగా ఈ పథకాన్ని బాగా విజయవంతంగా నడిపించుకునే విధంగా చూడాలి.

శ్రమ శక్తి సంఘాల్లో ఎస్సీ, ఎస్టీలను భాగస్వాములను చేసే పథకం, వేల కోట్ల రూపాయలను ఉపయోగించి

రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి అనేక కార్యక్రమాలు చేపట్టడానికి, ముందుగా మాట్లాడిన పెద్దలు చెప్పినట్లుగా, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సిమెంటు రోడ్లు, అన్-కనెక్టెడ్ హ్యాబిటేషన్స్ గానీ ఇటువంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం ఈ పథకం ద్వారా చేపట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమాలన్నింటినీ గ్రామ సభల ద్వారా నిర్వహించుకునే విషయంలో పొరపాట్లు జరిగి ఉంటే, సోషల్ ఆడిట్ గురించి ఉదయం చర్చ వచ్చింది, ఆ చర్చ జరిగిన సందర్భంలో కొన్ని అవకతవకలు జరిగినట్లు గమనించడం జరిగింది. ఇటువంటి వాటి విషయంలో ఏ విధంగా చర్యలు తీసుకోవాలనే విషయంలో మొన్న ఈ మధ్యనే ఒక బిల్లును కూడా ఆమోదించడం జరిగింది. సంచార న్యాయ స్థానాల ద్వారా దీనికి సంబంధించిన కేసుల మీద ఎక్కడికక్కడ చర్యలు తీసుకోవడం, వీటన్నింటిని కూడా దృష్టిలో పెట్టుకొని, ఈ రోజు రాష్ట్రంలో సోషల్ ఆడిట్‌ను నిర్వహించుకుంటున్నాం. సోషల్ ఆడిట్ విషయంలో మన దేశంలో ఉన్న ఇతర రాష్ట్రాల వారు కూడా మన రాష్ట్రాన్ని మాదిరిగా తీసుకొని అమలు చేస్తున్నాయి. ఈ పథకం ద్వారా వేల కోట్ల రూపాయలను మన రాష్ట్రానికి తెచ్చుకొని, కార్యక్రమాలను చేసుకోవడానకి, వ్యవసాయన్ని కూడా అనుసంధానం చేయాలనే మాట అందరూ మాట్లాడుతున్నాం. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా తీర్మానం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ విధంగా ఏ విధమైన కార్యక్రమాలను మనం చేపడుతున్నామో, ఆ కార్యక్రమాలన్ని ఇంకా పకడ్బందీగా అమలు జరిగేలా చూసుకోవాలి. అంతేగానీ, రాజకీయ వివాదాలు, అభివృద్ధి జరగకుండా ఉండే విధంగా దీనిని భావించడాన్ని ప్రజానీకం హర్షించరు.

ఈ పథకంలో అవినితి ఉంటే, ఆ అవినీతిని ఏ విధంగా తగ్గించాలనే విషయంలో సోషల్ ఆడిట్ పని చేస్తుంది. అలాగే, సంచార న్యాయ స్థానాలు వస్తున్నాయి, అలాగే ఆంబుడ్స్‌మెన్ విధానాలను తీసుకువస్తే బాగుంటుందని జయప్రకాశ్ నారాయణ్ గారు కూడా చెప్పడం జరిగింది. ఈ పథకం

అమలులో ఎస్సీలు, ఎస్టీలు, శ్రమ శక్తి సంఘాలను భాగస్వాములను చేయడానికి, ప్రోత్సహించడానికి ఈ పథకంలో ఉపయోగపడుతుంది. ఈ పథకం అమలులో ఇంకా ఏవైనా తప్పులుంటే ఆ తప్పులను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి, ఈ పథకాన్ని ఇంకా బాగా నిర్వహించడం కోసం, ఈ పథకాన్ని బాగా అమలు చేసుకోవడం కోసం చర్యలు తీసుకోవాలి తప్ప, ఈ పథకాన్ని నీరు కార్చేవిధంగా, తప్పుపట్టే విధంగా ఎవరు కూడా మాట్లాడకూడదనే విషయాన్ని మీ ద్వారా తెలియజేసుకుంటూ, ఈ కార్యక్రమాలు ఇప్పటికే వెనుకబడుతున్నాయి, ఈ పథకాన్ని అమలు చేసి ముందుకు తీసుకువేళ్లే విషయంలో, హడావుడిగా కొన్ని కార్యక్రమాలను చేపట్టడం వలన కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఇందాక జయప్రకాశ్ నారాయణ్ గారు కూడా చెప్పడం జరిగింది.

మ.1.10

ఎస్సీ, ఎస్టీ కాలనీలలో కూడా పని దినాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయించడం వల్ల నిజంగా ఎస్సీలు ఎక్కువగా ఉన్న గ్రామాలలో పనులు చేపట్టలేని పరిస్థితిని శాసనసభ్యులుగా మనమందరం గమనించాం. అటువంటి వాటి విషయంలో ప్రస్తుతం స్థానిక సంస్థలకు ప్రతినిధులు లేరు కాబట్టి ప్రజాప్రతినిధులతో చర్చించి గ్రామస్తుల ద్వారా కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటూ, ఈ పథకాన్ని విజయవంతం చేయాలని సభ దృష్టికి తీసుకొస్తూ ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

శ్రీ పేర్ని వెంకట్రామయ్య(మచలీపట్నం)ః అధ్యక్షా, బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి కిరణ్‌కుమార్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రభుత్వంపై ప్రతిపక్షాలు గానీ లేదా ఎవరు ఏ సమస్యలతో ప్రభుత్వంలో లోపం ఎత్తి చూపినా కూడా దాని మీద చర్చించి లోపాలుంటే సరిచేసుకోవడానికి సంసిద్ధత వ్యక్తం చేయడమే కాకుండా దానిని ఆచరణలో పెడుతూ ప్రతి అంశంలో మీ ద్వారా చర్చ జరుగుతోందని గమనించాలని కోరుతున్నాను. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ గ్రామాలలో సోషల్ ఆడిట్ జరగలేదని కేవలం మండలాలలో జరుగుతోందని చెప్పారు. అది అవాస్తవం. ఎవరైనా ఏదైనా సభ్యులు స్పెసిఫిక్‌గా..

(అంతరాయం)

కేటగారికల్‌గా ఫలానా గ్రామంలో.....

(అంతరాయం)

నేనెవరినీ నిందించడం లేదు, తప్పు పట్ట లేదు. చంద్రబాబు నాయుడు గారు తప్పు మాట్లాడుతున్నారని నేనడం లేదు. వారు చెప్పిన దాంట్లో కూడా... ఇలా జరుగుతుందని, అలా

జరుగుతుందని వారి వెనకాల ఉన్న సభ్యులు ఎవరో ఫీడ్ బ్యాంక్ ఇచ్చి ఉంటారు. చంద్రబాబు నాయుడు గారు తప్పు అన్నారని నేననడం లేదు. నాలాంటి సభ్యులెవరో వెనకనుంచి చెవిలో చెప్పినందుకు మాట్లాడుతున్నారు. ఎక్కడైనా ఏ గ్రామంలో అయినా, ఏ హామ్లెట్‌లో అయినా లేక హ్యాబిటేషన్‌లో అయినా పని జరిగిన చోట సోషల్ ఆడిట్ జరగలేదని స్పెసిఫిక్‌గా వారు మంత్రి గారి దృష్టికి మీ ద్వారా అందించమనండి.

(అంతరాయం)

నన్ను చెప్పనివ్వండి. అధ్యక్షా, దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టండి.

( తెలుగుదేశం సభ్యులు శ్రీ పి.కేశవ్‌చే అంతరాయం)

MR.SPEAKER: Leave it at that.

శ్రీ పేర్ని వెంకట్రామయ్యః అధ్యక్షా, కేశవ్ గారి లాగా నేను రోజూ మాట్లాడాలని రాను. అవకాశం తీసుకొని మాట్లాడదామనుకున్నాను. ఏమైనా లోపాలుంటే తప్పకుండా మా ప్రభుత్వానికి మీ ద్వారా, మంత్రి ద్వారా అందించమనండి. పనుల్లో లోపాలు ఉంటే, పనులు సరిగ్గా జరగకపోతే వారిని తొలగించమని, ఆర్థికపరమైన అక్రమాలు జరిగితే జైలులో పెట్టించడం జరగకపోతే మా చిత్తశుద్ధిని శంకించండి, మమ్మల్ని నిలదీయండి, అంతే గాని వేగ్‌గా మాట్లాడడం, బురదజల్లే కార్యక్రమం చేయవద్దని కోరుతున్నాను.

(అంతరాయం)

ఇలాంటి కార్యక్రమం ఒకటి గతంలో అనగా 2001 ఆగస్టు, సెప్టెంబర్‌లో పనికి ఆహార పథకం ప్రారంభమైంది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సూచనలు సలహాలు, ఆమోదంతో వారు చెయ్యి ఎత్తితే నిలబడి, చెయ్యి దించితే కూర్చొనే అప్పటి కేంద్ర ప్రభుత్వం పనికి ఆహార పథకాన్ని ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం అందించే రైస్ కాంపొనెంట్ యాభై శాతం రాష్ట్ర ప్రభుత్వాలు యాభై శాతం క్యాష్ కాంపొనెంట్‌తో అప్పుడు కరవు ఉందని పెద్ద కార్యక్రమం చేపట్టారు.

(అంతరాయం)

వినండి. ఆ కార్యక్రమం ఆగస్టులోనో, సెప్టెంబర్ లోనో ప్రారంభించారు. దానిలో పారదర్శకత కోసం మార్గదర్శకాలు జారీ చేశారు. పనికి ఆహార పథకం అమలులో పనులు ప్రారంభించడానికి, పరిపాలనా అనుమతి కోసం కరవు ఉన్న చోట పనికి ఆహార పథకంలో పనులు చేపట్టడానికి అన్ని

రాజకీయ పక్షాలను కూర్చోబెట్టి కలెక్టర్ గారు వర్క్స్ ఫైనల్ చేసి పరిపాలనా అనుమతి ఇస్తారని బ్రహ్మాండమైన మార్గదర్శకాలను తయారుచేసి ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చారు. ఆ తర్వాత వెంటనే 20.9.2001న మరలా మాడిఫై చేసి గైడ్‌లైన్స్ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కాదు, ఆయా గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచుల స్థాయిలోనే నిర్ణయం తీసుకొని ఆయనే పరిపాలనా అనుమతి ఇస్తారని సెప్టెంబర్ 5న వారికి అధికారం అప్పగించడం జరిగింది. 5వ తేదీన అసెంబ్లీలో పేపర్లు ప్రవేశపెట్టారు. మరలా 20.9.2001న ప్రవేశపెట్టిన గైడ్‌లైన్స్‌ను మరలా మార్చి సర్పంచ్ ఒక్కరే కాదు, సర్పంచ్‌తోబాటు ఇన్‌ఛార్జి మంత్రి గారు పనులు ఫైనల్ చేసి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చే అధికారం ఉందని చెప్పారు. ఇన్‌ఛార్జి మంత్రి గారు ఎక్కడ ఉంటారు? వారు జిల్లాలో ఉండరు. తరవాత అది కూడా కాదన్నారు.

(అంతరాయం)

నేనేమీ తప్పు అనలేదు. 20.10.2001న ఇంకొక జీవో ఇచ్చారు. ఇన్‌ఛార్జి మంత్రి కాదు జిల్లాలోని మంత్రిగారు ఫైనలైజ్ చ్‌సి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తారని మరలా ఉత్తర్వులు ఇచ్చారు. ముందు జిల్లా కలెక్టర్ గారు అన్ని రాజకీయ పక్షాలను పిలిచి పనులు మంజూరుకు అనుమతులు ఇస్తారని చెప్పారు. వెంటనే పది రోజులకు జిల్లా కలెక్టర్లు కాదు సర్పంచులకు అధికారమిస్తున్నామని చెప్పారు. మరలా సర్పంచులు కాదు ఇన్‌ఛార్జి మినిస్టర్‌కు అధికారమిస్తున్నామని అన్నారు, తరవాత ఇన్‌ఛార్జి మంత్రికి కాదు జిల్లా మంత్రికి ఉందంటూ అంత పారదర్శకంగా ఉత్తర్వులిచ్చారు.

(అంతరాయం)

నేను ఆన్ రికార్డ్ చెబుతున్నాను. నేను నా సొంతంగా మాట్లాడడం లేదు. తప్పు సమాచారం ఇవ్వడం లేదు. కావాలంటే సమాచారం అంతా మీకు అందజేస్తాను. ఇక్కడ కూర్చున్నప్పుడు ఒకరకమైన పరిపాలన, ఒక ఆలోచన, అక్కడకు వెళితే మరో రకమైన ఆలోచన. నేను చిన్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను. బియ్యం అక్రమాల గురించి అప్పుడు పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా వార్తలు వచ్చాయి. బియ్యం మిల్లులకు వరం పనికి ఆహార పథకం. ఆరోజు సైకిళ్ల మీద తిరిగిన కార్యకర్తలు హీరో హోండాల మీద, హీరో హోండాల మీద తిరిగే వారు మారుతి కార్లు కొన్నారన్న సంగతి మనకు తెలియదా? మనమే కదా భుజం తట్టి ప్రోత్సహించింది.

(అంతరాయం)

నేను తప్పు మాట్లాడడం లేదు. ఇంకొక చిన్న విచిత్రం ఉంది. ఎక్కడైనా మనం ధాన్యం నూర్చి లారీలలో రైస్ మిల్లులకు పంపిస్తే బియ్యం వస్తాయి, బియ్యం లారీలు పట్టుకుంటే బియ్యం వడ్ల గింజలుగా

మారిపోయిన పరిస్థితి ఎపుడు వచ్చిందంటే వారి పాలనలోనే జరిగింది. ఇన్ని విచిత్రాలు ఎక్కడా జరగలేదు. ఇన్ని విచిత్రాలు మనం చేసి.........

(అంతరాయం)

చివరగా వినండి. సుబ్బారాయుడు, వెంకయ్య, పుల్లయ్య వస్తారు, పోతారు. అప్పుడు పరిపాలన సాగించింది చంద్రబాబు నాయుడు గారు. సుబ్బారాయుడు గారు సొంతంగా చేశారా?

MR.SPEAKER: You should not take the name of a person who is not here in this House. Let us be very firm.

SRI PERNI VENKATRAMAIAH: Sorry Sir. I am withdrawing Sri Subbarayudu's name. దురదృష్టమేమిటంటే ఇంతవరకు మైకు అనుమతి ఇచ్చిన వారు మాట్లాడితేనే వినపడేవి. గానీ ఇవాళ హైటెక్ మైకులు కావడంతో వారు మాట్లాడిన మాటలు కూడా రికార్డు అవుతున్నాయి. సిడి ఆన్ చేసి వింటే ఆ పేర్లు అన్నీ కూడా వినపడతాయి. ఏదైనా సరే వారిని కోరేదేమంటే మీరు ముందు మీ అంతరాత్మను ప్రశ్నించుకోండి. ఈ ప్రభుత్వం మీరు ఎటువంటి సూచనలు చేసినా పరిగణనలోకి తీసుకుంటుంది. మేం పాటించే విధానంలో లోపాలు ఉంటే, తప్పులు ఉంటే చెప్పండి. కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం, మంత్రివర్గం సరిచేసుకునేందుకు సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. దయచేసి కేవలం రాజకీయం కోసం బురదజల్లే కార్యక్రమాలు చేయవద్దు. బృహత్తర కార్యక్రమంలో వేల కోట్ల రూపాయలు ప్రజలకు అందించే కార్యక్రమం జరుగుతున్నది. అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు బ్రహ్మాండమైన జన్మభూమి కార్యక్రమం చేశారు.

(అంతరాయం)

రిలేటెడ్ అంశమే చెబుతున్నాను. ఎవరైనా మూడవ వంతు ఖర్చు భర్తిస్తే ఆ లొకాలిటీలో మిగిలిన రెండు వంతులు ప్రభుత్వం ఇచ్చి రోడ్లు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించారు. అవి ఎవరికి కల్పించారంటే డబ్బున్నవారికి, అగ్రవర్ణాలకు తప్ప దళితులకు జరగలేదు. దళితులు డబ్బులు చెల్లించలేరు కాబట్టి వారు వారి కాలనీల్లో సిమెంట్ రోడ్డు చూడ లేదు. ఈ ప్రభుత్వం కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో సిమెంట్ రోడ్డు దళితవాడలకు, సందు గొందులకు చేపట్టే కార్యక్రమం మేం చేపట్టాం. మమ్మల్ని భుజం తట్టి ప్రోత్సహించాల్సింది పోయి బురదజల్లే కార్యక్రమం చేయవద్దని కోరుతున్నాను. మా కార్యక్రమాలలో ఏమైనా తప్పులుంటే సూచనలు చేయండి, మా అడుగులో తప్పులుంటే చెప్పండి సరిచేసుకుని ముందుకు వెళ్లడానికి కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.20

MR.SPEAKER: Please co-operate. I want the Members to co-operate. We are trying to improve the system. Yes, Chandrababu Naidu Garu.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను అనుకున్నాను. నేను కంపేర్ కూడా చేయకుండా ఇదే విషయంలో మాట్లాడాను. అదే విధంగా మా సభ్యులంతా కూడా కన్‌ఫైండ్‌గా ఉపాధి హామీ పథకం గురించి మాట్లాడారు.

పేర్ని వెంకట రామయ్య (నాని) అయితే, ఆయనకు గ్రామీణ ప్రాంతం కూడా లేదు. ఎక్కడ ఉపాధి హామీ అంటే కూడా తెలియని వ్యక్తి, ఇవాళ మాట్లాడే పరిస్థితికి వచ్చాడు.

శ్రీ పేర్ని వెంకట రామయ్య: మాకు గ్రామీణ ప్రాంతం ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:ఉంటే సంతోషం. నాలుగు గ్రామాలుంటే ఉండొచ్చు. మీది మునిసిపాలిటి. I appreciate you. O.K. నీవు బ్రహ్మాండంగా అధ్యయనం చేసుకోవచ్చు. సంతోషం, కూర్చోండి.

(ట్రెజరీ బెంచెస్ నుంచి ప్రసంగానికి అంతరాయం)

ఆయనను అభినందిస్తున్నాను. ఆయన స్టడీ చేసి ఉంటే, సంతోషం. O.K. Excellent.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

MR.SPEAKER: Please co-operate.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అది కాదు అధ్యక్షా, జాతీయ ఉపాధి హామీ పథకం దేశం అంతా కూడా అమలుచేసిన కార్యక్రమం. ఆ రోజు ఏదైతే పనికి ఆహార పథకంలో కరువు వస్తే రూ.5,000 కోట్ల రూపాయల విలువ చేసే 55 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రాష్ట్రానికి తీసుకువచ్చి ఏ జిల్లాలో కూడా కరువు లేకుండా చేసిన ఘనత ఆనాటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానిది. ఆ రోజు ట్రాన్స్‌పరెన్సీ కోసం ప్రయత్నించాం. ఈ రోజుకు కూడా మీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లంతా నేను ఎక్కడకు వెళ్లినా నాకు చెబుతున్నారు. మీరు ఆరోజున ప్రారంభించిన కార్యక్రమం వల్ల మాకు మంచి పేరు వచ్చిందని, మేం సంతోషడుతున్నామనే విధంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు చెప్పుకునే పరిస్థితి వచ్చింది. జన్మభూమి కార్యక్రమంలో కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీలు అనే తేడా లేకుండా, ఎక్కడ కూడా విభేదాలు లేకుండా ఆ కార్యక్రమాన్ని సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిపించిన ఘనత ఆనాటి తెలుగు దేశం పార్టీకి దక్కింది. మీరు రూ.18,000 కోట్లు ఉపాధి హామీ పథకానికి ఖర్చు చేశారు. ఆనాడు మేం రూ.4,500 కోట్లు పనికి ఆహార

పథకానికి ఖర్చు చేశాం. నేను ఛాలెంజ్ చేస్తున్నా. ఈ రోజు గ్రామాలకు గానీ ఎక్కడికైనా పోదాం. ఆరోజు వేసిన సిమెంట్ రోడ్లు, ఆరోజు పెట్టిన వాటర్ స్కీమ్స్ ఆనాడు మేం చేసిన పనులు అట్లే ఉన్నాయి తప్ప, ఈ నాడు మీరు కొత్తగా చేసింది ఏమి లేదు. మీరు ఖర్చు చేశామని చెబుతున్న రూ.18,000 కోట్లతో రాష్ట్రంలో ఎక్కడా ఒక పని కూడా కాలేదు. ఇది యదార్థం. మీకేమైనా ధైర్యం ఉంటే రండి పోదాం. రాష్ట్రంలో ఏ ఊరికైనా సరే చెప్పండి, పోదాం. చూపిస్తాను. మీరు ఎక్కడ కూడా పనులు చేయలేదు. ఆ రోజు మీరు మమ్మల్ని అన్నారు. కానీ, రాబందుల మాదిరిగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మీరు దోచుకున్నారు. ఇది యదార్థం. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. అందుకనే, నేను ఎప్పుడు కూడా సబ్జక్ట్ వరకే కన్‌ఫైన్ అవుదామనుకుంటే, వాళ్లు సబ్జక్ట్ కాదని వచ్చారు. ఆ రోజు జరిగిన పనులకు, ఈ రోజు జరుగుతున్న పనులకు ఏ మాత్రం కూడా పోలిక లేదు. ఆనాడు మేం ట్రాన్‌పరెన్సీని తీసుకువచ్చాం. జిల్లా స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలను నిర్వహించాం. మండల స్థాయిలో కూడా సమావేశాలను నిర్వహించాం. ఆనాటి ముఖ్యమంత్రి, రాజశేఖర్ రెడ్డి గారు కూడా పనికి ఆహార పథకం క్రింద వారి పొలాలకు రోడ్లు వేసుకున్న విషయాన్ని మరొకసారి నేను గుర్తు చేస్తున్నాను. ఆయనే ఇదే హౌస్‌లో ఒప్పుకున్నాడు. ఇదే సీట్లో ఆయనే ఒప్పుకున్నాడు. ఆ విధంగా మీరు కూడా పనులు చేసుకొని, మళ్లీ మీరు ఈ విధంగా మాట్లాడే పరిస్థితికి వచ్చారు. ఆ రోజు "యాస్కీ వ్యవస్థలు" ఏర్పాటుచేసి, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీకిచ్చి, రాండమ్ క్రింద పది శాతం పనులను కూడా తనిఖీ చేయించి , రాజకీయాలకు అతీతంగా ఎవరు తప్పు చేసినా, ఆ రోజున చర్యలు తీసుకున్నాం. తొమ్మిది సంవత్సరాలు ట్రాన్స్‌పరెంట్‌గా పరి పాలనను అందించాం. సమర్థవంతమైన పాలననందించాం. ఈ రోజు మీ పరిపాలన చూస్తే, ఏ.సి.బి., సి.బి.ఐ., ఎక్కడ చూసినా మాఫియాల రాజ్యం. ఈ రోజున మీరు చూస్తున్నారు. ఒకటి కాదు, రెండు కాదు ఈ రోజున అన్నింటిలో అవినీతి, భూముల కుంభకోణం, గనుల కుంభకోణం, జలయజ్ఞం ధన యజ్ఞం చేయడం, అందరూ ఇప్పుడు జైళ్లో ఉండే పరిస్థితి వచ్చింది. మీరు కూడా ఇదే మాదిరిగా ప్రవర్తిస్తే, ఈ జాతీయ ఉపాధి హామీ పథకంలో మీరు కూడా మళ్లీ ఇరుక్కోవడం ఖాయం, మీరు కూడా జైలుకు వెళ్లడం ఖాయం. దయచేసి అర్థం చేసుకోండి. మేం చెప్పిన ప్రపోజల్స్ వినండి. విని న్యాయం చేయండి. అవినీతికి ఆస్కారం లేకుండా చేయమంటున్నాం. మీరేదో కావాలని మాట్లాడుతున్నారు. ఆనాడు సైకిల్ మీద తిరిగేవాడు, హీరోహోండా కొన్నాడని మాట్లాడుతున్నారు. కానీ, ఈ నాడు మీరు హెలికాప్టర్ కొన్నారు, ప్యాలెస్‌లు కట్టారు. రాష్ట్రాన్ని దోచుకున్న మీరు ఈ మాటలు మాట్లాడడానికి అర్హత కూడా లేదు. తెలుగు దేశం పార్టీ అడ్మినిస్ట్రేషన్ గురించి మాట్లాడే అర్హత మీకు లేదు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. మీరంతా ఇంకా స్టూడెంట్స్ స్థాయి దగ్గరే ఉన్నారు. మీకు పాలన చేయడం తెలియదు. ప్రజల నాడీ తెలియదు. అలాంటి మీరు మాట్లాడితే ఒప్పుకునే పరిస్థితి లేదు. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఇష్యూకొస్తే, ఇష్యూకు రండి. మీరు సబ్జెక్టును డిబేట్ చేయాలంటే కుదరదు. మీరు చేసే ఈ పాలన, ఏ మాత్రం కూడా తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ పరిపాలనకు పోలికే లేదు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాల్సిందిగా కాంగ్రెస్ పార్టీని నేను హెచ్చరిస్తున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: Please sit down. Yes. Minister for Rural Development.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవనీయులు, చంద్రబాబు నాయుడు గారు అసెంబ్లీ సమావేశాల్లో ప్రతి రోజు కాంగ్రెస్ వాళ్లను తిట్టకుండా, ఆయన నిద్రపోయేట్టు లేదు. వారు ఏదో విధంగా, వారి స్థాయిని మరచిపోయి మాట్లాడుతుంటాడు. వారంటే నాకు చాలా గౌరవం. వారి స్థాయిని నేను చాలా పెద్దగా ఎప్పుడూ ఊహిస్తుంటాను. ఎందుకంటే, ఆయనే ఆనాడు కేంద్రంలో, రాష్ట్రంలో సుదీర్ఘకాలం చక్రం తిప్పాడు. చాల మంచి పనులను చేశారనే మాటలను నేను కూడా వింటున్నాను. కానీ, మీ స్థాయిలో ఆ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. విప్, నాని గారు జూనియర్ సభ్యుడు. కానీ, నాని ఒక అబ్జర్వేషన్ చెప్పాడు, మీకంటే కూడా చాలా చిన్న సభ్యుడు, చెప్పిన దాన్ని మీరు స్పోర్టివ్‌గా తీసుకొని, అట్లా కాదని చెబితే బాగుంటుంది కదా! అలాగాకుండా, తిట్టడమనేది, లేకుంటే ఒక ఆరోపణ చేసి, బురదజల్లడమనేది, ప్రభుత్వాన్ని నిందించడమే ఒక బాధ్యతగా, ఒక ఆలోచనగా పెట్టుకుని, ప్రతి నిత్యం ప్రభుత్వాన్ని తిడితే గానీ మీరు నిద్రపోనటువంటి ఒక అలవాటును మీరు అలవరచుకున్నారు. అది మీకు మంచిది కాదని నేను మీ ద్వారా గౌరవ ప్రతిపక్ష నేతకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి జయప్రకాష్ నారాయణ్ గారు చెప్పారు. ఈ ఉపాధి హామీ పథకం, శ్రీమతి సోనియా గాంధి గారి ఆలోచనతో వచ్చింది. యు.పి.ఏ. ప్రభుత్వం ఆలోచనతో వచ్చింది. ఈ కార్యక్రమం లాంటి కార్యక్రమం బహుశా ప్రపంచంలోని కమ్యూనిష్ట్ దేశాల్లో కూడా లేదు. పేద వాళ్లకోసం అంత ఉపయోగపడే కార్యక్రమం అది. అంటే, శ్రీమతి సోనియా గాంధి గారి ఆలోచనలే ఈ కార్యక్రమానికి నాంది పలికాయి. కేవలం ఉపాధి హామీ పథకమే కాదు, National Rural Health Mission, Right to Education Act, Right to Information Act, ఈ విధంగా అనేక చట్టాల ద్వారా శ్రీమతి సోనియా గాంధి గారు ఒక మంచి ట్రాన్స్‌పరెంట్ పరిపాలననందిస్తోంది. ఆవిడ అడుగుజాడల్లో, ఆవిడ గారి యొక్క ఆలోచనలో ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని అనేక రకాలుగా గత ఆరు సంవత్సరాల నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఇంప్లిమెంట్ చేశాం. అనేక కోట్ల మంది పేద ప్రజానీకానికి చేతినిండా పనిని కల్పించాం.

అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీ కరువు గురించి మాట్లాడుతోంది. కరువు అనేది ప్రకృతి పరంగా అన్ని సంవత్సరాలు అప్పుడప్పుడు వస్తుంటుంది. ఆ విధంగా రెండు, మూడేళ్లు కరువు వస్తుంది, రెండు, మూడేళ్లు వర్షాలు వస్తాయి. ఇది మన వాతావరణంలో ఉన్నటువంటి వడిదుడుకులు. కరువు మీ

ప్రభుత్వ హయాంలో వస్తే, ప్రజలు ఎంత అవస్థలు పడ్డారు, ఎంత అన్యాయానికి గురైనారు, అనేక మంది ప్రజలు ఊర్లు విడిచి, జిల్లా విడిచి, రాష్ట్రం విడిచి, దేశం విడిచి పెట్టి పారిపోతే, migration అయి, రాష్ట్రాలకు రాష్ట్రాలు దాటిపోయి, పనుల కోసం వలసపోతే, ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, శ్రీమతి సోనియా గాంధిగారి నేతృత్వంలోని యు.పి.ఏ. ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి, వలసలను అరికట్టి, ప్రజలు ఆ ఊళ్లోనే పని చేసుకునే విధంగా, ఆ ఊళ్లోనే వాళ్లకు ఉపాధి కల్పించే విధంగా పని చేస్తుంటే, దాన్ని మీరు appreciate చేయాల్సింది పోయి, మేం అప్పుడు నిర్వాకం చేశాం, మీరెందుకు ఇప్పుడు చేయలేకపోతున్నారంటే, మేం పేదలకు మంచి చేస్తే తప్పా? ఎందుకు మీకంత బాధ?

అధ్యక్షా, ఈ రోజు ఈ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారుగా రూ.18,000 కోట్లు గత ఆరు సంవత్సరాల కాలంలో వెచ్చించాం. అందులో రూ. 13,000 కోట్లు పైచిలుకు కేవలం లేబర్‌కు వాళ్లు చేసిన పనులకు గానూ wages క్రింద వెచ్చించడం జరిగింది. ఆ రకంగా పేద ప్రజానీకానికి ఎంత డబ్బు చేరింది. పెరిగిన పనిదినాల వల్ల, వారికి ఎంతో ఆర్థిక పరిపుష్టి కల్గింది. అంతే గాకుండా అనేకమైన అసెట్స్ క్రియేట్ చేశాం. గ్రామాల్లో సి.సి.రోడ్లు వేయడమనేది ఈ మధ్య వచ్చినటువంటి కార్యక్రమం. అది ఇంకా టేకప్ కాలేదు. గతంలో ఉన్నటువంటి గైడ్‌లైన్స్ గానీ, గతంలో ఉన్నటువంటి చట్టపరమైన అనుమతులేమిటంటే, మట్టి పనులే జరగాలి, ఆ గ్రామంలో ఉన్నటువంటి water harvesting నే ఇంప్రూవ్ చేసుకోవాలి, ఎస్సీ, ఎస్టీ ల్యాండ్ ఇంప్రూవ్ చేసుకోవాలనేటటువంటి గైడ్‌లైన్స్ ఉన్నాయి. అందువల్ల ఆ రకమైన కార్యక్రమాల్ని గత ఐదారు సంవత్సరాలుగా మేం చేస్తున్నాం. అనేక వేల, లక్షల ఎకరాలను సేద్యంలోకి తెచ్చాం. అనేక రకాలైన వాటర్ ట్యాంక్స్‌ను, చెరువులను నిర్మించడం జరిగింది. అదే కోవలో ఇప్పుడు "ఇందిర జల ప్రభ " అనే కార్యక్రమాన్ని అమలుచేస్తున్నాం. Minor Irrigation tanks విషయానికొస్తే, రాష్ట్రంలో సుమారు 18,000 ట్యాంక్స్‌ను అభివృద్ధి చేశాం. ఆ ట్యాంక్స్ ద్వారా రాష్ట్రంలో ఈ రోజు ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగిందంటే, అందులో ఈ NREGS పథకం యొక్క పాత్ర చాలా ఉందనే విషయాన్ని మీరు గమనంలోకి తీసుకోవాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా ల్యాండ్ డెవలప్‌మెంట్ ద్వారా, రాష్ట్రంలో సుమారు తొమ్మిది లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చాం. అదే విధంగా అనేక రకాల కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అందులో Horticulture, de silting of tanks ప్రధానమైనవి. ఆ విధంగా ఇంకా అనేక కార్యక్రమాలను చేశాం. అందువల్ల, ఈ పథకంలోని సోషల్ ఆడిట్‌లో కొన్ని అవినీతి ఆరోపణలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. ఆ కారణంగా సుమారు రూ. 120 కోట్లు డివియేట్ అయినాయని అంటున్నాం. డివియేషన్ అంటే, అవినీతి కావచ్చు, లేదా ఆ డబ్బును పక్కదారిలో ఉపయోగించుకోవడం, రకరకాలుగా ఆ డబ్బును ఉపయోగించుకోవడం జరిగి ఉండొచ్చు. కానీ, కేవలం corruption ద్వారా దొరికింది, misappropriation అంటే, రూ. 48 కోట్లు. అందులో, దాదాపు రూ. 17 కోట్లు రికవరీ చేశాం. మిగతా మొత్తాన్ని కూడా రికవర్ చేయవల్సి ఉంది. అందుకే కొత్త చట్టం తీసుకురావడం జరిగింది. దాని ద్వారా తప్పు చేసిన వాళ్లను పట్టుకొని శిక్షించడం కూడా

జరుగుతుంది, అదే విధంగా ఆ డబ్బును వారి దగ్గర నుంచి రికవర్ చేసి, ప్రజలకు ఆ డబ్బును అప్పజెబుతామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వాళ్లు జన్మభూమి కార్యక్రమం గురించి చెబుతున్నారు. మరి ఆ జన్మభూమి కార్యక్రమమనేది ప్రజల కర్మకు వెళ్లిపోయింది. ఏమి జరిగిందో తెలియదు, ఆనాడు ఎలాంటి పరిపాలన జరిగిందో తెలియదు.

మ.1.30

అధ్యక్షా, వారు చెబుతున్నారు. జన్మ భూమి కార్యక్రమం గురించి చెబుతున్నారు. అది ప్రజల ఖర్మకు వెళ్లింది.

( అంతరాయం )

ఏమి జరిగిందో తెలియదు. అటు వంటి వారు కూడా చెబుతున్నారు. వారు కూడా చెబుతూ ఉంటే వినడం బాగా లేదు. తమ ద్వారాచెప్పేదేమంటే, ఇప్పుడు మేము చేస్తున్న కార్యక్రమాలు పరిపాలన కావాలంటే సరైన మంచి సూచనలు ఇవ్వమనండి. చంద్రబాబునాయడు చెప్పారు. జిల్లా లెవెల్‌లో ఒక అధికారిని అపాయింట్ చేయమన్నారు. మాకు అభ్యంతరం లేదు. ట్రాన్స్‌పరెంట్ పరిపాలన చేస్తున్నాము. అనేక కార్యక్రమాలు చేస్తున్నాము. కొత్త చట్టం తెచ్చాము. భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం తేలేదు. కిరణ్‌కుమార్ రెడ్డి గారు సోషల్ ఆడిట్‌లో వచ్చిన నేరస్థులను పట్టుకోవడం కోసం ధైర్యంగా ముందుకు వచ్చారు. ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రాష్ట్రాలు మెచ్చుకుంటున్నాయి. మన రాష్ట్ర మోడల్‌ని ఎన్‌ఆర్‌ఇజిఎస్‌ని తీసుకోవాలని ఇతర రాష్ట్రాలు అనుకొంటున్నాయి. ఐటి విషయంలో కూడా అదే విధంగా ఉంది. ప్రభుత్వం ఆలోచన చేయాలని అంటున్నారు. ఐటి విధానం మనం చేస్తున్నది ఇతరులు కూడా అప్లై చేస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అప్రిషియేట్ చేస్తున్నాయి. ఇంకా ఏదైనా మంచి సూచనలు ఉంటే చెప్పమనండి. స్వీకరిస్తాము. జిల్లా లెవెల్‌లో ఒక అధికారిని పెట్టమన్నారు. తప్పకుండా ఏ విధంగా ఉండాలనేది ఆలోచించి ఆ విధంగా అధికారిని పెట్టి మానిటొరింగ్ చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదని తమరి ద్వారా తెలియచేస్తున్నాము. క్వాలిటి కంట్రోల్, సోషల్ ఆడిట్ ఉంది. అనేక పారదర్శక కార్యక్రమాలు చేస్తున్నాము. దీనితోబాటు ఇంకో అధికారిని అపాయింట్ చేయడానికి మాకు అభ్యంతరం లేదు. వ్యవసాయానికి సంబంధించి అనుసంధానం చేయాలని చెప్పారు. వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్న మొట్టమొదటి వ్యక్తి ఈ దేశంలో రాష్ట్రంలో మన ముఖ్యమంత్రే. వెంటనే కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం కాబట్టి కేంద్రానికి వ్రాశారు. పార్లమెంట్‌లో చర్చ చేస్తారని ఆశిస్తున్నాము. జిల్లాలో మానిటరింగ్ సెల్ కాకుండా పెద్దలందరూ సూచించారు. ఒక

స్టాండింగ్ కమిటి కావాలన్నారు. అది తమ డిస్క్రిషనరి పవర్‌కి వదులుతున్నాను. తమరు ఎటువంటి ఆలోచన చేసినా పరవాలేదు. గ్రామీణాభివృద్ధికి శాఖ ద్వారా ఒక స్టాండింగ్ కమిటి ఉంటే బాగా ఉంటుందని తమరు చేస్తే, మా ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు.

చాలా మంది సభ్యులు ఆందోళన చెందుతున్నారు. మా నియోజక వర్గంలో పనులు మాకు తెలియకుండా ఇస్తున్నారు. ఎంఎల్‌ఏలు, ఎంపిలను కన్‌సల్ట్ చేయడం లేదన్నారు. ఎన్‌ఆర్ఇజిఎస్ పవర్‌ఫుల్ ఆక్ట్. ఇప్పుడే జయప్రకాష్ గారు చెప్పారు. ఆ ఆక్ట్ నిర్మాణంలో నేను ఉన్నానని వారు చెప్పారు. ఆయనకు లోకల్ గవర్నమెంట్ అంటే చాలా ఇంట్రస్ట్ . ఆ ఆక్ట్‌లో లోకల్ గవర్నమెంట్‌కి పూర్తి పవర్స్ ఇచ్చారు. లోకల్ గవర్నమెంట్‌కి పవర్స్ ఉండాలనే ఆలోచన రాజీవ్ గాంధి గారిది. అనేక చట్టాలు ఇప్పుడు వస్తున్నాయి. ఇప్పుడ ఎంఎల్ఏ, ఎంపిల ఇన్‌వాల్వ్‌మెంట్ చేయకుండా ఎక్కడయినా నియోజకవర్గంలో, గ్రామాల్లో ఏదైనా పొరపాటు జరిగిందని సరిదిద్దాలని తెలియచేస్తే, తప్పకుండా దానిని సరిదిద్దడానికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం ఉంది. తప్పకుండా వారి గ్రివెన్సెస్ పరిశీలిస్తాము. సభ్యుల ఆందోళన అర్ధం చేసుకుంటాము. పనుల కేటాయింపుల వివరాలలో ఎక్కడయినా అటువంటివి జరిగితే జిల్లా సంబంధిత అధికారులతో మాట్లాడి రెక్టిఫై చేయడానికి మాకు అభ్యంతరం లేదు. చాలా మంది గ్రామ సభలు సరిగ్గా జరగడం లేదని అన్నారు. సోషల్ ఆడిట్ జరుగుతోంది. గ్రామ లెవెల్‌లో , మండల స్థాయిలో జరుగుతున్నాయి. సోషల్ ఆడిట్ మన రాష్ట్రంలోనే జరుగుతోంది. మన రాష్ట్రం దీనికి మార్గదర్శకంగా ఉంది. ఇంకా ఏమి చేయాలో, ఎలా చేయాలో సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. ఇంకా ఏమయినా ఇంప్రూవ్ చేయాలంటే చెబితే చేస్తాము.

సోషల్ ఆడిట్ గురించి ఎవరో చెప్పవలసిన అవసరం లేదు. మేము ట్రాన్స్‌పరెంట్‌గా ఉన్నాము. సోషల్ ఆడిట్‌కి కొత్త చట్టం తీసుకువచ్చాము. క్వాలిటి కంట్రోల్ కూడా ఉంది. అనేక చెక్స్ అండ్ బాలెన్సెస్ పెట్టుకున్నాము. ఈ సభ్యులు చెప్పిన సలహాలు, సూచనలు తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాము. ఇది మంచి పథకం. దీనిని సోనియా గాంధి గారు ఎంతో మంచి ఆలోచనతో పేదవారికి న్యాయం జరగాలి. పని లేని వారికి పని కల్పించాలని గ్రామాలలో ఉండేటట్లు చేయాలనీ, ఎంతో పెద్ద మనస్సుతో ఈ చట్టాన్ని తీసుకువచ్చారు. వారి ఆలోచనలను తూ.చ తప్పకుండా మన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు ఆచరిస్తున్నారు. అధ్యక్షా, తమ ద్వారా సభ్యులందరిని కోరేదేమంటే, వారందరిని సూచనలను ఇవ్వమనండి, పేద ప్రజలకు, గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడే విధంగా ఆలోచనలు చేసి అమలు చేస్తాము. మంచి సూచనలు తీసుకుంటామని తమ ద్వారా తెలియచేస్తున్నాను. జిల్లా స్థాయిలో మానిటరింగ్ అధికారిని పెడతాము. స్టాండింగ్ కమిటికి సంబంధించి భవిష్యత్తులో అన్ని సబ్జెక్ట్స్ మీద కమటీలు వేసేటప్పుడు దీనిని కూడా పరిగణనలోకి తీసుకోండి. ఏదయినా ఇంబ్యాలెన్సెస్ ఉంటే వాటిని రెక్టిఫై చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

ఈ రాష్ట్ర ప్రభుత్వం కిరణ్ కుమార్ రెడ్డిగారి నాయకత్వంలో ఎస్‌సి, ఎస్‌టిలకు అన్ని సదుపాయాలు కల్పిస్తోంది. వారి కాలనీలలో సిసి రోడ్లు వేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఈ విధంగా ఎక్కడయినా జరిగిందా అని తమ ద్వారా గౌరవ సభ్యులను అడుగుతున్నాను. వారు జన్మ భూమి కార్యక్రమం పెడితే అందరికి తెలిసిందే. ఇదే సభలో బడ్జెట్ ప్రసంగం మీద నేను అప్పుడు మాట్లాడాను. ఇందాక నాని గారు మాట్లాడారు. ఎస్‌సి, ఎస్‌టిల నుండి కాంట్రిబ్యూషన్ ఎలా వస్తుందన్నారు. వారి నుండి రాదు. అలా అయితే ఆ రోడ్లు పెద్ద పెద్ద వారే తీసుకుంటారు. ఎస్‌సి, ఎస్‌టిలు మురికి కాలువల్లో, మురికి కూపాల్లోనే ఉంటారు. వర్షం వస్తే వారి పరిస్థితి దుర్భరం. పందులు, కుక్కలు, దోమలు అన్నీ అక్కడే. వారి పరిస్థితి దారుణం. వారి జీవితాలను మార్చాలని ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తే వీరిక ఎందుకు ఇంత బాధ అధ్యక్షా? ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను సపోర్ట్ చేయమంటున్నాను. ఏ విధంగా మంచి కార్యక్రమాలు ఇంప్లిమెంట్ చేయాలో చెప్పమనండి. ఈ వర్గాలకు మేలు చేసేలా చెప్పమనండి. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేస్తున్నా ఆ కార్యక్రమాన్ని వేలు ఎత్తి చూపడం కాదు. రోజూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని తిడితే తప్ప నిద్ర పట్టని అలవాటు చేసుకోవడం తగదని తమ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

వారు అనేక కార్యక్రమాలు చేసామని చెబుతున్నారు. పనికి ఆహార పథకం ఎంతో గొప్పగా చేసామని వారంటున్నారు. అలా చేస్తే ప్రతిపక్షంలో ఎందుకు ఉన్నారు? ఇన్ని లక్షల బియ్యం తెచ్చాను, ఇంత రోడ్డు వేసామని అన్నారు. అన్నీ చేస్తే వారు అక్కడ ఎందుకు కూర్చున్నారు? ఈ రోజు సోనియా గాంధి గారి నాయకత్వంలో యుపిఏ ప్రభుత్వం ముందు సాగుతోంది. ఎన్ఆర్ఇజిఎస్ పథకం జరిగితే 5 సంవత్సరాలు పనులు ఉంటాయి. 2009లో అక్కడ కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం, ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటాయని ధైర్యంగా చెబుతున్నాను. ఎన్ఆర్ఇజిఎస్ పథకం మంచి పథకం. ఇటువంటి అనేక పథకాల ద్వారా పేద వారికి ఎస్‌సి,ఎస్‌టి, రైతు కూలీలకు, రైతులకు ఉపయోగపడేవి అనేకం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా పని చేస్తుంది. ఎటువంటి అవినీతి ఆరోపణలు ఉన్నా వాటిని రెక్టిఫై చేయడానికి ఉన్నాము. దోషులను ఖచ్చితంగా శిక్షించడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మంచి సూచనలను ఆహ్వానిస్తున్నాము. మంచి చేద్దాము. ఈ ప్రభుత్వం పేద వారిని , రైతు కూలీలను ఆదుకోవడానికి సిద్ధంగా ఉంది. కిరణ్ కుమార్ రెడ్డిగారికి మంచి పేరు వస్తుంది. వారిని మంచి సూచనలను ఇవ్వమంటున్నాను. ఈ పథకాన్ని చక్కగా ఇంప్లిమెంట్ చేస్తే సోనియా గాంధి గారికి మంచి పేరు వస్తుంది. కిరణ్ కుమార్ రెడ్డి గారికి మంచి పేరు వస్తుంది. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి. ఎస్‌సి,ఎస్‌టిలకు మేలు జరుగుతుంది. అదే ఈ రాష్ట్ర ప్రభుత్వ ఫిలాసఫి, ఆలోచన అని చెబుతూ, వారు ఇచ్చిన సూచనలను పరిగణనలోకి

తీసుకుంటామని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.40

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి(ముఖ్యమంత్రి) : అధ్యక్షా, దీంట్లో ముఖ్యంగా రెండు, మూడు అంశాలను గమనించాలి. ఈ ఒక్క సంవత్సరంలోనే ఉపాధి హామీ పథకంలో 86 లక్షల మంది పనిచేయడం జరిగింది. 46 లక్షల కుటుంబాలు దీంట్లో పనిచేయడం జరిగింది. ఈ ఒక్క సంవత్సరంలోనే, 26 కోట్ల పని దినాలు క్రియేట్ చేయడం జరిగింది. దాదాపు 7లక్షల 30వేల మంది వంద రోజులు పని పూర్తి చేయగా వారికి రెండు వందల రోజులు కూడా చేయడం జరిగింది. వేసవి కాలంలో భూమి గట్టి పడుతుంది. వారికి ఇబ్బంది కరంగా అవుతుందని, ప్రస్తుతం రూ. 121లు ఏదైతే ఇస్తారో, ఫిబ్రవరి నెలకి 20 శాతం, పని తక్కువ జరిగినా ఆ సొమ్ము చేరే విధంగా చేశాం. మార్చ్ మాసంలో 25 శాతం పని తక్కువ జరిగినా, అదే సొమ్ము చేరే విధంగా, ఏప్రిల్ మాసానికి వచ్చే సరికి, 30 శాతం తక్కువ జరిగినా కూడా అదే కూలీ వారికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఆ మేరకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు రూ.3600 కోట్లు ఈ సంవత్సరంలో ఖర్చు అయితే, దీంట్లో మెటీరియల్ కాంపోనెంట్ 40 శాతం ఉన్నా ఇప్పటి వరకు ఖర్చు అయింది కేవలం రూ.760 కోట్లు మాత్రమే. అంటే 23% మాత్రమే మెటీరియల్ కాంపోనెంట్ అయింది. మిగతాదంతా లేబర్ కాంపోనెంట్. ఇంతకు ముందు చెప్పినట్లు మనం రూ.18,000 కోట్లు తీసుకు వచ్చామని, శాశ్వతంగా పర్మనెంట్ స్ట్రక్చర్స్ కావడం లేదని, దీంట్లో లేబర్ కాంపోనెంట్ 40% సరిపోదని, దీన్ని పర్మనెంట్ అసెట్‌గా క్రియేట్ చేసుకోగల్గితే మనకు మేలు జరుగుతుందని పదే పదే ఎన్నో మీటింగ్స్‌లో చెప్పినా కూడా, కేంద్రం నుండి పర్మనెంట్ స్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి ఇవ్వలేరు కాబట్టే, రాష్ట్ర బడ్జెట్ నుండే ఈ సంవత్సరం మనం రూ.600 కోట్లు పర్మనెంట్ స్ట్రక్చర్ చేయడానికి 40 పర్సంట్ మెటీరియల్ కాంపోనెంట్‌కి అదనంగా ఇస్తున్నాం. దీని ద్వారా మైనర్ ఇరిగేషన్, పంచాయితీ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు కానీ పర్మనెంట్ స్ట్రక్చర్స్ చేయడానికి పెట్టడం జరిగింది. ఒక ప్రక్క కేంద్రం నుండి వస్తున్న డబ్బుని తీసుకొని, ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తూనే, పర్మనెంట్ స్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి ఇది పెట్టడం జరిగింది. ఇది ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్‌గా మనం ఇవ్వడం జరిగింది. బడ్జెట్‌లో పెట్టింది రూ.600 కోట్లే. ఇంకా అవసరం ఉన్నా కూడా అప్రాప్రియేట్ చేసి, అసెట్స్ క్రియేషన్‌కి ఎక్కువ డబ్బు ఇస్తామని డిపార్ట్‌మెంట్స్‌కి తెలియజేయడం జరిగింది. వీటి ద్వారా కూడా మనం అసెట్స్ క్రియేట్ చేసుకోవాలి. లేబర్ కాంపోనెంట్ మనకు కేంద్రం నుండి వస్తుంది. కాబట్టి, మనం ఖచ్చితంగా 60% తప్పకుండా చేయాలి. 40% వరకు వీలైనంత వరకు మనం అసెట్ క్రియేషన్‌కి వెళ్లాలని చెప్పడం జరిగింది. రెండు మూడు అంశాలు ఈ కార్యక్రమంలో స్పష్టంగా గమనించాలి. మనం నాలుగు లక్షల ఎకరాలు హార్టీ కల్చర్‌కి పెట్టాం. అది రైతుకి పర్మనెంట్ అసెట్. అది మర్చే పోతున్నారు. 20000 ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్‌ని ఐ.టి.డి.ఏ. పరిధిలో పాడేరులో ఇచ్చాం. 8 లక్షల ఎకరాలు మనం లెవలింగ్, భూమిని శాశ్వతంగా సారవంతం చేయడానికి చేయడం జరిగింది. 'ఇందిర జల ప్రభ' విషయం నేను ఆల్‌రెడీ

చెప్పాను. రూ.1800 కోట్ల రూపాయలతో 10 లక్షల ఎకరాల్లో నీరు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సరఫరా చేయడం జరుగుతోంది. 23000 కి.మీ. మెటల్ రోడ్డు వేయడం జరిగింది. ఈ మెటల్ రోడ్డుకి మనం బి.టి. కాంపోనెంట్ పెట్టి పర్మనెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. వీటితోబాటు 21000 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, మైనర్ ఇరిగేషన్ క్రింద 20 లక్షల ఎకరాలు దీన్ని పర్మనెంట్ చేసుకోడానికి మనం బడ్జెట్‌లో పెట్టాం. ఇవన్నీ ఉపాధి హామీ పథకంతో చేయడం జరుగుతోంది. ఇంత పెద్ద స్కీమ్ చేస్తున్నప్పుడు క్రింది స్థాయిలో తప్పకుండా కొన్ని పొరపాట్లు జరుగుతాయి. వాటిని అడ్రెస్ చేయడానికే, ఒక ట్రాన్స్‌పరెంట్ మెథడ్, ఎక్కడా దేశంలోనే లేనిది, ఇక్కడ తొలుతగా ఒక జిల్లాలోనో, రెండు జిల్లాలోనో మొదలు పెట్టి, పరిశీలించి, ఏవైతే ఇబ్బందులు వస్తాయో వాటిని మెరుగుపరుస్తూ, దాన్ని అన్ని జిల్లాల్లో ఆడిట్ చేయాలని, సోషల్ ఆడిట్ చేయాలని ఒక సొసైటీని పెట్టుకోవడం జరిగింది. ఇటువంటి విధానం ఏ రాష్ట్రంలోనూ లేదు. ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలని, సక్సెస్‌ఫుల్‌గా ముందుకు వెళ్లాలని ఇవన్నీ చేయడం జరిగింది. దాదాపు 3900 సోషల్ ఆడిట్స్ జరిగాయి. వీటిని బట్టి మా ప్రభుత్వ చిత్తశుద్ధిని, ట్రాన్స్‌పరెన్సీనీ మీరు ఆలోచన చేయాలంటే, 48 కోట్ల రూపాయలు మిసప్రాప్రియేట్ చేయడం జరిగిందని మేమే స్పష్టంగా చెప్పడం జరిగింది. దీంట్లో రూ.17.80 కోట్లు రికవరీ చేయడం జరిగింది. 48000 పై చిలుకు కేసులు పెట్టడం జరిగింది. 1400 మందిని సస్పెండ్ చేశారు. ఈ ఒక్క దాంట్లోనే 12000 మందిని ఉద్యోగాల నుండి తీసేశాము. 4800 మందికి పనిష్మెంట్ ఇచ్చాము. 162 కేసుల్లో ఎఫ్.ఐ.ఆర్. ఫైల్ చేశాము. ఇదే కాదు, దీని కంటే ఒకడుగు ముందుకు వెళ్లాలని, ఇది పేద ప్రజలకు సంబంధించిన స్కీమనే ఉద్ధేశ్యంతో స్పెషల్ కోర్టుని పెట్టాము. దీని విషయమై మా కేబినెట్‌లో కూడా పూర్తి స్థాయిలో డిస్కషన్ జరిగింది. ఒక పర్యాయం కేబినెట్ మీటింగ్ కూడా పోస్ట్‌పోన్ చేసుకొని, నెక్స్ట్ మీటింగ్‌లో డిస్కస్ చేసుకొని పాస్ చేయడం జరిగింది. ఈ స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేసి, దీనికి సంబంధించిన బిల్‌ని మొన్న మనం ఇక్కడ పాస్ చేసుకొన్నాం. అది కౌన్సిల్‌కి వెళ్లింది. అది పాస్ అయిన తరువాత యాక్ట్ అవుతుంది. దీని విషయంలో చిత్తశుద్ధి ఉంది. ఈ పథకం ఎవరికి చేరాలో వారికి చేరే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ సిమెంట్ రోడ్లను శాస్త్రీయ పద్ధతిలో చేయాలనే ఉద్ధేశ్యంతో, ఏ గ్రామంలో, ఏ మండలంలో అయితే ఎస్.సి., ఎస్.టి.లు ఉండేవారో ఎక్కువ శాతం ఉపాధి హామీ పథకంలో పార్టిసిపేట్ చేస్తారో ఆ గ్రామాల్లో పెట్టాలని అనుకొని మనం అన్ని మండలాలు నోటిఫై చేసి తీసుకోవడం జరిగింది. అలా తీసుకొన్న తరువాత కొంత మంది ప్రజా ప్రతినిధులు మా ఛాయిస్‌కి కొన్ని ఇవ్వండని, ఈ గ్రామం బదులు మేము వేరే గ్రామాలు సజస్ట్ చేస్తామని అంటే, we took that into consideration. No one will consult you, if you want anything, you consult the Collector. కలెక్టర్స్‌కి మనం సాంక్షనింగ్ ఇచ్చిన తరువాత, వారు సెలక్ట్ చేసిన గ్రామాలను హయ్యస్ట్ ఎవరైతే ఉపాధి హామీ పథకంలో పనిచేశారో ఆ గ్రామాలకు ప్రయారిటీ ఇచ్చి తీసుకోండి అని చెప్పాము. ఎమ్.ఎల్.ఏ.లు ఎక్కడైనా వేరే గ్రామాల్లో తీసుకోవాలని ఎస్.సి., ఎస్.టి.లు ఉంటే వాటిని మార్చడానికి కూడా కలెక్టర్ గారికి అధికారం ఇచ్చాము. దీంట్లో రాజకీయానికి తావు లేకుండా దాన్ని ముందుకు తీసుకుపోవాలనే ఉద్ధేశ్యంతోనే ఈ కార్యక్రమం చేయడం జరుగుతోంది.

ఇది పెద్దఎత్తున పేద ప్రజలకు ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి. కాలనీలకు, వారు పరిశుభ్రంగా ఉండాలని, వీరు ఉండే ప్రాంతాల్లో జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని, వీటిని దూరం చేయాలని ఈ కార్యక్రమాన్ని తీసుకొన్నాం. పెద్దఎత్తున యింప్లిమెంటేషన్‌లో ఉంది. ఇంకా మీరిచ్చే సూచనలను ఖచ్చితంగా పరిగణన లోకి తీసుకొని ముందుకు వెళ్లడం జరుగుతుంది.

క్రాప్ హాలిడే విషయం మాట్లాడారు. క్రాప్ హాలిడే ఎందుకు వచ్చిందంటే, శ్రీకాకుళం, విజయనగరం నుండి లేబర్ మైగ్రేటై ఈస్ట్ గోదావరికి వస్తున్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.

(అంతరాయం)

The problem with you people is….. I don't think that I have to comment about you. ఇప్పుడు విజయనగరం, శ్రీకాకుళం నుండి ఈస్ట్ గోదావరికి రావడం లేదు. అది రిపోర్ట్స్‌లో కూడా ఉంది. That is one of the main reasons అది తెలియాలి. ఉపాధి హామీ పథకం ద్వారా వలసలను తగ్గించాం. అది success of the programme. వారు మాట్లాడుతూ, మేము స్టూడెంట్స్‌మని ఇప్పుడే చెప్పారు. Yes. learning process is a life long process. A person is a student till his end. There is no one in this world who can think that he knows every thing. The basic problem is, with the person who thinks that he is very intelligent. He does not want to think on his own. He will not listen to others, when he is advised. That is the basic problem. We are very clear. ఈ పథకాన్ని ట్రాన్స్‌పరెంట్‌గా చేయాని అనుకొని ట్రాన్స్‌పరెంట్‌గా చేశాము. కాబట్టి మేము ఇక్కడకు (అధికార పక్షం) వచ్చాం. మీరు ఉపాధి హామీ పథకం ట్రాన్స్‌పరెంట్‌గా చేయలేదు కాబట్టే మీరు అక్కడ (ప్రతిపక్షం) కూర్చొన్నారు. That is one of the main reasons మేమంతా క్యాబినెట్‌లో గానీ, ఆ రోజు రాజశేఖరరెడ్డి గారు ఉన్నప్పుడు 'ఎవరే గానీ కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమం జోలికి పోరాదు. దీని జోలికి వెళితే ఇబ్బంది వస్తుంది' అని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. దాన్ని పాటించాం. కాబట్టే, ఈ రోజు ఇక్కడ ఉన్నాము.

(అంతరాయం)

ఈ కార్యక్రమం దేశంలోనే ఎంతో పారదర్శకంగా జరుగుతోందని, అన్ని రాష్ట్రాలు ఇదే చట్టాన్ని తీసుకురావాలని ఆలోచిస్తున్నాయి. ఇక్కడ ట్రాన్స్‌పరెంట్‌గా,. బాగా జరుగుతోంది. మన పొరుగున ఉన్న మహారాష్ట్రలో మూడు, నాలుగు వందల కోట్లు కుడా జరగలేదు. ఇక్కడ పెద్ద ఎత్తున చేయగల్గుతున్నామంటే, స్టాఫ్ బాగుంది, మంచి సిస్టమ్ ఫాలో అవుతున్నాం, ట్రాన్సపరెన్సీ ఫాలో అవుతున్నందువల్లే సరిగా జరుగుతోంది. మీరు చెప్పే సూచనలను, సలహాలను కూడా పాటించి చేస్తాము. సెలక్షన్ ప్రాసెస్‌లో ఎవరున్నా కానీ, ఈ కార్యక్రమంలో క్వాలిటీ లేకుండా ఉంటే దయచేసి మాకు చెప్పండి. క్వాలిటీ కంట్రోల్ ప్రతి ఒక్క గ్రామంలో కంట్రోల్ చేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతోంది. ఒక కార్యక్రమం చేస్తే సిమెంట్ రోడ్డు వేస్తే వచ్చే వానాకాలానికే కొట్టుకుపోతే ఎట్లా? మీరు మీ హయాంలో

సిమెంట్ రోడ్లు వేశారు. నేను వేయలేదని అనడం లేదు. కాకపోతే సిమెంట్ రోడ్లే లేవు. అందుకనే మేము మళ్లీ సిమెంట్ రోడ్లను వేయాల్సి వస్తోంది. అప్పుడు సిమెంట్ రోడ్లు వేసే పరిస్థితి ఉండి ఉంటే, ఇప్పుడు వేయాల్సిన పని ఉండేది కాదు.

(అంతరాయం)

30, 40 శాతం క్రాంట్రిబ్యూషన్ అని వేశారు. దాంట్లో కూడా మిగుల్చుకొన్నారు. సక్రమంగా క్వాలిటీ మెయింటేన్ చేయలేదు, ఆ క్వాలిటీ మెయింటేన్ చేసేవిధంగా అన్ని చర్యలు తీసుకొంటున్నాం. ఈ ప్రభుత్వం ట్రాన్‌పరెన్సీతో ఎవరికి చెందాల్సిన కార్యక్రమమో వారికే చెందేట్లు చేయడానికి అన్ని చర్యలు తీసుకొంటుందని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో కరవు వచ్చింది. పెద్దఎత్తున రైతు కూలీలకు సహాయం చేయాల్సిన అవసరం ఉంది. పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని వేసవి కాలంలో తీసుకొని చేయడానికి మీ సహకారం ప్రభుత్వానికి ఇవ్వాలని కోరుతున్నాను.

MR. SPEAKER : Leave it at that.

మ.1.50

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సోషల్ ఆడిట్ మేమే పెట్టామని అంటున్నారు. సోషల్ ఆడిట్ మీరు పెట్టిందేమీ కాదు, అది యాక్టులోనే ఉంది. ఐదారు సంవత్సరాల తరువాత సోషల్ ఆడిట్ గురించి, అంబుడ్స్‌మెన్ గురించి మాట్లాడుతున్నారు. ఇవన్నీ యాక్టులోనే ఉన్నాయి. దాన్నే మీరు అమలు చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. 2005 లో సెక్షన్ 17(1)లో మీరు చూస్తే అవన్నీ ఉన్నాయి. దేశంలో మేమే పెట్టాం, లేకపోతే సెంట్రల్ యాక్టుకి మేము అమెండ్‌మెంట్స్ చేస్తున్నాం అనే పరిస్థితికి వచ్చారు. అవన్నీ ఉన్న వాటిని మీరు అమలు చేస్తే సరిపోతుంది. మీరు కొత్తగా ఏమీ చేయవలసిన పని లేదు. ఏడు సంవత్సరాల తరువాత మళ్లీ మీకు ఇవన్నీ జ్ఞాపకం వచ్చాయి. అది కూడా మేము ఈరోజు గట్టిగా పట్టుకుంటే విధి లేని పరిస్థితుల్లో మీరు ఒప్పుకునే పరిస్థితికి వచ్చారు. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెప్పిన దాంట్లో ఇటీవలి కాలంలో కోటి ఇరవై ఆరు లక్షల మందికి జాబ్ కార్డులస్తే 2010-11 సంవత్సరానికి 13 లక్షల మందికి మాత్రమే వంద రోజుల పని దొరికింది. మిగిలిన వాళ్లకు అరవై రోజులు కూడా రాలేదు. ఈ సంవత్సరం 42 లక్షల 69 వేల కుటుంబాలు అందులో పాల్గొంటే 4 లక్షల మందికి మాత్రం వంద రోజులు ఉపాధి వచ్చే పరిస్థితి వచ్చింది. దీన్నిబట్టి చూస్తే ఇప్పటికి మీరు వందరోజులు కూడా పని ఇవ్వలేకపోతున్నారు, 120 రోజులు, 200 రోజులు ఇస్తామని మాట్లాడుతున్నారు. ఇది ఎంత వరకు సబబు? యాక్టులో చెప్పింది వంద రోజులు మాత్రమే. అంత కంటే ఎక్కువ పనిని మీరిస్తారా? ఏ విధంగా చేస్తారో మీరు ఆలోచించాలి.

ఇంకో మాట చెప్పారు. 20%, 25%, 30% అన్నారు. ఆరోజు మేము పనికి ఆహార పథకంలో కూడా సమ్మర్‌లో పని చేసినప్పుడు అడిషనల్‌గా ఇచ్చాం. అవన్నీ ఒక్క మాటలో చెప్పాలంటే ఆరోజు మేము ఇచ్చిన పని వల్ల ఇంటింటా నాలుగు బస్తాల రైస్ మిగిలింది. కనీసం తిండి తినే పరిస్థితిలో ఉన్నారు. ఈరోజు మీ ఉపాధి హామీ పథకం చూస్తే సాయంత్రానికి రూ.50, రూ.60 వస్తున్నది. ఎడమ చేత్తో ఆ డబ్బును బెల్టుషాపుల్లో లాగేసే పరిస్థితికి వచ్చారు. ఇది యధార్థం. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, రూ.18000 కోట్లు ఖర్చు పెడితే వీళ్లు పట్టుకున్న అవినీతి రూ.48 కోట్లు. అంటే 0.00036 శాతం మాత్రమే మీరు యాక్షన్ తీసుకునే పరిస్థితికి వచ్చారు. బెజ్జంలో సూదిని వెతుకున్నట్లు మొత్తం అవినీతి మయమైంది. పని దినాలన్నీ వాళ్ల పేరుతో పెట్టుకుని మీరు రాసుకున్నారు. నేను ప్రూవ్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. కాబట్టి వాటన్నింటి మీదా యాక్షన్ తీసుకుని పేద వాళ్లకు ఈ పథకం అందాలనేది మా ఆలోచన. ఎస్సీ, ఎస్టీ గ్రామాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సిమెంటు రోడ్లు వేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడుతున్నారు. నేను మొన్నే చెప్పాను. ఏదైనా ఎస్సీలకు, ఎస్టీలకు రిజర్వేషన్‌లు 14 నుంచి 16 శాతానికి పెంచడం, ఉద్యోగాల్లో రిజర్వేషన్‌లు పెంచడం, అంబేద్కర్ గారి స్టాట్యూ ఏదైతే ఉందో..... సబ్‌ప్లాన్ అమలు చేయకుండా మీరు మోసం చేశారు. ఇంకొక పక్కన చూస్తే ఆరోజు శాసన సభలో స్పీకర్‌గా ఒక ఎస్సీని ఎన్నుకోవడం, లోక్‌సభలో స్పీకర్‌గా ఎస్సీని పెట్టడం, అదే మాదిరిగా చీఫ్ సెక్రటరీని నియమించడం ఈ విధంగా ఎస్సీలకు ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ తప్ప మీరు కాదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి.

అధ్యక్షా, యాభై శాతం ఇళ్లను ఎస్సీలకు కేటాయిస్తే, రిజర్వేషన్లు పెడితే శాచ్యురేషన్ థియరీకి దాన్ని మార్చింది మీరు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. అందుకనే వ్యవసాయంలో ముఖ్యమంత్రి గారు కొత్త థియరీ పెట్టారు. శ్రీకాకుళం నుంచీ విజయనగరం నుంచీ మా ప్రోగ్రామ్‌ల్లో ఎవరూ లేబర్ మైగ్రేట్ కావడం లేదు అందువల్ల క్రాప్ హాలిడే ఇచ్చామని ముఖ్యమంత్రి గారు కొత్తగా ఒక thesis ప్రవేశ పెట్టారు. నేను ఒకటే చెబుతున్నాను. వ్యవసాయ ఖర్చులు పెరిగాయి. మీరు వ్యవసాయ ఉత్పత్తులు పెంచింది 85 శాతం వరి ధాన్యానికి పెంచితే 300 శాతం ఖర్చులు పెరిగాయి. ఎంప్లాయ్‌మెంటు జనరేషన్ స్కీముని వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలని ఒక తీర్మానం ప్రవేశ పెడతాను. రాష్ట్ర రైతాంగం పెరిగిన పెట్టుబడుల భారంతో ఇబ్బంది పడుతున్న తరుణంలో వారికి ఉపయోగం కలిగే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయవలసిందిగా ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తుంది. వ్యవసాయానికి ఖర్చులు పెరిగాయని వారే చెప్పారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయవలసిందిగా నేను వారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఒక్క నిమిషం.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, వారొక మాట చెప్పారు. 2009 లో గెలిచామని ప్రతీసారీ వాళ్లు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, పది సంవత్సరాలు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అపోజిషన్‌లో ఉంది. 1994 లో 26 సీట్లతో కనీసం ప్రతిపక్ష హోదాకూడా వారికి రాలేదు. కేంద్రంలో పది సంవత్సరాలు అపోజిషన్‌లో ఉంది. 2009 లో ఇక్కడున్న చిరంజీవి గారు పార్టీ పెట్టకపోతే కాంగ్రెస్ పార్టీ ఎత్తి పోయుండేది. ఆ పార్టీ గెలిచే అవకాశం ఉండేది కాదు. ఇన్ని ప్రోగ్రామ్‌లు చేస్తే ప్రతిపక్షం నుంచి అవిశ్వాసం తీర్మానం వస్తే వీళ్లు ఒక్క శాతం ఓట్లు తేడాతో గెలిచి గొప్పలు చెప్పుకుంటున్నారు. రేపు ఎన్నికలు పెట్టమనండి. చిత్తు చిత్తుగా కాంగ్రెస్ పార్టీ ఓడిపోక పోతే, డిపాజిట్లు కూడా రాకుండా ఓడిపోక పోతే ..... మీరే చూడండి.

MR.SPEAKER: Let me clarify. A Resolution cannot be moved by any Member unless a notice is given. So what he has made is only a suggestion. I advise the Members to please maintain restraint.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : స్పీకర్ సార్, గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం ఈ విధంగా రెండోసారి కూడా ప్లానింగ్ కమీషన్ దగ్గరకి మేము వెళ్లినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి పదే పదే ఈ అంశాన్ని తీసుకు వెళ్లి మన ప్రభుత్వం నుంచి ఏ విధంగా సింక్రనైజ్ చేయాలనేది ఒక ప్రపోజల్ కూడా ఇవ్వమన్నారు. ఆ ప్రపోజల్‌కు సంబంధించి ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ వేసిన తరువాత ఫైనల్ ఏదైతే ఉందో ఆ రిపోర్టు కూడా రావడం జరిగింది. 6 నుంచి 20 రోజుల దాకా లేబర్ కాంపొనెంట్ మేమే భరిస్తామని కేంద్ర ప్రభుత్వం కూడా ఒప్పుకునే పరిస్థితుల్లో బహాశా బడ్జెట్‌లో ప్రకటన చేసే పరిస్థితుల్లో ఉన్నారు. అది తెలుసుకుని మేము రిజల్యూషన్ పెడతున్నామని చెబుతున్నారు. ఇది శోచనీయం. పదే పదే ఒకవైపు మేము ప్లానింగ్ కమీషన్‌కి మరొక వైపు ప్రధానమంత్రి గారికి ఎన్‌డిసి మీటింగులో ఈ రెండింటినీ synchronize చేయాలి...

మ. 2.00

వ్యవసాయాన్ని ఉపాధి హామీని సింక్రనైజ్ చేయాలి. కేవలం అనుసంధానం చేయకుండా ఉంటే 100 రోజులు మాత్రమే మీరు ఇస్తున్నారు. మిగతా రోజులు రైతు దగ్గర చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్దయెత్తున మెకనైజేషన్ చేస్తున్నాము. అదే విధంగా దేశమంతా మెకనైజేషన్ ఎక్కువ జరిగితే వంద రోజులు కాదు, 300 రోజులు ఇవ్వవలసి వస్తుంది. అందుకే రైతుకు అనుసంధానం చేసి లేబర్ పోర్షన్ భరించే విధంగా పదే పదే చెప్పడం జరిగింది. ఇక్కడ నుండి ప్రపోజల్సు పోయాయి. వాటికి ఆమోదం తెలుపుతున్నారని, ఆయన కనుక్కొని , రెజల్యూషన్ పెడుతున్నామని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన చాలా తెలివైన వారు. అతను ధర్నా చేస్తే కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రైతులకు మాఫీ చేసిందని చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు. మేము కాదు, వేరే ముఖ్యమంత్రులు కూడా సజెస్టు చేశారు దానిని. ఆయన

చెబితేనే మేము రియాక్ట్ అవడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో రైతాంగానికి, రైతుకు, రైతు కూలీలకు ఉండే విధానం కొనసాగాలంటే ఇది చేయవలసిన అవసరం ఉందని పదే పదే చెబుతున్నాము. కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుండి ఒక అనౌన్స్‌మెంట్ వచ్చింది. దానిని చట్ట రూపంలో తీసుకువస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వచ్చినప్పుడు ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాము. ఇక్కడ ఎవరు కూర్చుంటారు, అక్కడ ఎవరు కూర్చుంటారో ఓటరు మహాశయులు, ఈ రాష్ట్ర ప్రజలు డిసైడ్ చేయాలి తప్ప మీరు కాదు. ఇవిఎమ్‌లు చెడిపోయో, పాపం చిరంజీవి వల్ల ఓడిపోయారో తెలియదు కాని మీరు అపోజిషన్ లీడర్‌గా 9, 10 సంవత్సరాలు మీరొక్కరే ఉన్నారు. ఆ రికార్డు కూడా మీకు ఖచ్చితంగా దొరుకుతుంది. ఖచ్చితంగా ఆ బెస్ట్ తీసుకోవడానికి రెడీగా ........

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ముఖ్యమంత్రిగారికి సజెషన్. కేంద్ర ప్రభుత్వంలో అనౌన్స్ చేస్తున్నారని తెలుసుకొని రెజల్యూషన్ పెట్టారని అన్నారు. మీరే తీర్మానం పెట్టండి, అది కూడా బలపడుతుంది. ఇవన్నీ ఉపకరిస్తాయి. దయచేసి తీర్మానం చేయమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి)ః ప్లానింగ్ కమీషన్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారు వివరాలు చెప్పారు. ఆ ప్రాసెస్ అంతా పూర్తి అయింది. కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటికే రెండు ప్లానింగ్ కమీషన్ మీటింగులలో ముఖ్యమంత్రిగారు దీని గురించి ప్రస్తావన చేయడం దానికి వాళ్లు ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మన రాష్ట్రం కోసమే కాదు, భారతదేశంలోనే అన్ని వ్యవసాయ ఆధారితరాష్ట్రాలలో ఉన్న రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం కూడా మేలైన విధానాన్ని తీసుకురావడానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రైతులకు, కార్మికులకు అనుసంధానం చేయడానికి వారు ఒక ఆలోచన చేశారు. ఈ ఆలోచనకు ముఖ్య కారణం మన రాష్ట్రం చేసిన ప్రతిపాదన ముఖ్య కారణం . ఈ రోజు ప్రాసెస్ అంతా ఫైనల్ షేపుకు వచ్చింది. ముఖ్యమంత్రిగారు అన్నట్టు ఇప్పుడు ఎలక్షన్ కోడ్ ఉంది కాబట్టి బడ్జెట్ సమావేశాలు వెనుకకు పోయాయి. దీని మీద......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఇక్కడ కాదండీ. He is explaining about the process that is in Delhi..

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః మేము బలంగా ఉన్నాము. మరల నీ బలం ఎందుకు మాకు? వాళ్లకు ఎలా ఉంటుందంటే, మేము చెబితే వినరు, వినిపించుకోరు, అర్థం కాదు. చెప్పే ప్రయత్నం చేస్తుంటే ఏదో ఒకటి అంటారు. ఈ రోజు భారత దేశంలో ఎలక్షన్ కోడ్ ఉండబట్టి బడ్జెట్ సమావేశాలు ఆలస్యం అయిన మాట వాస్తవం కాదా? ఎలక్షన్ కోడ్ ఇందుకు ఉపయోగపడదని సీనియర్ సభ్యులు మాట్లాడితే నేను ఏమి చేయాలి?

(శ్రీ పి. అశోక్ గజపతిరాజు నుండి అంతరాయం )

బడ్జెట్ సమావేశాలలో బహుశా ఈ నిర్ణయం తీసుకోవచ్చు. ఈ రోజు ఈ ప్రోగ్రామ్ చాలా పెద్దయెత్తున జరుగుతుంది. దీనిని రైతాంగానికి అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రిగారు చేసిన ప్రతిపాదన ఆధారం చేసుకొని వాళ్లు భారత దేశం అంతా ఎలా తీసుకు రావాలా అనే ఆలోచన చేసి ఒక ఫైనల్ స్టేజ్‌కి వచ్చింది. తప్పనిసరిగా నిర్ణయం తీసుకునే పరిస్థితులున్నాయి. తప్పని సరిగా మన రాష్ట్ర రైతాంగానికి ఉపయోగపడే పరిస్థితి ఉంది. మా వైపు ఒక సామెత ఉంది గౌరవ సభ్యులందరూ వినాలి. ఒక పెండ్లికి ఒకవమ్మాయి భర్తతో కాకుండా తను ఒక్కతే వెళ్లింది, మీ ఆయన నువ్వు బాగున్నారా? ఒక్క దానివే వచ్చావేమిటని వాళ్ల చుట్టాలు అడిగితే , మా ఆయన మొండి మొగుడండీ, చెబితే వినడు, గిల్లితే ఏడుస్తాడని ఆ అమ్మాయి చెప్పిందంట. ఉపాధి హామీ సంగతి చెబితే వాళ్లకు ఎక్కదు. అంతకు ముందు జరిగిన బియ్యం పథకం గురించి చెబుతూ ఒక్కొక్కరికి నాలుగు బస్తాల బియ్యం ఉన్నాయని అంటున్నాడు. ఈయన పంపిణీ చేసిన బియ్యం రైస్ మిల్లుల్లో, ఎఫ్‌సిఐ గోడౌన్సులో మేము పట్టుకున్నాము. ఇక్కడ నేను అది మాట్లాడితే వాళ్లు ఏమి మాట్లాడతారు? రు.2700/- కోట్లు పనికి ఆహార పథకంలో దుర్వినియోగం జరిగిందని రికార్డ్సు ఉన్నాయి. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా ఉంది. ఈ హౌస్‌లో అప్పుడు రెవిన్యూ మినిస్టర్‌గా, ఫైనాన్స్ మినిస్టర్‌గా పని చేసిన అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ అలా జరుగుతుంటాయి, మేము ఒప్పుకుంటున్నాము, 20 నుండి 30 శాతం వరకు దుర్వినియోగం అయిందని అన్నారు. రికార్డులలో కూడా ఉంది చూడమనండి. పొరపాట్లు ఉంటే అది కాదు ఇది అని సలహా ఇస్తే ఫరవాలేదు. పారదర్శకంగా పరిపాలన చేస్తుంటే ఇలా ఎందుకు జరగాలి? మధ్యలో మేము కూడా రావాలి, మీ వాళ్లే ఎందుకు ఉండాలి? మా పార్టీ వాళ్లకు కూడా ఇవ్వండి, ఏమి మాటలు అధ్యక్షా? ఇప్పుడు జరిగిన చర్చ దేని మీద అధ్యక్షా? కేవలం కాంగ్రెస్ పార్టీ వారే ఈ పనులు చేస్తున్నారు. మా పార్టీ వాళ్లకు ఎందుకు ఇవ్వరని అడుగుతారా? ఇది పద్ధతి కాదు. చట్ట ప్రకారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకమును కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారం రాష్ట్రంలో తీసుకువస్తాము. సోషల్ ఆడిట్ మీద ఒక చట్టం తెచ్చి అమలు చేస్తున్నాము, పకడ్బందీగా చట్ట ప్రకారం చట్ట పరిధిలో ఈ ప్రభుత్వం పని చేస్తుంది. దీనిలో ఎవరూ వేలెత్తి చూపించే పరిస్థితి లేదు. మీరు వేలెత్తి చూపిస్తే చూపించుకునే స్థాయిలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం లేదని తమరి ద్వారా సభ్యులకు తెలియ చేస్తున్నాను.

మ.2.10

MR. SPEAKER: I will give you Mr. Ashok Gajapathi Raju Garu. On the issue of departmental related Committees which was also mentioned in our discussions, let me assure this august House, along with the Chairman of the Legislative Council, and the discussion we had with the Hon'ble Chief Minister in the process of coming to a conclusion of finalizing the departmental standing

Committees. very soon, we are going for a better and more transparent administration for what we are all hoping for. We will definitely go in that direction.

Mr. Ashok Gajapathi Raju Garu,

(Interruptions)

Since his name is mentioned, I am giving him a chance to speak.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, నేను మంత్రిగా కొన్నాళ్లు పనిచేసాను. పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచడానికి ఆనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఈ సభకు తెలియపరచడం జరిగింది.

MR.SPEAKER: You must have some …

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, ఈరోజు ఉన్నట్లుగా అప్పుడు చట్టాలు లేవు. కేంద్రప్రభుత్వంలో చట్టం ఉంది. ఇక్కడ ఆ క్లాజులను అమలు చేయకుండా ఏడు సంవత్సరాలు కాలక్షేపం చేసిన తరువాత ఈనాడు ఈ ప్రభుత్వం ముందుకు వచ్చి మేము ombudsman లాంటి వ్యక్తిని పెట్టాము, జిల్లా స్థాయిలో వారు ఇవన్నీ చేస్తారని చెబుతున్నారు. ఏడు సంవత్సరాలు చట్టాన్ని అమలు చేయకుండా నిద్రపోయి, ఇప్పుడు లేచి చెబుతున్నారు. ఆ రోజు చట్టం లేదు. అయినా రాష్ట్ర ప్రభుత్వం, జవాబుదారీతనాన్ని పెంచాలనే ఉద్దేశ్యంతో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను పిలిచి రాష్ట్ర స్థాయిలో మీటింగ్స్ పెట్టాము, సెక్రటేరియేట్‌లో కూడా మీటింగ్స్ పెట్టాము. కాంగ్రెస్ వాళ్లు కూడా వచ్చారు. ఆ మినిట్స్ కూడా రికార్డ్ అయ్యాయి. జిల్లా స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల వారితో మీటింగ్స్ పెట్టాము. అంతటితో ఆగలేదు. ఇండిపెండెంట్ సంస్థ ASCIని (Administrative Staff College of India) ఆనాడు మనం రిక్రూట్ చేసాము. దీనికి ten percent random at their choice, not the choice of the Government, ఆ విధంగా చేసి, రిపోర్ట్స్ తీసుకొచ్చి earring people పైన యాక్షన్ తీసుకోవడం స్టార్ట్ చేసాము. ఆ యాక్షన్‌ని మీరు కంప్లీట్ చేశారో లేదో చెప్పాలి. అది మీరు చెప్పరు. మీరు యాక్షన్ తీసుకోరు. దయచేసి ట్రాన్స్‌పరెన్సీని పెంచమని అంటున్నాము. అప్పుడు మా లాంటి జిల్లాలలో పనులు కల్పించినప్పుడు, కూలీ వాళ్ల ఇళ్లల్లో atleast ఒక బస్తా బియ్యం అయినా ఉండేది. ఒక కుటుంబం తిని బతికేది. ఆంధ్రా యూనివర్శిటీ ఒక స్టడీ చేసింది. వారు ఏమన్నారంటే, 75 % of their incomes are going to intoxicants. ఇక్కడే కాదు, 75% of what they are earning otherwise also they are giving to this.intoxicant-liquor. ఇది న్యాయమా, వారి జీవితాలతో ఆడుకోడం న్యాయమా అని అడుగుతున్నాను. నేను ఈ పరిధి దాటడం లేదు. మీరు దాటమంటే దాటుతాను. నాకేమి అభ్యంతరం లేదు.

అధ్యక్షా, పనుల గురించి మాట్లాడుతున్నాము. ఉపాధి కల్పన గురించి మాట్లాడుతున్నాము. కార్యకర్తల కోసం మాట్లాడడం లేదు. ఆంధ్రా యూనివర్శిటీ ఏమి చెప్పింది? వంద రూపాయలు కూడా రావడం లేదని అన్నారు. మాకిచ్చిన రిపోర్ట్ ఇది అధ్యక్షా. యాక్షన్‌కి సంబంధించిన విషయంలోనైనా పారదర్శకతను ఉంచండి. What we demand is, follow the Legislation. Implement the act and the spirit. Let the people of the State benefit. Not the excise contractor, let not the belt shop owner benefit out of this scheme. అది మా కోరిక. అదే మా ప్రార్థన. దయచేసి ట్రాన్స్‌పరెన్సీని పెంచండి. దీనిని కార్యకర్తలకు అనుసంధానం చేయకండి, రైతులకు చేయండి. మీరు కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసిన మాట వాస్తవం. మీ సిఫారసును రాష్ట్రం అంతా cutting across party lines ఏకగ్రీవంగా బలపరుస్తుందని, ఆ మెసేజ్‌ని ఇవ్వమని మేము కోరుతున్నాము. అంత కంటే మేము ఏమీ అనడం లేదు. ఎవరి పైనా మేము అబాండాలు వేయడం లేదు. దయచేసి దీనిని ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చి దిద్దాలని మా కోరిక.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం యొక్క ఆలోచన, దాని ఫిలాసఫి గురించి చాలా మందికి అర్థమైనట్లు లేదు. దీని గురించి మీరు సలహాలు ఇవ్వండి. ఆ చట్టంలో వంద రోజులు పని కల్పించాలని ప్రాథమిక ఆలోచన. పని అడిగిన వాళ్లకు కల్పించాలి. ఎవరు పని అడిగితే వాళ్లకు పని కల్పించాలని ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. తద్వారా ప్రజలు, గ్రామాలు వదిలి వలస వెళ్లకుండా వాళ్ల ఊళ్లలోనే పనిచేసుకుంటారనేది main crux of the Act. చంద్రబాబు నాయుడు గారు ఏ విధమైన లెక్కలు చూపిస్తున్నారంటే, ఫలానా జిల్లాలో పని దినాలను కల్పించలేదు, ఫలానా వాళ్లకు పని కల్పించలేదని చెబుతున్నారు. వారి జిల్లాలో చెబితే బాగుండేది. లేబర్ డిమాండ్‌ని బట్టి పని కల్పించడమనేది ప్రభుత్వం యొక్క బాధ్యత. దానిని అర్థం చేసుకోవాలని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. కరవు గురించి మాట్లాడారు. నేను ఇందాక చెప్పాను, మళ్లీ చెబితే రిపిటీషన్ అవుతుంది. వారి టైంలో కరవు వచ్చి నప్పుడు ప్రజలు ముంబై నగరానికి వలస వెళ్లారు. అక్కడ దుర్భరమైన జీవితం గడిపిన పరిస్థితి గురించి మాకు తెలుసు. మహబూబ్‌నగర్ జిల్లాలో వందలాది బస్సులు రోజూ ముంబైకి వెళ్తుండేవి. ఇక్కడ నుండి కూలీలు అక్కడికి వెళ్లేవారు. ఆ ఫోటోలు చాలా వచ్చేవి. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం వచ్చిన తరువాత పి. సాయినాథ్ అనే వ్యక్తి హిందూలో ఆర్టికల్స్ రాసారు. He is specialist on Rural Development. అది చంద్రబాబు నాయుడు గారు చదవాలి. సాయినాథ్ గారు ఏమని రాసారంటే - empty buses are going to Bombay. This is the contribution of NREGS Scheme. NREGS పథకం వల్ల బస్సులన్నీ ఎంప్టీగా వెళ్తున్నాయని చెప్పారు. వారి టైం లో బస్సులు నిండిపోయాయి. లేబర్, బస్సు పైన, లోపల, కింద కూర్చుని వెళ్లేవారు. లేబర్ అంతా పనుల కోసం వలసలు వెళ్లిపోయేవారు. NREGS పథకం వచ్చిన తరువాత ప్రజలకు వాళ్ల ఊళ్లలోనే పనులు దొరుకుతున్నాయి, పనులను కల్పిస్తున్నాము. ఆ బాధ్యత కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం తీసుకుంది అధ్యక్షా. ఈ విషయాన్ని వారు

ఆలోచించకుండా, పనిదినాలు లేవని అంటున్నారు. వాస్తవాలు చూడండి. ఇంకా ఏమి చెయ్యాలో చెప్పండి, ఇంకా ఏమి చేస్తే ఆ కూలీలకు మేలు జరుగుతుందని చెప్పండి.

అధ్యక్షా, ఇందాక వారు మాట్లాడుతూ ఎస్.సి, ఎస్.టిలకు మా ప్రభుత్వమే మేలు చేసిందని చెబుతున్నారు. ఏమి మాట్లాడినా నేనే చేసానని అంటున్నారు. ఎస్.సి, ఎస్.టిలకు నేనే చేసానని అంటాడు. బి.సిలు అంటే నేనే అంటాడు. ఏది చేసినా నేనే అంటాడు. వారికి బహుశ : హిస్టరీ తెలియదనుకుంటా. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో బి.సిలకు రిజర్వేషన్లు తెచ్చింది కాసు బ్రహ్మానంద రెడ్డి గారు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1970 లోనే తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు అధికారంలో ఉంది. వీరు బి.సి రిజర్వేషన్ల గురించి మాట్లాడుతున్నారు. ఎస్.సిలంటేనే కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధి, ఇందిరా గాంధి. మా వారసత్వం అధ్యక్షా. మా పేటెంట్ అది. నేను చంద్రబాబు నాయుడు గారిని కోరుతున్నాను. మిగతా విషయాలు ఏమి మాట్లాడినా ఫరవాలేదు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ వర్గాలను మాకు వదిలేయండి. మా కాంగ్రెస్ పార్టీ వారి క్షేమాన్ని చూసుకుంటుంది. మీరు మిగతా విషయాలు మాట్లాడినప్పుడు నేను ఇంటర్‌ఫియర్ అవ్వను. ఇంతవరకూ మాకు వదిలేయండి. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీల గురించి మాట్లాడడం కాంగ్రెస్ పార్టీ పేటెంట్ హక్కు. మీరు మాట్లాడతారా? వ్యవసాయ రంగం గురించి ముఖ్యమంత్రి గారు ఇందాక తెలియజేశారు.

మ.2.20

వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి గారు రెండు సార్లు కేంద్రంతో మాట్లాడారు. లేఖ కూడా రాశారు. అవి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఏం జరుగుతుందో తెలుసుకొని మూవ్ చేశారని అంటున్నారు. ప్లానింగ్ కమీషన్ సభ్యులు మిహిర్ షా అనే అధికారి నాయకత్వంలో ఒక కమిటీ వేశారు. వ్యవసాయ రంగానికి ఏ విధంగా ఉపయోగించాలా అని ఆలోచించి పథకం సక్రమంగా అమలుజరుగుతున్న మన రాష్ట్రానికి వచ్చి కొన్ని రిపోర్టులు కూడా తీసుకున్నారు. మన రాష్ట్రంలో ఇప్పటికే కొన్ని కార్యక్రమాలకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి నడిపిస్తున్నాం కాబట్టి కేంద్ర ప్రభుత్వం 26 రకాల వ్యవసాయ రంగ పనులకు అనుసంధానం చేయాలని ఆలోచిస్తున్నది. వారు ఆమోదిస్తే తప్పకుండా మేం కూడా దానిని ఆచరిస్తాం.

కొంత మంది పెద్ద మనుషులు కొంత మంది ఈ మధ్య నా దగ్గరకు వచ్చారు. నేను ఈ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత వ్యవసాయ రంగానికి ఈ పథకాన్ని అనుసంధానం చేయాలని అడిగారు. బాగుంది వ్యవసాయంలో పొటెన్షియాలిటీ పెరగాలని నేను కూడా అనుకున్నాను. అలాంటి నాయకులే మరలా ఒకసారి వచ్చి కుండలు చేయడానికి, చెప్పులు కుట్టడానికి రకరకాల చేతివృత్తులకు ఈ పథకాన్ని అనుసంధానం చేయాలన్నారు. ఇదేమిటి చాలా కొత్త కొత్త ఆలోచనలు చేస్తున్నారని అనుకున్నాను. మరలా ఈ మధ్య వచ్చి ఏమి చెప్పారంటే గేదెలు, ఆవులను రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగా

ఇవ్వాలనుకుంటున్నది కాబట్టి పాలు పితకడానికి, కుడితి పెట్టడానికి, వాటిని కడగడానికి ఈ పథకం అనుసంధానం చేయాలన్నారు. పేదవారికి ఒక కార్యక్రమం చేస్తే ఈ విధంగా వ్యంగ్యంగా వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసం? కన్స్ట్రక్టివ్‌గా ఆలోచించాలి, ప్రజానీకానికి ఏ విధంగా ఉపయోగపడాలి, రైతాంగానికి ఏ విధంగా ఉపయోగపడాలి, రైతు కూలీలకు ఏ విధంగా ఉపయోగపడాలో ఆ సూచనలు చేయాలి.

మా అధినేత్రి సోనియా గాంధీ గారు మది నుంచి వచ్చిన ఆలోచనతో ఇటువంటి గొప్ప పథకాన్ని తీసుకొస్తే దాని గురించి ఇలా వ్యంగ్యంగా, నీరుగార్చే విధంగా ఆలోచించవద్దని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ విధంగా పథకాలను చేపడితే బాగుంటుంది, రైతులను, రైతు కూలీలను ఏ విధంగా ఆదుకొంటే బాగుంటుందో చెప్పండి. ఈ దేశంలో మేధావులు ఉపాధి హామీ పథకం అమలు అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తున్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు ఏమి చేస్తున్నారని చూస్తున్నారు. పారదర్శకత గురించి, సామాజిక తనిఖీ గురించి సభ్యులు మాట్లాడుతున్నారు. సామాజిక తనిఖీ ఇప్పటికి 5 సార్లు జరిగింది. ఇంకా జరుగుతుంది, అలా జరుగుతూనే ఉంటుంది. ఇపుడు కూడా జరుగుతున్నది, మొన్న చట్టం కూడా తెచ్చాం. వారలా మాట్లాడడం భావ్యం కాదు.

2006లో ఈ పథకాన్ని మన రాష్ట్రంలో మొదట 13 జిల్లాలలో ప్రారంభించాం. తరవాత అన్ని జిల్లాలకు విస్తరించారు. సోషల్ ఆడిట్ కాన్సెప్ట్ తెచ్చి, సోషల్ ఆడిట్ సొసైటీ పెట్టి దాని ద్వారా పారదర్శకంగా గ్రామ సభలు, మండల సభలు జరిపి అక్రమాలు వెలికితీస్తున్నాం. సోషల్ ఆడిట్ సక్రమంగా నిర్వహించి పారదర్శక విధానంలో అమలుజరిపి ప్రజలకు మేలు చేయాలని ఉంది. అందుకే ధైర్యంగా సోషల్ ఆడిట్ చేయడం కోసం కొత్త చట్టం కూడా తీసుకొచ్చాం. ఈ ప్రభుత్వం ఇన్ని ఆలోచనలతో పారదర్శకంగా చేస్తుంటే మీరు కూడా కంట్రిబ్యూట్ చేయండి, మంచి ఆలోచనలతో ముందుకు రండి, మేం కూడా ఇంకా ముందుకు వెళతాం. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం, వరప్రసాద్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నంత కాలం ఈ రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వం ఉన్నంత కాలం అవినీతికి వ్యతిరేకంగా మేం పోరాడతాం, నిలబడతాం, ఎలాంటి తప్పుడు ఆలోచనలు చేయం, అలాంటి ఆలోచనలు కూడా రానివ్వమని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: We will leave it at that. The House is adjourned to meet again at 9-00 A.M on Monday.

(The House then adjourned at 2-25 P.M to meet again at 9.00 A.M on Monday, the 5th of March, 2012.)